SOME PAGES IN THE
ORIGINAL CONTAIN
FLAWS AND OTHER
DEFECTS WHICH
APPEAR ON THE FILM

Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

శ్రీనివాసరావు, కోలాచలం, 1854-1919

సీమంతినీనాటకము

బళ్ళారి, 1926

Record no. 599

Śrīnivāsarāvu, Kōlācalaṃ, 1854-1919

Sīmantinīnāṭakamu

Baḷḷāri, 1926

Record no. 599

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

శ్రీనివాసరావు, కోలాచలం, 1854-1919

సీమంతినీనాటకము / ఇది కోలాచలం శ్రీనివాసరావుగారిచే రచియింపబడినది.- 2. కూర్పు.- బళ్ళారి : ఆంధ్రముద్రాక్షరశాల, 1926.

71 p. ;23 cm.

Record no. 599

Śrīnivāsarāvu, Kōlācalaṃ, 1854-1919

Sīmantinīnāṭakamu / idi Kōlācalaṃ Śrīnivāsarāvugāricē raciyimpabaḍinadi.- 2. kūrpu.- Baḷḷāri : Āṃdhramudrākṣaraśāla, 1926.

71 p. ;23 cm.

Record no. 599

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:

సారస్వత నికేతనము
వేటపాలెం
పుస్తకము పేరు సీమంతినీ నాటకము
గ్రంథకర్త కోలాచలం శ్రీనివాస రావు గారు
పుస్తకము సంఖ్య .... వర్గసంఖ్య ....

THE

SEEMANTINI NATAKAM

TELUGU DRAMA

IN SIX ACTS

BY

REENIVASA RAO

Bellary.

సరస్వతీ నికేతనము, వేటపాలెము.

పుస్తకము నంబరు

తరగతి నంబరు

ఇంటికియ్యబడును.

ఇంటికియ్యబడదు.

DITION.

HED BY

K. SATHRUGHNA RAO

BELLARY.

PRINTED AT THE ANDHRA PRESS, BELLARY.

1926.

(All rights reserved for Publishing, Translating and staging.)

[Price Re. 1—0—0.]

శ్రీ

సీమంతినీ నాటకము.

ఇది

బళ్ళారిలో వకీలుగానుండి

కీ. శే. బ్రహ్మశ్రీ॥ కోలాచలం శ్రీనివాసరావుగారిచే

రచియింపఁబడినది.

వారి జ్యేష్ఠపుత్రుఁడగు కె. శత్రుఘ్నరావుచేఁ

ప్రకటింపఁబడియె.

రెండవకూర్పు.

Saraswata Niketanam. Acc. No. Vetapalem.

బళ్ళారి.

ఆంధ్రముద్రాక్షరశాలయందు

ముద్రితము.

1926.

Registered Copy-Right.

వెల రు. 1—0—0

పీ ఠి క.

కథా సంగ్రహము.

పూర్వంబున నార్యావర్తమను పుణ్యదేశంబు నేలుచు నఖిలనిశ్చల ధర్మశీలుండును దుష్టాత్మదమనుండును శిష్టావనుండును బహువిధాధ్వరోద్యోగ నిత్యప్రయత్నుండును శివవిష్ణుభక్తియుక్తుండును నై చిత్రవర్మయను చక్రవర్తి యొకండుండెను. ఆమహారాజొక కన్యకాలలామముం గాంచి సీమంతినియను నామంబిడి పరమానందుండై జాతకలక్షణజ్ఞులను బిలిపించి కన్యాజననకాల ఫలంబడిగిన నందొకవిప్రముఖ్యుండాకన్య దశసహస్రవర్షంబులు భర్తతోఁగూడఁ బుత్రసంపత్తిఁ బొదలి సకలసామ్రాజ్యభోగంబు లనుభవించునని పలికెను. మఱియొక ధాత్రీసురుండు శంకాకళంకరహితుండై భవత్కన్యకారత్నంబునకుఁ జతుర్దశ వర్షాంతంబున వైధవ్యప్రాప్తి యని వచించెను. వజ్రనిర్ఘాతనిష్ఠురంబగు తద్వచనంబు వీనులంబడినంతన రాజుగుండె ఝల్లుమన మూర్ఛాగతుండై యెట్టకేలకుం దేఱి, రానుండిన యాపదలు పోనేర్చునే యని విగతఖేదమానసుండయ్యెను. కతిపయ కాలానంతరంబున యాజ్ఞవల్క్య యను మునివరుభార్య మైత్రేయి యారాజుయొక్క శుద్ధాంతంబున మాటలాడుచుండ రాజకన్య సీమంతిని యామైత్రేయికిం మ్రొక్కి సఖులచేఁ దాపిసిన యుదంతం బెఱిఁగించి తనకుం గలిగెడు వైధవ్యప్రాప్తికి దుఃఖింపఁగ న్నామైత్రేయి సోమవారవ్రతంబనుష్ఠింపుమని తదాచరణవిధంబుఁ దెలిపి యరిగెను. సీమంతిని తద్వ్రతంబు నియతినిఁ జేయుచుండెను. సీమంతినికి నుచితవయస్సు ప్రాప్తింపఁ జిత్రవర్మ తన సఖుఁడయిన యింద్రసేనుని పుత్రునకుఁ జంద్రాంగదున కాసుతనిచ్చి యుద్వాహంబొనరించెను. జామాత కొన్ని నెలలు శ్వశురగృహంబున నిలిచి యొకదినంబున సఖులంగూడి యమునానదిలో నావపై విహరించుచుండ నావ మునిఁగెను. ఇవ్వార్త సీమంతినీసతి విని దుఃఖించుచు సకలభోగములు వదలి యుమామహేశ్వరాలయముం జేరి యచటనే మైత్రేయీబోధితంబయిన సోమవార వ్రతంబు వదలక యొనరించుచుండెను. చంద్రాంగదుని తలిదండ్రులు దుఃఖమున రాజ్యపరిపాలన యుపేక్షించి యుండ శత్రురాజులు వారిఁ బట్టి చెఱఁబెట్టి రాజ్యంబపహరించిరి. అచ్చట యమునాహ్రదంబున మునింగిన చంద్రాంగదుఁడు దలక్రిందై పాతాళలోకంబునకుం బోవుచుండ నచ్చట విహరించుచున్న నాగకన్యకలు వానిఁజూచి రక్షించి తక్షకస్వామి సన్నిధానంబునకుఁ గొని తెచ్చిన నహికులేంద్రుండు

వానింగని నీవెవ్వఁడవని యడుగఁ జంద్రాంగదుండు దన కులగోత్రాహ్వయంబులు దెల్పి నంతట గుండలీంద్రుండు నీవు పూజించు దైవం బెయ్యది యని ప్రశ్నింపఁ జంద్రాంగదుం డీశ్వరు ననేకవిధములఁ బొగడి యతఁడే తనకు దైవంబని యుత్తరం బిచ్చెను. బాల్యంబున నింతటి శైవతత్త్వవేత్తయగుటకుఁ దక్షకుం డాశ్చర్య మొంది కరుణించి దివ్యాభరణాద్యలంకృతులం గైసేసి సాహాయ్యముగా నొక్క నాగకుమారు నిచ్చి భువికిం బంపెను. చంద్రాంగదుండు వసుధం జేరి యమునా తీరోపాంతమం దొక వనంబున సంచరించుచుండెను. సీమంతిని సోమవారవ్రత మాచరించుటకై దైవోపాసనకుఁ బుష్పంబులు దెచ్చుటకై యావనంబునం దుండెను. బంగరుకమ్మలు గాజులు మంగళసూత్రంబు గుంకుమయుఁ గాటుకయుఁ ముంగర రవికెయు మొదలగు శృంగారము కలిమి లేని చిగురుంబోఁడిని జంద్రాంగదుఁడు చూచి తనదారయగునో కాదో యని సంశయించి నీవెవ్వతె వెందు కివ్వనంబున సంచరింతువని యడుగ సీమంతిని తనవృత్తాంతంబు దానై తెలుపుటకుఁ లజ్జించుచుండ తత్సఖీమణి యూరమణి యుదంతం బంతయు విన్నవించెను. చంద్రాంగదుఁడు దుఃఖించి తాను చంద్రాంగదుని ప్రాణపదంబనుచు నతఁడు జీవితుఁడుగా నున్నాఁడనియును నింతలో వచ్చుననియును జెప్పి తనదేశమునకుఁ బోయెను. అప్పట శత్రురాజు చంద్రాంగదుని రాక విని నంతన రాజ్య మింద్రసేనున కిచ్చెను. పిదప నింద్రసేనుం డివ్వార్త చిత్రవర్మనకుం దెలిపి సీమంతినికిఁ జంద్రాంగదునకును విధ్యుక్తముగాఁ బునరుద్వాహం బొనర్చెను. సీమంతిని యుమామహేశ్వరుల పూజ యెడతెగక జరుపుచుండెను. విదర్భదేశమునందు వేదమిత్రుఁడు సారస్వతుఁ డనెడి యిరువురు ద్విజులుండిరి. వేదమిత్రుని కొమారుఁడు సుమేధుఁడు. సారస్వతుని కొడుకు సామవతుఁడు (సోమవతుఁడని కొన్ని ప్రతులలో నున్నయది). సుమేధ సామవతులు సమానవయస్కులు సమానపండితులు బ్రహ్మచారులు పేదవారు వీరికిఁ బెండ్లిసేయఁ దలంచి వీరితలిదండ్రులు విత్తమార్జించికొని వచ్చుటకై విదర్భ రాజువద్దకుం బొండని యీసుతులకు నానతిచ్చిరి. వారాయానతిరీతి విదర్భరాజు సరసకుం జని తమవిద్యలచే నారాజును మెప్పించి ధనార్థులమై వచ్చితిమని యెఱింగింప రాజు కుటిలవిచారుండై సీమంతినియనుసతి సోమవారవ్రత మాచరించుచున్నదనియు వ్రతదినంబున భూసురదంపతులకు భూరిదక్షిణ లొసంగుచున్న దనియును దెలిపి మీయిరువురిలో నొకరు స్త్రీరూపంబుఁ దాల్చి దంపతులుగాఁ బోయి సీమంతినిచే నర్థంబుఁ బడసిరండని సెలవిచ్చెను. ద్విజకుమారులు వెఱగంది యిట్టి [illegible] బ్రాహ్మణులకుఁ జెల్లదని యెంత తెలిపినను రాజువినక యాకుమారులను

నిర్బంధపెట్టి సామవతునకుఁ భామావేషంబు వేయించి దంపతులుగా వారిని సీమంతిని వద్దకుం బంపెను. సీమంతిని వారి మాయోపాయం బెఱింగియు, వారినిఁ బార్వతీపరమేశ్వరులుగాఁ బూజించి వారికిఁ బుష్కలధనం బిచ్చి పంపెను. సీమంతినీప్రభావంబుచే నిజముగ స్త్రీగా మాఱిన సామవతి సూనశరాస్త్రప్రహతికి నోపక మార్గమున సుమేధుని కామక్రీడకు రమ్మని నిర్బంధించెను. సుమేధుఁ డారూపంబుఁ జూచి యది సీమంతినీమహిమ యని యెఱింగి సామవతిని సాంత్వన వచనంబుల నూఱడించి పురిఁ జేరి జరిగిన వృత్తాంతం బంతయు సారస్వతునకుం దెలిపెను. సారస్వతుండు రాజు సేసిన యపచారంబునకుఁ గినిసి రాజువద్దకుం బోయి పరుషోక్తులచే నతని దూషింప నతఁడు భయమంది తనకులగురువగు భరద్వాజుని రప్పించి తనదోషం బంతయు నెఱింగించెను. భరద్వాజుం డేమియుఁ దోఁపక భవానినిం బూజింపవలెనని తెలిపి దేవీయుపాసనకుం బ్రారంభింపఁ జేసెను. పార్వతి ప్రత్యక్షమై సామవతికి మరలఁ బురుషత్వము రాదనియును సుమేధునకు సామవతి నిచ్చి పెండ్లిసేయవలెననియును సారస్వతునకు నొకకొమారుఁడు గలుగుననియును దెల్పెను. అందఱు సంతసించి సామవతీసుమేధులకు నుద్వాహం బొనర్చిరి. ఇదియే సంస్కృతబ్రహ్మోత్తరఖండమను పురాణంబునందలి యితివృత్తము. దీనినిఁ బ్రారంభమున శ్రీధరమల్లె వెంకటరామకవి యాంధ్రీకరించెను. ఇది ముద్రింపంబడినది. పోతరాజు పుల్లన్న యను కవియొకఁ డిటీవల బ్రహ్మోత్తరఖండమును నాంధ్రీకరించెను. ఇది యముద్రితముగా నున్నయది. వెంకటరామకవి కవిత్వము ప్రౌఢముగా నున్నయది. పైఁడిమఱ్ఱి వేంకటపతియను మహాకవి చంద్రాంగదచరిత్రయని నామంబిడి యొక ప్రౌఢప్రబంధం బాంధ్రంబున రచించినాఁడు. అందు సీమంతినీచంద్రాంగదులకు వివాహ మొకటి పురాణస్థముగా నున్నది. మిగతభాగమంతయుఁ గేవల ముత్పాద్యము. ప్రబంధసరణి ననుసరించియున్నయది. ఈనాటకమునందలి యితివృత్తము పురాణోక్తముగా నున్నను గొంత యుత్పాద్యము సైతముఁ జేర్పఁబడినది ద్విజుఁడు దపంబొనరించినది యుత్పాద్యము. చంద్రాంగదచరిత్రనుండి గ్రహింపంబడినది. మిగతకథ సైత మించుక మార్పఁబడినది. సీమంతినీసతీమహిమ యనునాటకంబున వ్రాసితిఁ గావున దీనికి సీమంతినీనాటక మని పేరిడితి.

ఇటని విన్నవించు

27—6—189[illegible]
బళ్లారి.

కోలాచలం - శ్రీనివాసరావు.

ఈనాటకమునందలి ముఖ్యపాత్రలు

పురుషులు.

చిత్రవర్ముఁడు:—ఆర్యావర్తదేశపురాజు.

సుమతి:—చిత్రవర్మునిమంత్రి.

నారాయణభట్టారకుఁడు:—దైవజ్ఞుఁడు.

ఈశ్వరభట్టు:—దైవజ్ఞుఁడు.

మాధవభట్టు:—నారాయణభట్టారకుని శిష్యుఁడు.

జోగయ్య లేక రామాభట్టు:—ఈశ్వరభట్టు శిష్యుఁడు.

భృంగీశ్వరుఁడు

చంద్రాంగదుఁడు:—ఇంద్రసేనునిసుతుఁడు.

ఇంద్రసేనుఁడు:—నిషధరాజు.

యుగంధరుఁడు:—చంద్రాంగదుని సఖుఁడు.

సాంబశాస్త్రి, నారాయణావధానులు, సుబ్బాజోస్యులు, పడిగంభట్టు. } చంద్రాంగదుని పెండ్లికిఁబోయిన ద్విజులు,

వీరసేనుఁడు:—చిత్రవర్మనికొమారుఁడు.

తక్షకుఁడు:—రసాతలము నేలు నాగరాజు.

సత్యసంగుఁడు:—నాగకొమారుఁడు.

చంద్రహాసుఁడు:—విదర్భరాజు.

సుమేధుఁడు:—వేదమిత్రునికొడుకు.

సామవతుఁడు:—సారస్వతునికొడుకు.

మతిగుప్తుఁడు:—చంద్రహాసునిమంత్రి.

సారస్వతుఁడు:—సామవతితండ్రి.

వేదమిత్రుఁడు:—సుమేధునితండ్రి.

భరద్వాజులు:—ఋషి.

వ్యాసశాస్త్రి:—రాజపురోహితుఁడు.

పరమేశ్వరుఁడు:—

పైపాత్రలుఁగాక పరిణయంబుసకుంజేరిన ద్విజులసేవలు ప్రవేశింతురు.

స్త్రీలు.

రంభ ఊర్వశి - అప్సరసలు.

మైత్రేయి:—యాజ్ఞవల్క్యభార్య.

యోగిని:—మైత్రేయి శిష్యురాలు.

సీమంతిని:—చిత్రవర్మనిసుత. చంద్రాంగదునిభార్య,

సుశీల, విమల, లీలావాణి-సీమంతినీసఖులు.

చిత్రరేఖ:—చిత్రవర్మునిభార్య.

కళావతి:—చిత్రరేఖదాసి. ,, ,,

సామవతి:—సామవతుని స్త్రీరూపము.

[illegible] సేరమ్మ, నర్సమ్మ-పెండ్లిముత్తైదువలు.

[illegible]తీసేని

శ్రీరామాయనమః.

దేవతాప్రార్థన.

ఉ. శ్రీ వెలయం ద్రివిక్రముని చిత్తమున న్నివసించు లక్ష్మిలో
కావలిఁ జూడఁగా నిడిన యచ్చపుటద్దమొ, సర్వలోకశో
భావహభవ్యరూపములఁ బట్టుటకుంచినదర్పణమ్మొ, మా
శ్రీపరుకౌస్తుభం బిడుత శ్రీయుఁ జిరాయువు నాశ్రితాళికిన్.

క. శరధిజ మది నేఁ దలఁచెద
శరణాగతజనవిపద్ద శాంతిమినహార
త్కరుణావలోకచంద్రిక
హరి వక్షస్ఫురిత మాత నతివిఖ్యాతన్.

క. త్రిజగ ద్వంద్యపదాబ్జున్
భజకామరభూజసదృశు భాస్వర తేజున్
వృజనవ్రజపరిహర్తన్
భజియింతున్ భువనకర్త భాషాభర్తన్.

క. సులలితవీణాపాణిన్
విలసద్వీతూజిత్రైణి విపులశ్రోణిన్
జలరుహాసంభవురాణిన్
బలరిపుమణినీలవేణి వాణి భజింతున్.

క. శతమఖముఖసురతతిసం
స్తుతునిన్ భజియింతుసోమ సూర్యాగ్నిదృగం
చితు ధనపతిపరమహితున్
కృతకకిరాతీసురూప గిరిజాకాంతున్.

క. సర్వాశివదన, సేవక
సర్వాభీష్టప్రదాత్రి శాత్రవహంత్రిన్
గీర్వాణినుతచరిత్రన్,
బార్వతి నే మదిఁ దలంతు భక్తి దలిర్పన్.

క. వృజనహరు నేకదంతుఁ
రజనీకరనిటిలు నంత రాయకృతాంతుఁ
అజముఖముఖభుక్పూజితు
భజియింతుఁ శాంతిమంతు భవ్యస్వాంతుఁ.

తే. సత్కృతుల దేవభాషఁ జమత్కృతముగ
రచన మొనరించి సత్కీర్తి రాజిఁ గన్న
కవులఁ బ్రాచేతసవ్యాసకాళిదాస
దండిభవభూతిముఖ్యులఁ దలఁతు భక్తి.

తే. ఆంధ్రకవితావధూటిని నాది నెవఁడు
సృష్టిగావించె దాని విశిష్టవిధుల
వృద్ధి నొందించె నెవఁ డట్టి విమలయశుల
నన్నయను దిక్కయజ్వను సన్నుతింతు.

శ్రీ

సీమంతినీనాటకము.

ప్రస్తావన. నటి, సూత్రధారుఁడు.

సూత్ర:— ఉ. శ్రీవెలయం గనుంగొనఁగ సీతను రాముఁడు, రాము సీతయుఁ
భావమునందుఁ దోఁచెఁ గను వారల కద్భుత మైనరీతి పుం
స్త్రీవిభవవ్యతిక్రమము శ్రీతరళంబులఁ, దత్ప్రబింబముల్
భావుకముఁ ఘటించుతను బాగుగ మీకు సదా ముదాప్తిగఁ.

(నాంద్యంతంబున సూత్రధారుఁడు.)

ఉ. శ్లో. వేదశాస్త్రపురాణవేత్తలు వేదమూలివిహారులుఁ
సాదరాయతచిత్తులై యిటు లాదరింప సతూర్యస
మ్మోకనాదము మేళవింప న మోఘు మీదిన మంచు నే
మేదుర మ్మగుభక్తి సభ్యుల మీఁదు మిక్కిలివేఁడెదఁ.

(అనుచుఁ బుష్పంబులు వెదచల్లి నమస్కరించి) శుభకాలం బానన్నం బయ్యె నటి
రాదయ్యె. జడజాతులు జడమతులుగదా.

(నటి ప్రవేశించి)

నటి:— ఆర్యపుత్రా! వచ్చితి.

సూత్ర:— ఆర్యా! నీకు వేయేం డ్లాయువు.

నటి:— మాటలం దతిశయోక్తియేల? మానవులకు నాయువు నూఱేండ్లు గదా!

సూత్ర:— ఆర్యా! తెలియనిదానివలె పచించెదవు. సీమంతిని యనుభామామణి సీమంతినియౌంబ ల
దశసహస్రవర్షంబులు వర్ధిల్లి సౌభాగ్యమున మని యుండదా?

నటి:— నిజము నిజము; జ్ఞప్తికి వచ్చెను. బ్రహ్మోత్తరఖండపురాణకథ గదా: శ్రేయస్కర మగుకథ
యది; నాటకంబుగా నుండినఁ బ్రదర్శింప వచ్చుచుండెను.

సూత్ర:— ఆర్యా! అది ప్రదర్శింపం జేయుటకుఁ గదా నినుం దలఁచితి.

నటి:— ఆర్యపుత్రా! నేల విడిచి సాముసేయ యత్నించువారలుంబలె నాటకము లేకదాని ప్రదర్శించు
ప్రయత్నంబుఁ బూనెదవా?

సూత్ర:—ఆర్యా! నాటకము లేదన నేల? నూతననాటకం బొకటి యున్నది.

నటి:— ఏమీ! ఎవరు చేసిరి?

సూత్ర:— ఆర్యా! ఆధునికకవు లొకరు రచియించిరి.

నటి:— సరి సరి, అటులయిన రసం బుండదు.

కం. నూతనకవికావ్యములం
దాతతరసపుష్టి యుంట యమరు టెట్టు లహా

ఖ్యాతికల దైనవేమునఁ
జూతఫలపుమధురిమంబు చొప్పడుటగదా.

సూత:— ఆహ్యావేమునకు సామ్యం బిడుట తప్పు; రసాలం బని చెప్పుటయొప్పు. కారణంబేమన్నరో యాధునికకవులు పురాతన నాటకంబులు శోధించి, స్వారస్యము గ్రహించి, స్వానుభవముచే మించి నాటకంబులు రచియించితిరు. కాలానుగుణంబుగఁ గొన్ని పూర్వాచారములను ద్యజించినను నది యొకసుగుణముగానే మనము గ్రహింపనగును.

నటి:— ఆర్యపుత్రా! ఈ నూతననాటకం బందఱు మెచ్చఁదగినదిగా నున్నదా?

సూత్ర:—అటు రచింప నలువ కయిన నలవిగాదు. "లోకో భిన్నరుచి" యని యున్నదిగదా. ఒకరికి రుచించినది మఱియొకరికి రుచింపదు.

తే. మృదుమధురవాక్యసరణిని మెచ్చ రకట
తర్కవాదకఠోరతఁ దనరువారు
కారమును దిని నాలుక కాయ గాచి
నట్టివారికి నిం పగు నెట్టు తీపు.

నటి:— ఆర్యపుత్రా! నిజము పల్కితిరి. అయిన నీనాటకపదరచన మృదు వయినదా? కఠిన మైనదా?

సూత్ర. చ. కలుఁగుఁగదా మృదుత్వమును కర్కశము న్విషమానభిన్నతం
గలుగునె వాని కెప్పటికిఁ గాని, విరోధము, స్త్రీకటాక్షముల్
వలచినవారికే నమృత వాహిను లై సుఖ మిచ్చు నన్యులిం
దలఁకఁగఁ జేయు హాలహల ధారలుగాఁ గృతి యట్టిదే గదా.

నటి:— ఆర్యపుత్రా! ఈనాటకకర్త లెవరు.

సూత్ర:— (రత్నావళి)
అమరసునందని సుఖమంజరియు మదాలసయు ననెడినాటకముల్
సుమముఖ్యములుగ సుముఖుల కొసఁగెను సుకృతి యెతఁ డతఁడెసుధి వసుధా
సుమనోమణి కోలాచలవంశజ సుందరమణి, శ్రీనివాస రావ
మరమతము సీమంతినినాటక మనునీయమృతఫలంబిపుడిచ్చెన్.

నటి:— ఆర్యపుత్రా! అటు లయిన నీనాటకప్రదర్శన మవశ్యకర్తవ్యంబు. అయిన నొకసందేహంబు మనంబున బాధించు చున్నది.

సూత్ర:— ఆర్యా! అదియేమి?

నటి:— ఆర్యపుత్రా! ఈగ్రంథకర్తగారు జీవితులుగదా.

సూత్ర:— బళ్లారీపట్టణమందు న్యాయవాదులుగా సుఖమున నున్నవారు.

నటి.— అటు లయినఁ బ్రయోగానర్హ మయిననాటకం బిది.

సూత్ర:— కారణం బేమి? జీవితుండుగా నుంట దోషమా?

నటి:— గొప్పదోషము. కావ్యదోష మని చెప్ప నొప్పు.

ఉ. పండితు లైనవారు బహు భంగుల వాక్యపదస్థదోషముల్
మెండుగ మున్నె తెల్పి రవి మేదిన నిల్చెను శాశ్వతంబుగా
నుండు మఱొక్కదోష మది యూహకు మీఱెను, గావ్యకర్తదా
నుండుట భూరిదోష మది యోజన సేసిన వ్రాయ కుందురే.

సూత్ర:— ఆర్యా! నీ యర్థంబు దెల్లం బయ్యె. కవి బ్రతికియుండిన, నసూయాపరులు వ్యర్థముగా దోషము లన్వేషించు చుందురనికదా. అట్టితఱి గ్రంథకర్త బ్రతికియుంట యెంతటిసుగుణమో కనవా?

చ. కవి దివి కేఁగఁ దత్కృతిని గాంచినవా రొగి నర్థభావముల్
వివిధముగా గ్రహించుచు నివే కవి వంచుఁ దలంచు చుంద్రు; త
త్కవి మది యున్న నిశ్చయముఁ గానఁగ నోఁగద, వానిచేతనే
కవి భువి నుంట తత్కృతికిఁ గాంచినవారికిఁ జాల మే లగున్.

నటి:— ఆర్యపుత్రా! యథార్థము వచించితిరి. ఇఁకఁ గర్తవ్యకార్యంబున నను నియోగింపుఁడు.

సూత్ర:— ఆర్యా! సర్వర్తుప్రాముఖ్యం బయినయీవసంతర్తువు నీచే వర్ణనీయంబుగదా.

నటి:— శుభము. నిశ్చేతనులకు నైతము చేతన్యకారి యగునుగదా వసంతము. కంటివే యీరసా లగుచ్ఛంబు.

ఉ. మంజులగుంజము ల్నెఱపు మత్తమధువ్రతబృంద మంటఁదా
నంజ చలించు, మందమల యానిలసంగతిఁ దూఁగి క్రాఁగి డాఁ
గం జను, మాకరందమిష గార్చును నశ్రువు లార కామిగా
రంజిలుచూతగుచ్ఛ మదె రమ్యవసంతవినోదయంబునన్.

సూత్ర:— ఆర్యా! ఎంత యాహ్లాదకరంబుగా నున్నది యీవర్ణన. ఔనౌను. ఎంతటిమహిమాస్పదంబు లీమధువాసరంబులు. మత్తమధువ్రతముల పాలిటినిత్యోత్సవంబులు. కసుమా యీ భృంగీభృంగముల సంతసంబు.

ఉ. మావులపుష్పరేణువుల మానగుపాదులయంతరంబులం
దావిఁ జెలంగుసూనరస ధార సుమప్లవ మెక్కి హాయిగా
భావభవ స్తవంబులను బాడుచు భృంగము కాంతఁ జేరుచున్
మోవిని నున్న తేనియను ముద్దులఁ బీల్చుచు సంతసిల్లెడున్.

ఆర్యా! ఋతువర్ణనాతిశయోత్సవంబున నియుక్తముహూర్తకాలంబు మఱచెదము సుమా.

నటి:— ఆర్యపుత్రా! నాటకప్రదర్శనంబునకు ముహూర్తసాధన యేల?

సూత్ర.— ఆర్యా! అన్ని కార్యంబులకును శుభకాలమే సర్వశ్రేయము; (తెరవైపుఁ జూపి) ఇటు చూడుము. చిత్రవర్మమహారాజాస్థానమండపమున దైవజ్ఞులం దెచ్చి తనసుతజననముహూర్తఫలంబు విమర్శింపఁడా?

నటి:— ఆహా! ఔనౌను. ఎంతటిదైవికం బిది. మనము వేళంబ నేపథ్యముం జేరి నాటకోచితకార్యంబు సాధింతము.

సూత్ర:— ఆర్యా! రమ్ము. (నిష్క్రమింతురు.)

శ్రీ

సీమంతినీ నాటకము.

ప్రథమాంకము - ప్రథమరంగము

ఆస్థానమండపము.

రాజు చిత్రవర్మ - మంత్రి సుమతి - దైవజ్ఞులు - నారాయణభట్టారకుఁడు - మాధవభట్టొక వైపునను, ఈశ్వరభట్టు నతనిశిష్యుఁడు జోగయ్య యొక వైపునను మఱికొందఱును గూర్చుండి యుందురు.

చిత్రవర్మఁడు:— (లేచి)

ఉ. ఆతతసర్వశాస్త్ర సక లాగమధర్మవిధిజ్ఞులార, యో
జాతకలక్షణైకసువిచారవి శారదులార, యుత్తమ
క్ష్మాతలదేవులార, చిర కాంక్షిత మైనసుతోదయంబు వి
ఖ్యాతిని నీతఱిం గలిగె నారయుఁ డీసుతజాతకంబునున్.

(అనుచు జన్మపత్త్రిక యిచ్చును.)

(ద్విజులందఱు జన్మపత్రికను జూచుచు ప్రేక్షించు చుందురు, నారాయణభట్టారకుఁడు మాధవభట్టుఁబిలిచికొని దూరం బేఁగి గుసగుసలాడును)

ఈశ్వర:— దైవజ్ఞులారా ! ఎంత సలక్షణముగానున్నది. కంటిరే యీజన్మకుండలిని?

రామ:— ఆహా! సౌభాగ్యమా ; పుత్రస్థానాధిపతియును, కుటుంబస్థానాధిపతియును రాజ్యస్థానమం దున్నవారు.

ఈశ్వ:— మఱిఁగా వారు భర్తృస్థానాధిపతిని మైత్రిం జూచుచున్నవారు.
(దూరంబున నారాయణభట్టారకుఁడు మాధవభట్టుతో విముఖభావాజాతకమును విముఖవి పశ్చిత్తులు వీక్షించు చున్నవారు.)

రామ:— ఈశ్వరభట్టుగారూ ! ఇన్నిశుభగ్రహములు సలక్షణస్థానమం దున్నవు డీసుతచక్రవర్తిని యగుటకును బుత్రవతి యగుటకును సందియం బేమి?
(నారాయణుఁడుమాధవునితో) మాంగల్యమే సందేహము "గ్రామోనాస్తికుతస్సీమా" యనినటుల విధవకుఁ బుత్రులట.

ఈశ్వర:— ఏసందియంబును లేదు. ఇది సిద్ధాంతమే.

రామ:— అయినను నారాయణభట్టారకునితో నించుకయాలోచించుట మేలు గదా, నూతనపండితుఁడతఁడు. గ్రంథము జిహ్వాలోనున్నయది.

ఈశ్వర:— (మాధవునివైపునకుంబోయి) ఆగరుడున కేమితెలియును. నోరు మూసికొనినఁ దల వాఁగుచుండును. వాయి తెఱచినం, బెడసరపుఁబలుకులే గదా. ఇంతకు నేను బూర్వంబనిన, వాఁడు పశ్చిమంబని నాతో వాదించును.

(అనుచు లేచి రాజున కభిముఖుఁడై)

చిత్రవర్మమహాప్రభూ, నీకన్యసకలలోకమాన్య యై పుత్రపౌత్రాభివృద్ధిచే దశసహస్రవర్షంబులు చక్రవర్తినిగా సకలసౌభాగ్యసంపద్యుత యై మని యుండును.

చిత్ర:— ద్విజవరులారా ! మది నుంచితి. నాజన్మంబు సార్థకం బయ్యె.

(సుమతిదిక్కుంజూచి)

సుమతీ ! ఈభూసురోత్తములకు భూరిద్రవిణం బొసంగుము.

సుమతి:— మహాప్రభూ! చిత్తము. దేవరయాజ్ఞ.

నారా:— (నారాయణభట్టారకుఁడు సమీపించి కను లెఱ్ఱఁజేసికొని యీశ్వరభట్టుమొగముం గని)
ఓరీ ! సమస్తజ్యోతిశ్శాస్త్రపరిహాస్యసువేది యై నే నుండ, నగ్రహారంబునఁ దమ్మళజోస్యమనుభంగి నీవా రాజసుతజాతకఫలంబు నుడువువాఁడవు?

ఈశ్వర:— (కినిసి తల యూఁచి) ఔరా! ఎంతటిగర్వము. హనుమంతునిముందు కుప్పిగంతులా? చాలుఁ జాలు నీయహంకృతి. నీ నోసట నే ప్రొద్దు పుట్టెను గాఁబోలు.

నారా:— ఓరీ నిరక్షరకుక్షీ, అష్టమస్థానాధిపతి యగుసౌమ్యుఁడు ద్వాదశమందు నీచస్థానాధిపుఁడగు రవినిం గూడినాఁడే! దీని కే మందువు? లగ్నమునకు సప్తమస్థానమున దేహాధిపతి యగుకుజుఁడుండి భర్తృస్థానాధిపతి యగుశుక్రునిం జూచు చున్నవాఁడే ! అశుక్రుఁడు కుజుని వీక్షించు చున్నవాఁడే ! భర్తృస్థానాధిపతికి వ్యయమునం దాయుష్కారకుఁ డున్నవాఁడే ? ఇన్నిదుర్యోగంబు లుండినను మొగమిచ్చకమునకు శాస్త్రవిరుద్ధంబు లాడ నాగునా ? మూఁడుమాటలలో నాలుగుతప్పులా? ఇంతటినమ్మికముక్కు కోఁతలా? ప్రభువు మంచివాఁడని యనృతములాడి మోసపుత్తురా? చెఱకు తియ్యనని వ్రేళ్లతో నములుదురా?

ఈశ్వర:— ఏమీ! దురాత్మా, కనకనిష్కము లిచ్చి గాజుపూసలు కొనినట్టు వింశతివత్సరంబులు దేశాటనంబుఁ జేసి జ్యోతిశ్శాస్త్రమునం దెంత ప్రావీణ్య మార్జించితివి. నీ వొకపండితుఁడవా ? దుర్గర్వదురభిమానములతో విఱ్ఱవీగెదవు. దాడిదన్ను వానిం దలఁ దన్నువాఁడు లేఁ డనుకొంటివా? ఏనుఁగువల్లు పట్టిచూచినవిధంబున నన్నేల చెనకెదవు? సామజరాజమును దోమమూర్కొన నేర్చునే? కొండను ఢీకొనిన మేషము బ్రతుకువా? నాతోఁ బ్రతిఘటించుట చిచ్చోడిఁ గట్టు నట్టుకదా. హెచ్చరిక హెచ్చరిక.

నారా:— ఔరా! ఎంతటిమాధ్య మిది. నీనుడియం దొక్కటయినను సత్యంబు లేదని శాస్త్రానుగుణంబుగ నేఁ బలుకుచుండ శాస్త్రసమాధానంబు లేక "శేషం కోపేనపూరయేత్" ననటు లాగ్రహాగ్రహపీడితుఁడవై తిట్లకు మొద లిడితివే. నీబోఁటివిద్యాకించనునకా నే వెఱచువాఁడను? నీయఱచేతం బండ్లు వచ్చినపుడు నన్నుఁ గఱచెదవుగాని, (అనుచు రాజుం జూచి) చిత్రవర్మ మహాప్రభూ !

ఉ. నిత్యము నీవు సత్క్రియను నెమ్మిగ నందుచు ధారుణీసురుల్
సత్యము వీడి బుచ్చి యటు శాస్త్రవిరుద్ధము లాడిరయ్య; నీ
కత్యను మోదకంబు లవి యంచు, సహింప వశంబె నా కయో
సత్యము నీదునందనకు సంభవమౌ విధవాత్వదుఃఖముల్.

భూభూ! జగుర్దశాబ్దంబున నీకుతకుఁ బతివియోగదుఃఖంబు ప్రాప్తించు నిది సిద్ధాంతము.

చిత్రవ.— హా హా, (అనుచు నిట్టూర్పు లూర్చుచు ఏడ్చుచును)

ఈశ్వర:—(నారాయణభట్టారకుంజూచి) ఒరీ! దుర్మదాంధా, నాపైఁ గోపంబున నింతటి కర్ణకఠోర వాక్యంబుల వలికి భరాతలేశ్వరునితాల్మికత్తలము జంపి యానందక్షేత్రంబున ఖేదబీజంబు నాటితివి. బ్రాహ్మణునం దిట్టి దుర్బుద్ధి యుంట కనకపాత్రంబున గరళ ముంచినట్టయ్యె. ఈ శాస్త్రంబు నీ వభ్యసించినది జాతకు మంగళంబైన వేఁచినవిధంబు గాదే. ద్విజరూప చండాలుఁడవు నీవు. "న బ్రూయాత్సత్యమప్రియం" అను మానవవచనం బయినఁ బాటింపక చేటువాక్యములఁ దెలుపునీ వొకమానవుఁడవే. శునకవాలంబురీతి వక్రితమానవు. "అంగారశ్శతధౌతేన మలినత్వం నముఞ్చతి" యను ప్రవాదంబు నీయందు సార్థకతఁ జెందె. "శీత్వాకర్దమపానీయం భేకో మకమకాయతే" యనెడియార్య వచనానుగుణంబుగ నల్పవిద్యచే నధికప్రసంగి వయితివి. "అద్యయుద్ధంత్వయా మయా" అనుభంగి నీవిషయంబున మన కిరువురికిని గలహంబు పొసంగెనుగదా. కానిమ్ము "కాచః కాచో మణి ర్మణి" అనునది తెల్లం బయ్యెడు. సత్యప్రతిజ్ఞుఁడ నే ననునది మఱచితివా?

ఉ. సారెకు భూరిభూసురులు సత్యవిహీను లటంచుఁ గ్రొవ్వి వే
సారక పల్కితీవు నృపు సన్నిధి నాలుకతీఁట దీఱఁగా
నోరిదురాత్మ యాగ్రహము లోపునె కంజభవుండు నోవునే
నారసనాత్తసత్యవచనంబును రిత్తగఁ జేయఁబూనినన్.

(రాజుం జూచి.)

మహాప్రభూ! ఈమదాంధుని శాపవరపుంగూఁతలకుఁ జింతలకు. నీసుత, శ్రీమతియై యశస్కరియై దశసహస్రవర్షంబులు దీర్ఘసుమంగళీత్వమున మనియుండును. ఊఱడిల్లుము.

చిత్ర:— భూసురోత్తములారా! మీయాశీర్వాదం బెదనమ్మియుండెదను. అప్రతిహతముగదా దైవగతి. "అవశ్య మనుభోక్తవ్యం కృతం కర్మశుభాశుభం" అనెడిరీతిగా నున్నది. వలదన్న వదలునా? విప్రోత్తములారా! పోయి వచ్చెదను.

(అందఱు నిష్క్రమింతురు.)

ద్వి తీ య ర ం గ ము

ఈశ్వరభట్టుగృహము.

ఈశ్వరభట్టు (స్వగతము)

హా! హా! పెదకోపము పెదవులచేటయ్యె. "విప్రాః పశ్చాదుబుద్ధయః"-అనునది సార్థకమయ్యె. ఏమి సేయుదు.

మ. అకటా భూవిభుసన్నిధిన్ సకలసభ్యానీకము స్మెచ్చ మా
మకవాక్యంబు నమోఘ మంచు ఘనసమ్మాన్యంబుగాఁ బల్కి, యే
నిఁక నామాటలునిల్పు కున్నవెన కా దే మన్కి, యాయున్కి యుం
డక యున్నన్ భువికిం గొఱంతయె యపర్ణా రాజరాజేశ్వరీ.

హా! హా! విచారాంకూరము తునఁ జిమ్మి వినిక్తిసీంచిరోన, వాగానంబున, బీదకఱచిన బూరెయుంబోలె మొజుపట్టుఁ బట్టితి, వాతప్పు గండిపెకమూటయ్యె. లేనెగోఁ జిక్కిన యీఁగయుంబలె సుడిఁదవిలిన పులు గుంబోలె ప్రదల్లాడుచున్నాఁడను. సభాస్థానంబున నాబుద్ధి పెడతలఁ బట్టెను. కొఱవిచేఁ దల గోఁకికొనినటుల నారాయణభట్టారకు నేల చెనకితిని? ఇప్పు డేమనుకొనినను గతజలసేతుబంధనంబుగా నంతునుగదా! కఱలుబ్బలిఁ జిక్కినఁ గరు లెత్తిపోవుదుగాని పిపీలికానీకంబెత్త నేర్చునా? విచారాబ్ధిమునుఁగుచున్న నాబోఁటివానిని దరిఁజేర్చ నా యీశానునకే వశ మగును గాని యితరులకెదమగునా? కాన నాలోకమాతను నామానసవీథి నిల్పి కాననాంతరంబుఁజేరి నిశ్చలచిత్తంబునఁ దపంబూనెద. హృదయమా? చెదరకుము.

సీ. మధుకైటభాసుర మరణైకకారణ
మహిషదనుజవీర మథనలోల
శుంభనిశుంభని స్తంభమోహనదేహ
చండముండాసుర రుండమాల
రక్తబీజాంకుర రక్తబీజసహస్ర
రక్తాపహారిణి రక్తనయన
యపవర్గమార్గద యార్య కాత్యాయిని
నిర్గతదుర్గతి వర్గదుర్గ

తే. సర్వకళ్యాణి జగదంబ సర్వశక్తి
మామకాభీష్టముల నిచ్చి మనుచునంత
వఱకుఁ దప మూని వనతల వాసి నగుచు
నుందుఁ జిత్తమ చపలత నందవలదు.

ఇపుడే యీశ్వరతపోవనంబుఁ జేరి మాహేశ్వరింగూర్చి తపంబొనర్చెద.

(నిష్క్రమించును.)

తృ తీ య ర ం గ ము.

భృంగీశ్వరుఁడు (ఆత్మగతము)

ఆహా! అశ్రుతాదృష్టపూర్వంబుగదా యీతపోధను, నిశ్చలభక్తి. నిద్రాహార రాహిత్యంబు త్రయోదశాబ్దంబు లేభూతతతికినైన సాధ్యంబే? గ్రీష్మంబునఁ బంచాగ్నిమధ్యస్థితం బేమి? వర్షర్తువున జలాంతరానుష్ఠానం బేమి! హేమంతంబున హిమనగవాసం బేమి! విఫలాభీష్ట

కామినియై యీ మహా మహేశుండీవనంబున దపంబు చేఁ గృశించెనో! ఆపార్వతీపరమేశ్వరుల పాదధ్యానంబుఁ దప్పక నిశ్చలభాష యీ ప్రాణి నోట రాదుగదా: నారదునంతటి ఘనుని కాభూసురుని ఘోరతపంబు సూర్పుఁ దరముగాదయ్యె. ఇంద్రునకీఘోరోదంతం బెఱింగించెదనని యామహానుభావుండెరిఁగి అభిరాజ్యం దేమి సేయంగలండు? రంభోర్వశీ మేనకాద్యప్సరోనికరము గదా యతినియమ లగు యతుల యతులితతపోభంగంబున కతనిమూల బలంబు. ఇట్టి ప్రతన్నిష్ఠుని నెవరేమి సేయుదురు? ఆహా! ప్రదోష సమయం బయ్యె. వనంబుఁ జేరెద.

చతుర్థరంగము.

తపోవన బాహ్యప్రదేశము.

భృంగీశ్వరుఁడు, రంభ, ఊర్వశి.

రంభ:— అక్కా ఊర్వశీ! ఈతపోవనంబున మధ్యందినభాస్కరతేజో విరాజితుండై యాభూమీసురుండు దపంబు సేయుచుండు నని యమరపురినాథుండు నుడివెను. ఆమహానుభావుం డీభాగంబున నెచట నున్నవాఁడో!

ఊర్వశి:—రంభా! మనయుద్యమంబు నింద్యంబే కాక కష్టతమం బనియును దోఁచెడు. తపోనిష్ఠారిష్ఠుండై తానొకండుండుటయె చాలక మనల నేలయిట్టిచెట్టలకు నొడిగట్టింప మనసేఁడుసాహసించెడినో?

రంభ:— అక్కా! మనమొల విను వారేరు?

ఊర్వశి:—రంభా! నిజము. రాజుగొట్టిన మొగసాలకు మొఱవెట్టినట్లగు.

రంభ:— అత్తపనికి నాలుడి కలదా?

ఊర్వశి:—రంభా! మన మిప్పుడిట్టిమాటలాడుట కలివోసిన వెనుకనుట్టిఁజూచినట్లున్నది. సభలో ప్రజ్ఞఁగాడి ప్రతిన నెఱపి యిప్పుడు వెనుదీయుమాటలు పెంచుట మానహాని, యశోహాని కలహానియుం గదా.

రంభ:— అటయిన నరయుయత్నంబు సేయుదము. ఆలస్యం బేల? అర్యముండ ప్తమించెడిని, కను,

మ. తనవేచేతులఁ గౌఁగిలింపఁగ సదా స్థా మోముగో మొప్పఁగాఁ
దనరారం దనుఁ గాంచుపద్మినిని రక్తుం బాసి పోనయ్యెఁ గా
దనకుం గాల మటంచు నెంచియొకో చింతం జేరెనాదిత్యుఁ డ
స్తనగస్థోరుగుహా స్వరాగ మొగి మించం గంటె క్రాల్గంటిరో.

ఊర్వశి:—రంభా! తిమిరారివర్గంబుచే నిర్గతాంశుండై గిరిగహ్వరమునం డాఁగినవానిం జూడనేల? ఉత్సవంబునం బౌరందరదిశ వచ్చుచుండెడి పచ్చవిల్తుమామను జూడుమా.

చ. తనుఁ దనదారల న్మొరయఁ దారఁగ నీయక పాపి, తాపముం
బొనరిచి కల్వచెల్వను స్వ పుష్టను నిష్ఠురవృత్తి నేఁచి, యా
తనిజనకుండు వోయె నిది సాధు వటంచుఁ దలంచి మించియా
ఘనుఁగు సుధాకరుండు తిల కంబుగ నైంద్రికిఁబొల్చెఁ గాంచితే.

రంభ:— అగునే మన సాహసోద్యమంబునకుఁ బ్రోత్సాహపడుగా నదతెంచెను. మన కార్యంబునకిది శుభసూచన రమ్ము.

భృంగీ:—(దూరంబున స్వగతము) వీరో మింటివెలయాండ్రు. నిజ మిది కలహోళమనిమహిమ. ఆభూసుర వరేణ్యుని తపోభంగం బొనర్ప సమకట్టిరి కాఁబోలు? అతఁడిట్టి వారికిఁ బట్టుబడునా?

(రంభ ఊర్వశి సమీపింతురు.)

రంభ:—ఊర్వశి! భృంగీశ్వరులకు వందనంబులు వందనంబులు. (నమస్కరింతురు)

భృంగీ:—సహాస) సోమయాజివతి ప్రాప్తిరస్తు. అచ్చరులారా! వచ్చినకారణం బేమి?

రంభ:—భృంగీశా! ఇచ్ఛానుసారము విహరింప వచ్చితిమి.

భృంగీ:—ఎవరిం గూడి?

ఊర్వశి:—తపోధనులం గూడి.

భృంగీ:— తపోవనంబు పావనం బయ్యెను. కానిండు. రంభోర్వసులారా! దాక్షాయణీ రహితుండయి తపం బున్ననాఁటిమహేశుండను శుకుఁడును నేఁ డిచటలేఁ! మఱి యెవరిం గూడెదరు?

రంభ:— భృంగీశా! హేళన మేలా? ఈసమయంబున వారుండిన నీసమ్ముఖమ్మున నేనే నమ్మకొని వచ్చుచుంటిని. బుద్ధి దినాభివృద్ధిచే వృద్ధియగుం గాదే?

భృంగీ:— రంభా! నిజము పల్కితివి. అందున స్త్రీబుద్ధి.

ఊర్వశి:—భృంగీశా! రంభమాటల కేమి? ఈవనంబున నుండెడియొక్క భూమీసురోత్తముని తపోభంగంబునకై యింద్రునిచే నియోగింపంబడి వచ్చితిమి. ఇది నిజమగుకారణంబు.

భృంగీ:— ఊర్వశీ! ఇపుడు గదా మదమందితి. అయిన నాభూదైవలోత్తమునితిరస్కృతిఁ గందురని చింతిల్లెద.

రంభ:— భృంగీశా! ఉత్సాహభంగముగా నీవిట్లు లాడకు. ఒకబోడిబాఁపనికి నోడినచో నీయాఁడుపుట్టువదేల?

భృంగీ:— హా! హా! ఇదిగదా సత్యప్రతిజ్ఞ. మంచిది. రంభా! అక్కామదేవుం డీభాగంబునందుండు భూరి భూరుహముక్రింద సమాధిం గూర్చున్నవాఁడు. వైళంబ వెడలిసందర్శింపుఁడు.

రంభఊర్వ:-మంచిది పోయి వచ్చెదము.

(అనుచు నిష్క్రమింతురు)

భృంగీ:—(ఆత్మగతము) వీరికి ముఖభంగ మింతలోనే యగును. ఆభూసురుండు గదలినఁగదా వీరు పల్కరించెదరు. తావడి యున్న వీ రేమి సేయుదురు? దూరంబున నుండి వీరి కృత్యంబులఁ జూచుచుండెదను (నిష్క్రమించును.)

పంచమరంగము.

తపోవనమధ్యప్రదేశము.

రంభ - ఊర్వశి - ఈశ్వరభట్టు.

రంభ:— అక్కా! ఇటు గనవే. గాదమున మాటువడిన కాయయుంబోలె నిద్రన్నిరీక్ష్యదుర్గమ స్థానంబునఁ బద్మాసనాసీనుండై తపంబు సేయుద్విజోత్తముని.

ఉ. ఇక్కడ భూరినిశ్చలత నెక్కొన భూమిసురోత్తముండు దా
నెక్కడుగన్నువానిఁ బర మేశ్వరు మానసవీథి నిల్పుచున్
మిక్కుట ఘోతపంబు మితి మీరఁగఁ జేయుచున్నవాఁడు పేఁ
డక్కరొ చూడుమా శుకుఁడొ యాప్రవరాఖ్యుఁడొ యల్ల భీష్ముఁడో.

ఊర్వశి:—ఏదీ రంభా! చోటిమ్ము చూచెద. బెదరినవారికి నన్నియు భూతములే యనినట్లు నీకంటికి నెవ్వాఁడు శుకుఁడుగా నగపడుచుండును.

రంభ:— అక్కా! అతనికి నే నోడితి నని పరిహాసంబు సేసెదవేల? ఈతని నీవుఁ గాంచుకొనుమా చూచెద.

ఊర్వశి:—కాదు, రంభా పైకి నందఱు శుకులుగా నుందురని యంటిని. భయపడ నేల? పల్కరింతము. (అనుచు వందనంబు లిడుదురు.)
ఏ మిది! నిద్రించువానికి నమస్కరించినట్లయ్యె. మనవందనంబునకు మాఱొకటయిన నాశీర్వచనంబు లేదే? అయినను మన మెవరయినదియుం దెల్పుకొని జోహారు లొసంగుదము.

క. సామీ జోహారు నీ, పెను
పే మని యెన్న నగు నిన్ను బేరిమిఁ గొలువం
గా మమ్ముఁ బనిచె విను సు
త్రాముఁడు మమ్మరయు మచ్చరల మేము సుమీ.

(అనుచు మరల వందనంబు లిడుదురు)

హా! హా! ఇతనినిశ్చలత యనిదంపూర్వముగ నున్నయది. రంభా!

మ. ధరణీనిర్జరుఁ డిట్టు తప్తుఁ డగుచుం దా నేమి సాధించునో
పరఁగ న్మాదగునంక పాళిగద సాఫల్యంబుగా మేమె త
న్నరయన్ వచ్చిసమీపమందు వశలై యాశింప నేఁ జెల్ల, యి
మ్మరచూ పైననుఁ జూడఁ డీద్విజవరుం డంధుండొ షండుండొకో.

రంభా! ఈబొమ్మవలెఁ గదలక యున్నవాఁడే నాయత్నంబు బూడిదలో హోమంబయ్యె.

ఊర్వశి:— క. ఈతికి గిలిగింతలవలె
నీతపసిని హెచ్చరింప నెవ రోపుదురే

రంభ:— ఖ్యాతి చెడి చేరఁ గాదని
యీతని సురపతికి నెటుల నెఱిఁగింపనగున్.

అక్కా ఊర్వశీ! ఇతండు నిజ మగుశుకుఁడుగదా! ఏనుఁగుమీఁదనున్న మందనైవరివశము? ఇతనితపోగ్నిచే నగపాంత వెన్నయుంబలె, మనము గరఁగి నీరై పోదుము. శీఘ్రబుద్ధిః ఫలాయనమ్ము నుడి ననుసరించుటయె మనకుఁ గర్తవ్యంబు. బ్రతికి యున్న శుభములు వేయు వచ్చునుగదా?

ఊర్వశి:— రంభా! వెఱవకు కించిత్కాలంబున మనమితని వంచింపలేము. ఇం దెంతైనను డాఁగి యిత నిచట్టో గన్గొందము. నేఁ డుడుపోదయం బయ్యె. చూడుము పురందరదిశ.

రంభ:— అవునమ్మ అక్కా! ఇటు గనుమా యీవారుణదిశాగతుం డైనచంద్రునిఁ గాంచి.

చ. సకలవిధాలఁ బద్మినుల సంపదలన్ వికలంబుఁ జేసి శీ
తకరుఁడు దర్పియుం గని స్వదారలఁ జిక్కినవారిఁ బశ్చిమా
ద్రికిఁ గొనిపోవుచో మిగత రిక్కలు చిక్కను వైరి కంచు బ
ల్వికలత నొంది కుంది విను వీథిఁ దొరంగుచుఁ గ్రుంకు నబ్ధిలోన్.

ఊర్వశి:— రంభా! విధిహతుల కాపద లలుంబోలె నొకటిపై నొకటి మూఁడుచుండును. సత్పురుషుం డొక్కఁడు భంగం బైనట్టుగాని సమ్ముఖమ్మున స్వస్త్రీని బరపురుషుండు పట్టుట యోర్వఁడుగదా.

ఉ. భూరిసుఖంబులం దనుపు పూజితపూర్వదిశాంగనాసతి
న్గారికతఁ జిక్కఁబట్టె నరుణుం డని చంద్రుఁడు వర్ణహీనతన్
వారధిఁ గ్రుంకు; సన్గణము వాసి తొరంగియు మానభంగ మే
యోపునె జాల దన్న, నెటు లోపును సత్తతి నేత అట్టులన్.

రంభ:— అక్కా! నిజ మగుకారణంబు వక్కాణించితివి. కోమలరసాలభ్రాంతిని గోయిలలు ముఖభంగం బైనను దమయత్నంబు మనవలె మానకయున్నవి కంటివే.

చ. లలి నవపద్మరాగశకలంబులచాయను బోలి యారుణో
జ్జ్వలకరకందళౌఘముల వన్నెలు రోదసి నిండి పర్వఁ గో
మలదళభాసమాన మగు మంజురసాల మటంచు భ్రాంతిఁ గో
కిలలు వృథాశ్రమంబునను గీడ్పడుఁ జంచువిఘట్టనంబులన్.

ఊర్వ:— రంభా! ఈదిక్కు గనవే యీచక్రవాకీదృగ్వక్రభావంబును.

క. పడమటి చంద్రునిఁ గనుఁగవ
మిడుఁగుఱు లురలంగఁ జక్రి మితమధ్యకను-
నిడుతూర్పునఁ బొడమెడురవి
నుడుగక యదె చూచు హర్షముప్పొంగ మదిన్.

రంభ:— అక్కా! ఈమలయానిలుండు దొంగయుంబలె డాఁగి మాత్రికులమాటునం దనమందిరంబగు చంధనాచలంబునకుం బోవుమందగతిఁ గంటివే.

ఉ. పల్లవజాతిఁ జేరి నిర పాయముగాఁ గుసుమాసవంబులం
గొల్లగఁ ద్రావి, రాజసతిఁ గోమలిఁ బుష్పిణి రాత్రిఁ గూడి తాఁ
దెల్లఁగఁ దెల్లవాఱఁ గని తెక్కలికాఁ డగుమందమారుతుం
డల్లదె చిత్తవిభ్రమతఁ నందము చేడ్పడఁ బోవుఁ దిన్నఁగన్.

ఊర్వశి:—రంభా! ఈకాసారతీరవనీపద్మినులఖేద మోదములుగనుమా. లోకంబున నొకరిదుఃఖంబు మఱియొకరి సుఖం బగునుడి స్థాపించు చున్నవి.

శా. సౌరభ్యంబు చలించె, జాతిఁ దనరు క్కారంబు, నాప్తాళియుఁ
దూరం బయ్యె నటంచు నైగ రవిణి తా దుఃఖింప; నుత్సాహవి
స్తారామోదము మీఱఁ బద్మిని ప్రశస్తం బయ్యె నంచున్న గేన్
వైతిస్త్రీకి ఘటిల్లుదుఃఖము ముదం బై యుండదే యేరికిన్.

రంభ:— అక్కా! ప్రభాతంబయ్యె. పూషుండు జగత్పోషకుం డై గగనపీఠాధిష్ఠితుండయ్యె.

మ. తిమిరోత్సారణ మబ్జకోశదళనోత్సేకంబుఁ జంద్రప్రభా
రమ కారాటముఁ జక్రపోషణముఁ జం ద్రప్రస్తరాంతర్గళ
ద్విమలాంభశ్ఛటశోషణంబుఁ గలిగెన్ విఖ్యాతి నారౌర య
ర్యమ తేజోవిభవంబుఁ జూడనుతిపా త్రింబౌఁగదా ధాత్రిలోన్.

ఇట్టికర్మకరికిఁ గరపుటంబులు జోడించి వందనం బిడి యీయాకాశంబునఁ బొంచియుందము.
(అనుచుఁ బోవు చుండ భృంగీశుం డెదు రగును.)

రం॥నులు:—భృంగీశులకు వందనంబులు (అనుచు నమస్కరింతురు.)

భృంగి:— కళ్యాణ మస్తు. రంభోర్వశులారా! రాత్రి మీపని ముగిసినదా? ఇప్పుడు దెల్లవారెను గదా.

ఊర్వశి:— భృంగీశా! ఏమి సేసినను భూసురుండు గదలఁడు. అది యెట్టిమనోదార్ఢ్యమో?

భృంగి:— ఊర్వశీ! ఆతాపసి నీకును కుకుఁ డయ్యెఁగా.

ఊర్వశి:—భృంగీశా! తాపడినవాని వే నేమి సేయఁగలను. చేతన్య ముండినంగదా నామంత్రంబు సాగును.

భృంగి:— ఊర్వశీ! నీకు సహాయముగా రంభ యున్నదే? రంభప్రతిభ దినదినాభివృద్ధిగా నుండును. జాలి కయినను జేతన్యంబు గలిగించునంతటి ప్రావీణ్యము దానికింగలదు.

రంభ:— భృంగీశా! య స్నేల హేళన సేసెదవు? పదుమూఁడువర్షంబులతపంబును నొకరాత్రి చెడఁ గొట్టఁ దర మగునా? ఈదినం బిచట డాఁగి యుండి యతనిచర్యలు గుర్తెఱిఁగి మరల నీరాత్రి యత్నించెదము.

భృంగి:— ఓహో! మఱియొకరాత్రియాశ మీ కున్నదా? దివారాత్రంబుల భేదముమీయం దున్నది గాని యతనికి నేకరూపం బై యుండు. మంచిది కానిండు. పోయి వచ్చెదను. (అనుచు నిష్క్రమించును.)

(రంభోర్వశులు లోకయానంబున నుండుదురు.)

(పార్వతీపరమేశ్వరులు ప్రవేశింతురు.)

పరమే:— అర్ధాంగీ! నినుఁగూర్చి తపంబు సేయుచి ప్రోత్తముని యుపేక్ష్యము దుర్ఘటముగానున్నది. దానిని గుఱించి నీ వేల సంతపించెదవు?

పార్వతి:— నాథా! దుర్ఘట మనుశబ్దంబు మీవలన నీదినంబున విన నయ్యెనే యనిచింతిలు చున్నదానను.

పరమే:— సతీ! ఆభూసురోత్తముండు పూర్వజన్మ కర్మానుసారంబుగ నొకరాజసుతనొసట విధాత వ్రాసినవ్రాఁతఁ దుడిచివేయింప యత్నించినాఁడు.

పార్వతి:— ప్రాణనాథా! అది దుర్ఘట మెటులు?

సీ. ఆయువుపరిమితి వ్రాయుధాతశిరంబు
ఖండించుపనియుదు ర్ఘటముగాదె
అలమృకండునిపట్టి కాయువునించెడు
కరుణపూనుటయు దు ర్ఘటముగాదె
ప్రాణధనంబుల పాటచ్చరుని పాలి
కాలుండవగుటదు ర్ఘటముగాదె
సర్వలోకంబులు సమయించుహాలహాల
కబళనంబదియుదు ర్ఘటముగాదె

తే. యిన్నిదుర్ఘటముల నెల్ల సన్నఁజేసి
నట్టివారికి నఘటన లెట్టివేనిఁ
నేలకలుగును ప్రాణేశ యేల వలదె
బేలబాఁపనిరక్షించి పెద్దఁజేసి.

పరమే:— సతీ! అఘటనాఘటనసామర్థ్యంబు నాకుం గలదు. అయినను నీపని యసాధ్యంబనియే నేఁ దలంచెద. ఆరాజసుత, పూర్వజన్మకర్మసామాన్యమునకుం జేరిక గాఁ [illegible] గ్రహాక్రాంత యైయున్నయది. కావున దుర్ఘట మని నేఁ జెప్పితిని.

పార్వతి:—ప్రాణేశా! మీ రది దుర్ఘటం బని తలంచినను మీయనుగ్రహాతిరేకంబున నా కది దుర్ఘట మని తోఁపదు.

పరమే:— సతీ! అత్యద్భుతంబులు గదా నీమాటలు.

పార్వతి:—అద్భుతం బెటు? మీవాగ్దానం బైన మీరు రక్షించితొన నన్నరా?

పరమే:— ఏమ్మనుదును. ఆప్రశ్న యిపు డేల?

పార్వతి:—ఇంద్రసేనునకు దశసహస్రవర్షంబులు మనిరాయడి పుత్త్రభిక్ష మీ రియ్యరా?

పరమే:—ఇచ్చితిని.

పార్వతి:— ఆ రాజసుతునకు వీరావపట్టి నిచ్చి పరిణయంబుఁ జేసిన.

పరమే:— నాతీ! నీబుద్ధికౌశలతకు నే సన్నుతు వందితి. నీప్రయత్నంబుచే నారాజసుతునకు నించుక కష్టంబు ఘటిల్లు. అది వానియశోభి వృద్ధిగాఁ బరిణమించు కా నిమ్ము, నీభర్తృం డదిగో వచట నున్నవాఁడు. వేగమ్మె వానిని బోధించి వరమ్ములిచ్చిరమ్మా. ఆప్రాంతంబున నేసంచరించు చుండెద. [అని నిష్క్రమించును.]

పార్వతి.—[ఈశ్వరభట్టుంజేరి] భక్తాగ్రేసరా! లే లెమ్ము. తప మ్మింకఁ జాలింపుము. [అనుచుమై నిమురును. ఈశ్వరభట్టు లేచి దేవిం గని సాష్టాంగనమస్కారము లొనర్చి.]

ఈశ్వరభట్టు.—

దండకము. శ్రీమన్మహాభారతీస్తుత్యకీర్తి ప్రచారా, స్ఫురద్దివ్యవిద్యావిచారా, లసద్రత్నహారా, యుదగ్ర్వద్గభీరా, సుమేరోరుధీరా, ఐసీలాహిమాణీ, చలద్భృగ్గితైణీ, సుధాస్నిగ్ధవాణీ, కనత్పద్మపాణీ, మహేశానురాణీ, నగేంద్రాణి, వారోయిణీ, రోపురాణీ, ధరానాథపుత్రీ, తటిచ్చారుగాత్రీ, నమద్భక్తమైత్రీ, జగజ్జాలకర్త్రీ, నినుఁ స్తోత్రముం జేయఁగాఁబత్తిపత్తాది దేవప్రభుల్ చాలరన్నన్న నుం బోలుదీనుండెటు ల్నేర్చు నోయమ్మ మున్ దేవతల్ దైత్యసంతాననాశంబుఁ గావింప దైత్యాంబ యత్యుగ్రనిష్ఠన్ దపం బంది వాహద్విపద్వాత్రు పుత్రాంగనన్ వాఁడు సర్వప్రపంచమునన్ గాని సేయన్ భయంబందుచున్ జర్జరీభూత చేతస్కులై నిర్జరుల్ ధాతృపీతాంబరేశానమూర్తిత్రయం బుంచుతానంబునుంజేరి యానైరిభాకారు దుర్వర్తనం బెల్లఁ దెల్పంగ నామూర్తులం దుద్భవించెంగదా శక్తి; యాశక్తి వీవేకదా యప్పుడే గుప్పునం దెప్పరంబైననివ్వల్ గనుంగ్రోనలన్ వ్రాల రక్షోధినాథున్ వడిం బట్టి శిక్షింపవే వానివంశంబు నిర్మూలముం జేయవే యింద్రు నానందవార్ధిన్ వెస న్ముంపవే యార్తులం బెంపవే తల్లి సాధ్వీమతల్లీ నిను న్నేను సన్నింప శక్తుండఁ గా నంచు నీ పాదపద్మంబులందున్ ద్విరేఫంబురీతిన్ సదా వ్రాలి నే మందు నమ్మా ననున్ వీడఁగావ్యాయమేమమ్మ రక్షింప వమ్మా గతిం గాన నమ్మా వర మిమ్మ గౌరీ పురారాతినారీ సురారాతిమారీ శివా శాంకరీ నిన్న నే నమ్మితిన్ దేవి శ్రీమన్మహాదేవదేవీ నమస్కారము ల్వేనవేల్సేయుదున్ శాంభవీ గౌరి శాకంబరీ రక్షణాక్షుండ నేనమ్మగో నీకునున్ భక్తిచే మ్రొక్కెదన్ మ్రొక్కెదన్ మ్రొక్కెదన్.

[పునః ప్రణామంబు లాచరించును.]

పార్వతి:—పుత్రా! లేలెమ్మ, నీయింగితం బే నెఱింగితి. అభయం బిచ్చితి. లెమ్ము లెమ్ము.

ఈశ్వరభట్టు. క. ముల్లోకములుదరంబునఁ
జల్లగనిడి ప్రోచునట్టి జననికి నెల్లం
దెల్లము గాదే తడయక
తల్లీ రక్షించు రాజ తనయున్ నన్నున్.

తల్లీ! పిచ్చుకుంటపై భాగీరథి వచ్చినరీతి నీదర్శనంబుచేఁ బావనుండ నయితి. కృతార్థుండనైతి. అంబా! తనగొంతునకు గాలంబు దాఁ దెచ్చుకొనిన లాగున నస్వామునుకు వాఁడను చిత్రవర్మ సభాస్థానంబున గర్వించి మీఁ దెఱుఁగక వాదాడి రాజసుతేదశసహస్రవరంబులు

ము త్తైదువగా సామ్రాజ్యసుఖంబు లనుభవించెడి నని వచించితి. నన్ను సత్యప్రతిజ్ఞునిఁగాఁ జేయుభారము తల్లీ నీయందుంచితి.

పార్వ.—పుత్రా! వెఱవకు. నైషధేందుని సుతుండగుచంద్రాంగదుని నారాజతనయ చేపట్టెనేని నీవు సత్యప్రతిజ్ఞుం డయ్యెదవు. గ్రహయోగంబున నారాజపుత్రికిఁ బతివియోగంబు గలిగినను దత్పరిహారంబు క్షిప్రంబుగఁ జేకూరి యుండునని యెఱుంగుము. ఈయర్థంబు రహస్యంబుగా నుంపుము. నీకు శుభ మగు.

[ఈశ్వరభట్టు నమస్కరించును] పుత్రా! నీవు సత్యప్రతిజ్ఞుండ వని నిత్యకీర్తిఁబడయుదువు గాత. నేఁ బోయి వచ్చెద (నిష్క్రమించును.)

ఈశ్వర:—ఆహా! నేఁడుగదా నే ధన్యుండ నయితి. చంద్రాంగదసీమంతినులకుఁ బాణిగ్రహణంబునకు సాహాయ్యంపవలయును. నాసుభార్యయు గుమ్మెతేయుల దెలిపి వారియుపకారమును సన్యోన్యాభిలాష గలిగించెద. శేషార్థంబు దేవియాజ్ఞానుసారంబు గుప్తంబుగా నుంచెద.

[నిష్క్రమించును.]

[రంభోర్వశులు ప్రవేశింతురు.]

రంభ:—అక్కా! మన యిం దెంతధయ్యగ్రస్తుఁడే? తనవదన నెవ రపహరింతురోయని ముక్కుఁబట్టికొని గూర్చున్న వారి నెల్లరనుం గని వెఱచుచుండును. కంటివే యీద్వాజాండోకరాజతనయ సౌభాగ్యంబునకై తపించుచుండెను.

ఊర్వశి:—నిజము. నిజము. ఇది మన కొంతతప్పు గాదు. అతనిసరసం జేయవారిరీతి నాతని భీతునింజేయుదురు. అతనిహితులనిపించుకొనుట కుపాయం బిది.

రంభ:— మన మిపుడే పోయి యీయుదంతంబు దెలిపిన మనరాజు సంతసించు. రమ్ము పోవుదము.

[నిష్క్రమింతురు.]

శ్రీ

సీమంతినీ నాటకము.

ద్వితీయాంకము - ప్రథమ రంగము.

మైత్రేయి - యోగిని - సీమంతిని.

మైత్రేయి జప మొనర్చుచుఁ గూర్చుండి యుండును.

యోగిని:—[వచ్చి మైత్రేయికి వందనంబు లిడి] తల్లీ! చిత్రవర్మసుత సీమంతిని భవద్దర్శనంబునకై వేచి యున్నది. ఆనతిచ్చినం బిలిచికొని వచ్చెద.

మైత్రే:—సీమంతిని వచ్చినదా? వేగమ్మె రానిమ్ము.

[యోగిని నిష్క్రమించును.]

మైత్రే:—[స్వగతము]. హా! హా! ఈశ్వరభట్టు వేఁడిన యర్థం బీశ్వరానుగ్రహంబున నేఁడే యనుకూలించెడి నని దోఁచెడు.

[సీమంతిని యోగిని ప్రవేశింతురు.]

సీమంతి:—[మైత్రేయిసమ్ముఖమ్మున నిలిచి] అంబా! నీ పాదారవిందంబులకు వందనంబు లొనర్చెద

[అనుచు నతు లిడును.]

మైత్రే:—సామ్రాజ్యయుతదీర్ఘసువాసినీత్వమున నిను దైవంబు మన్చుఁగాత.

సీమంతి:—అంబా! మీబోఁటి సతులవచనం బనవరతంబు నమోఘంబుగదా.

మైత్రే:— బిడ్డా! సందియంబేమి? సీమంతినీ, నీముఖవర్ణహీనత నీహృదయాంతర్గతవ్యాకులత వెలిపేయుచున్నది. కలంతకుం గారణం బేమి?

సీమంతి:—తల్లీ! కారణం బేమని తెలుపుదు? తెలుపక యెటు నిలుపుదు?

మైత్రే:—బిడ్డా! నామోల సందియం బేల?

సీమంతి:—జననీ! సందియ మందిన ముందటిగతి యెద్దియో తెలిపెదను.

సీ. అమ్మరో వినవమ్మ నెమ్మనమ్మునఁ గల్గె
          నుమ్మలిక మ్మిఁక నుండఁజాల
నిన్న నామిత్రులు విన్నవించిరి తల్లి
          చిన్ననాఁటియుదంత మెన్నఁజాల
ధర్మతత్త్వవిదుండు దైవజ్ఞుఁ డొకఁడు నా
          జాతకంబును జూచి చర్చఁజేసి
పదియునాల్గవ యేఁట బతివియోగప్రాప్తి
          యనుచుఁ బల్కె నటమ్మ వినఁగఁజాల

తే. అవనిఁ బుట్టినయతివకు నంతకన్న
నంతకునిబాధ లెక్కుడే యమ్మ చెపుమ
యట్టిబ్రతు కిఁక భువిలోన నకటవలదు
కాఁ దగినకర్జ మది యెద్ది కరుణఁ దెలుపు.

(అనుచుఁ బునఃప్రణామంబు లాచరించును.)

మైత్రే:—బిడ్డా! లే లెమ్ము. వెఱపకు, చింతలకు, డుఃఖడిల్లుము. నీ కొకహితం బుపదేశించెద నాచరింపుము.

ఉ. అంతకనాశకుఁ సతిని నాదిమదంపతులఁ మనంబునఁ
దాంతియు శాంతియుం గలిగి దప్పక యర్చన సేయవమ్మ యత్యంతశుభమ్ము నీకగును నాయువు హెచ్చును నీదుభర్తకుఁ
వంతయు నంతరాయములు వచ్చిన నేమఱకమ్మ వారలఁ.

తనయా! అశేపదోషణంబగు నుమామహేశ్వరులపూజనంబు సంతతానంతత సౌభాగ్యభోగ్యభాగ్యం బొనఁగూర్చు. ఏమఱకు మిది. తనయా! దీనిని మానసవ్రతముగానుంచి.

అ. వె. సోమవారమున నుమామహేశ్వరులుగ
దంపతులను బూజఁ దనుప వమ్మ
వ్రతములందు నిద్ది వరము సర్వోత్తమ
వ్రతము దీనఁ గల్గు వరఫలంబు.

సీమంతిని:- తల్లీ! నీహితోపదేశంబు గల నైన మఱవక యేకాలంబునను మనంబున నుంచి యాచరించెదను. ఆనతిచ్చినం బోయి వచ్చెద.

మైత్రేయి:- సీమంతినీ మఱచితి, నీకుం బరిణయోత్సవమయ్యెం బయ్యెం. నీసురువరు లెవరినయినఁ వరునిఁగా నేర్పఱచి యున్నవారా?

సీమంతిని:—(సిగ్గుతో) అంబా! నా కేమియుం దెలియదు.

మైత్రేయి:-బిడ్డా! లజ్జ వలదు. నీతలిదండ్రు లింతవనుక నేరినిం విచారించ రేని నీ కొక ... నామంబు దెలిపెద. వానిం బరిణయం బాడితేని నీకు సముత్తమంగళ... వినవలతేని వానిని దెలిపెద వినుము.

ఉత్సాహము:— అంగజోపమానసుంద రాంగుఁ డార్యసన్నుతుం
డంగజారిభక్తుఁ డవని నఖిలరాజపూజ్యుఁ డా
మంగళాంగు నైషధేంద్రు మానితంపుసుతుఁడు చం
ద్రాంగదుండు వానిఁ గొనుమ రమణి నీదుభర్తఁగా.

బిడ్డా! కర్తవ్యాంశమ్ము దెలిపితి. పోయి రమ్ము, నీకు శుభ మ్మగు.

Saraswata Niketanam, Vetapalem. Acc. No. 1518

(సీమంతిని నమస్కరించి నిష్క్రమించును.)

మైత్రేయి:- (యోగినింగని) యోగినీ! కావలసిన కార్యం బయ్యెను. యజమానులవారు వచ్చుసమయం బైనది. వారిదేవవిధికిఁ సమస్తంబు సిద్ధంబుగా నుంపఁ బోదమురమ్ము.

[అనుచు నిష్క్రమింతురు.]

ద్వితీయ రంగము.

చంద్రాంగదుఁడు - యుగంధరుఁడు.

యుగం:—చంద్రాంగదా! ఇఁక నిలు నిలు. మృగంబు మృగ్యం బయ్యె. అరణ్యంబు దాటివచ్చితిమి.

ఉ. రాజకుమార వేఁటకు నరణ్యము గాదిది యొక్క లేడికై
రాజనునే బలం బచట రాపడదే నినుఁ గానవిఁక

చంద్రాం:— సఖా.

రాజతనూభవుం డొకకు రంగముఁ బట్టఁగఁ జాలఁడయ్యె నం
చా జను లాడరే బ్రతుకు హాస్యము గాదె ధరాతలంబునన్.

యుగం:—మిత్రమా! పిల్లికిం దొరఁగు రాచిలుకవలె నీచేతికి వెడలిన యా కురంగము పరువిడినను దానిం బట్టుటకుఁ బట్టు పట్టుట చెట్ట యని తోఁచెడు. పాలెముబంట్లకుఁ బదములు సాచుట తగునా? మన మిపుడు మనమేర మీరి పరధరావరుని సీమను సంచరించుచున్నాము. ఇచట నుండి మరలుటయే కర్జంబు.

చంద్రా:—మిత్రమా! చూడుమా యీదిక్కు. మనల మురిపెలగుట్టం ద్రిప్పిన మృగ మా వనంబును జొచ్చుచున్నయది. మన మందాఁక బోయి చిక్కినం బట్టుదము. చిక్కకున్న నించుక విశ్రమించికొని మరలుదము.

యుగం:—చంద్రాంగదా! ఇట్టి మృగముల వెన్నంటు వారికిఁ జెట్ట లాడిఁగట్టి నట్ట నుటకుఁ బురాణేతిహాసంబులు దార్కాణములు గావా?

చంద్రా:—మిత్రమా! మృగవ్యాజమున శుభం బొనఁగూడిన కథ లెన్ని లేవు? కార్యారంభమున శుభ మెన్నుట కర్జము.

యుగం:—అటు లయిన నచట నీకుఁ గళ్యాణంబు గలుగు నేమో? అంతరాయంబుగా నే నవతరించుటేల పోదము.

(అనుచు నించుక నడచి నిలిచి)

యుగం:—చంద్రాంగదా! చేరువనుండెడి యీవనసారంబును గాసారసారంబునుం గంటివే?

సీ. ఉత్ఫుల్ల పుండరీకోత్కర రమ్యమై
కమనీయకల్హార కలిత మగుచు
ఘనకాంబుధి వ్రాత కనక కారండవ
కలరవా కలిత సంకలిత మగుచు

మకరంద మధుపాన మత్తాళి మధురవా
ద్మంజులేందీవర మహిత మగుచు
తారకాయిత సదుత్ఫల భాసితం బయి
తత చంద్రికాభ వాస్తవ్య మగుచు

గీ. చారుతర వీచికాసార జాలసిక్త
తీరతరుమూలసంచార మారుతముల
నరులకాసార మీ వన తలము నందు
గంటె చంద్రాంగదా నీదు కన్ను లలర.

చంద్రా:—మిత్రమా! నిజము. ఈ వన సీమంతినీ ద్యుతి యంత కంతకు హెచ్చుచున్నయది.

యుగ:— రాజసుత సీమంతినీ తనుద్యుతి బలెఁ గదా.

చంద్రా:—మిత్రమా! ఆ రమణీమణి నామస్మరణచేతనే నా శరీరం బొక భంగి వికారంబు నొందెడు. ఆ కోమలాంగినిఁ గన్నులారఁ గనియెడి భాగ్యమెన్నఁడో?

యుగం:—చంద్రాంగదా! కురంగమును వెన్నంటి వెడలు లక్షణమా యిది?

చంద్రా:—కాదు సఖా! ప్రస్తావవశమున నా మాటలు వచించితిని. మిత్రమా! ఈ వనంబునుదూటి వనవైభవంబుఁ గని మరలుదము రమ్ము.

యుగం:—మిత్రమా! నీ యిష్టానుసారంబు జరగనిమ్ము (అనుచు నించుక దవ్వు నడచి) చంద్రాంగదా! నిలు నిలు ఈ యుద్యాన వనంబున యువతుల కలకలంబు వినవచ్చెడు. స్త్రీ లుండు తఱి మనము పోఁజనదు.

చంద్రా:—అటు లయిన మనము దూరంబున నుండి గందము (అనుచు దూరంబున నిలిచి వనంబునందు విహరించు యువతులం గని.) మిత్రమా! తరుణీ గణ భూషణంబై తనరారెడియా తన్వి సీమంతిని యని నాకుం దోఁచెడు. ఇతరస్త్రీలకా సౌందర్యంబేల గలుగు. అనుచు (వ్రేలు సూపి) మిత్రమా! కంటివే?

మ. మతిమాంద్యంబున మానినీ తతిని వేమారు రకే సృష్టి చే
సితిఁ గల్పాది నటంచు ధాత మరల జ్ఞైన్నారు స్త్రీరత్నమున్
క్షితి సృష్టించె ననన్ సతీమణి తగన్ శృంగార సారంబనై
వితకాదే నుతియింప వేధకును నా వేనూళ్ల శేషాహికిన్.

వా. పా. అశ్రుతాదృష్టపూర్వంబీ సౌందర్యంబు.

యుగం:— మిత్రమా! ఆ కురంగమును బట్టు పట్టుదల మాని యీ కురంగనయనం బట్టబూనితివా యేమి?

చంద్రా:—కాదు సఖా! సౌందర్యం బట్టిదని వర్ణించితిఁ. మన మీ వనంబు మెల్లనఁ జేరి

రెుక యారంబు దూతి యా నారీమణి విహారంబు గమనారం గందము. రమ్ము
(అనుచుమెల్లన నడదురు.)

తృ తీ య ర ం గ ము

సీమంతిని - సుశీల - విమల - కలవాణి.

ర గ డ.

కలవాణి:--మూల మూలల నేల డాఁగెదు ముసుద డాఁగుదు మూత లాటల
సుశీల:—— చాలు కలనకుఁ గాలు ద్రవ్వకు చాన నీ వికటంపు మాటల
కలవాణి:--కేలు కేలునఁ జలచి పాటెదఁ గీరవాణిరొ నన్నుఁ గూడుము
విమల:—— బాలతోఁ జల మేల గోలా పాడి నాతోఁ బందె మాడుము
కలవాణి:--నీలవేణిరొ నిన్నుఁ గెలిచెద నీటి యీతల వచ్చి చూడుము
సీమంతి:——కాలమా యిది కలహమునకును గలికిరో మన్ననలు వేఁడుము
కలవాణి:--ఇంతి యెంతటి వింత లమ్మరొ యిట్టి మాటలఁ గలహ మగు నెటు
సీమంతి:——కాంత కలహంబులకు మూలము కాఱు కూఁతల పెచ్చు గా దెటు
సుశీల:—— అమ్మ కనవే సౌరభమ్ముల నలరు నలరులు గొమ్మ గొమ్మకు
కలవాణి:--నిమ్మలను గొని పోద మటు దా నిమ్మలకు నిఁక నమ్మలింపకు
సీమంతి:——బాల నేలను వాల కిటు లటు బండికొని తిను మావి పంటిని
విమల:—— కేలు సాదుచు నందికొమ్మా కీలెఱిఁగి ముక్కంటి పంటిని
కలవాణి:--గోటఁ గిల్లకె కొవ్వి నీ విటు కోమలాంగిరొ లేఁత మరువము
విమల:——చాటి తెల్పెద వీని నంటవె చాన చెల్లును నీకు గరువము
సుశీల:——అమ్మ మిన్నా పొన్న పూవులు నందు నేమో నిక్కి చూడవె
విమల:——సన్నుతాంగిరొ నిన్ను నెత్తెదఁ జక్కగా నవి గనుచుఁ గోయవె
సుశీల:—— మేలు మే లివి యెంత తెంపరి మీఁది కొమ్మనుఁ బట్టె వెసఁ జని
సీమంతి:--చాలుఁ జాలిఁక నలు గొనుపని చల్లఁగాఁ గూర్చుంద మటు చని
కలవాణి:--అలసగమనరొ యలసి తేమే యలరులను గొని వత్తు మటఁ జను
సీమంతి:——వెలఁది నే నెటు మిమ్ము వదలుచు వెకల నెటులగు నమ్మ కనుఁగొను.

కల:—— అమ్మా సీమంతినీ! ఆరామవిహారంబునం దలసితివి గాఁబోలు.
సీమంతి:——అగు నేసఖీ! నీకు నలసట లేదా
కలవాణి:--సఖీ! విహారానురాగంబున నెంతటి యలసట యైన లవమాత్రముగఁ దోఁచు చుండును.
విమల:—— అవి నైజమని యీ నన నైతము దెలుపుచున్న యది

క. అనురాగం బున్న యెడన్
ఘనత లఘిమఁ గాంచు టెటఁ గన నైజంబే

కొనగోటి సోఁకు నైఁపని
నన యోర్వదె భృంగ చరణ నాఘాతములన్,

సీమంతిని:--సఖీ! ఈ భృంగీభృంగము లభంగుర భోగానుభవంబున భాసిల్లుచున్నయవి కంటివే.
కలవాణి:--సఖీ! నిజము.

తే. పద్మపాళి మధూళినిఁ బరగఁ గ్రోలి
పాళి మధుపాళి సుఖ కేళిఁ దేలె సకియ.

విమల. ఇంతి; రసదాళి ధన్వికి నీ సదాళి
నారియై గాదె సుమపాళి నారి నేచు.

సీమంతి:—— సఖులారా ! ఈ సుశీతల సురసాలచ్ఛాయఁ గల తావులు తావులచే శోభావహమైనవి. ఇంచుక విశ్రమించుకొందము.

(అనుచుఁ జెట్టుక్రిందఁ గూర్చుందురు)

(చంద్రాంగద యుగంధరుల ప్రవేశము)

చంద్రాం:--మిత్రమా ! ఆబోటినిఁ గని నంతటి నుండి పర్వతమువంటి నా ధైర్యము నీటికంటెను బలచనై పలచెను గాదా.

మ. అతిచిత్రం బిది ధాత్రి నెందుఁ గనమా హాయ్రసుతాదృష్టమా
సతిరూపం బిల; మోముఁ జూపి మదికి స్సంతోషము న్గూర్చి; నా
ధృతిగోత్రంబును గ్రుచ్చి బైట డివిచెన్ దృగ్బాణపాతంబునన్
యతిముఖ్యుం డయినన్ బ్రతిక్షతి మనో వ్యాపారమం దూనఁడే.

యుగం:——మిత్రమా ! నీ విఁకఁ బట్టణంబుఁ జేరుట కష్టంబు. ఆసతి తన వీడుఁ జేరుట దుర్లభంబు.
చంద్రా:--కారణంబేమి ?
యుగం:——పరస్పర వీక్షణశృంఖలములచే మీ రుభయులు బంధింపంబడితిరి.
చంద్రాం:--మిత్రమా ! ఏల యీ హేళన.
యుగం:-- చంద్రాంగదా ! ఆ సతీమణి తనసఖులతో భాషించుచున్నను నీపై దృష్టితప్పక, యుంచి యుండెను. నీకు దృష్టి తాఁకునని వెఱచితిని.
చంద్రాం:- నిజము, మిత్రమా ! వలచిన వనితల వాల్కనుఁగొనల మహిమ వర్ణింపవశముగు నే.

ఉ. ఇంతుల వాలుచూపు లొక యించుక వాలిన యంతఁ జల్లనా
గాంతదళద్వికాస నవ కమ్ర నుసౌరభ మల్లికాకృతిన్
చింతేను చిచ్చువన్గాడవుఁ జెచ్చెర వాని మరల్పఁగా నహా
గంతు విచిత్రనూత్నసుమ కాండము లంచని యెంతు వానినిన్.

యుగం:-- చంద్రాంగదా ! ఈ కతంబునఁ గదా నే నచ్చటి నుండి రాక మరలుద మని పేఁడికొంటిని. వలదనిన వినక యిచ్చటికి వచ్చితివి. ఒక యబలకు నోడితివి.

చంద్రాం:- మిత్రమా ! ఆ రమణీరత్నమును వీక్షించిన తత్తి నుండి నేఁ బరవశుఁడ నైతిని.

యుగం:-- చంద్రాంగదా ! నినుఁబోలు ధైర్యశాలికి యవస్థ తటస్థించిన నిఁక నా యబల కెటు లుండునో దైవం బెఱుంగు.

చంద్రాం:- యుగంధరా ! నీ యభిప్రాయంబు తప్పని చెప్ప నోప్ప. ఈ మానినీమణి మారాశుగముల కభేద్యంబగు వస్తుతాన్నవలు వహించి యున్న ట్లగుపడెను. కావున నన్నలంచిన మరు నలబలమునకు నా యలివేలవేణి నలయింప నలవికాదన్నే.

సీ. కాలాహివేణి యీ కలవాణి యని కాదె
మలయానిలుఁడు చాన మలప కుండు
గాంగేయసుమగంధి కాంభోజు నని కాదె
యళికుంతలను జేర నళుకు నళులు
రామాంగి యని కాదె రహిఁజెడి పికములు
పికవాణి నేప కో పికను దాల్చె
ఐశ్వర్యవిఖ్యాతి నలరారు నని కాదె
మరు:డు సోమరిపలె మసలి యుండు

గీ. గాక వీరేల యుత్తలోఁ గాంతఁ జూచి
సోకి మోమెల్ల సుడిచుట్టి కూక లిడుచు
బాణముల నేసి బాధించి భ్రాంతి గొలిపి
జయజయధ్వని సేయక సైఁచువారు.

యుగం:—మిత్రమా! పచ్చవిల్తుని బాణముల నొచ్చిన వారి కెల్లరకు నిట్టి పిచ్చి వచ్చును గాంబోలు, నీమనం బిప్డు దధైర్యం బగుసరించె. ఆయువతీమణులు వెడలుసమయంబయినది. మన మిచట నుండరాదు. పూర్వంబు భంగి నీ యారంబున డాఁగుదము.

చంద్రాం:--యుగంధరా! ఆ నీలనీరదవేణి నెడఁబసిన చీకటిం బడితిని. నీవే పురోగామివికమ్ము.

యుగం:—మంచిది. అటులనే చేసెదను (అనుచుఁ బిలిచికొని పోవును.)

(సీమంతిని కలవాణి విమల సుశీల ప్రవేశించుచున్నారు.)

కలవాణి:--అమ్మా! సీమంతినీ! ఎదుట నున్న వరపున్నాగము నా యటు చూచితివి.

సీమంతిని:--(ఉలికిపడి) ఏమి! కలవాణీ! ఏమీ, ఆ పురుషరత్నమును నీవును జూచితివే?

కలవాణి:--ఏ పురుషుని?

సీమంతిని:--ఏ పురుషుని జూచితి వని నీవు నన్నడిగితివి.

కలవాణి:--అయ్యో పిచ్చిదానా! పున్నాగవృక్షవైభవమును గంటివా యని యడిగితిని.

సీమంతిని:--కలవాణీ! నేను నిజముగా నొక పురుషరత్నమును వనవిహారంబు సేయుతఱిం జూచితి. ఆ తత్తి నుండి చిత్తము వికారాయత్తమై యున్నయది. ఏమియుఁదోఁపక యున్నది. ఆ పురుషవిగ్రహంబు మనస్సునందు నుండి చంద్రాంగదుని ప్రతిమకంటెను రూపయౌవన విభవంబుల మించుచున్నయది.

చ. హిమకరరూపసంపద సహింపని సుందరుఁ డెవ్వఁ డెల్ల యౌ
ర్యమనిభ తేజుఁ డమ్మ సుగుణాకరుఁడే యని తోఁచెనమ్మ, నా
కోమరుని చిన్నె లన్నియును గోమలి వానికి నుండు నమ్మ, యా
ఘుమశరరూపుని గనుచు సొక్కుచు సోలితి నమ్మ బాళిచేఁ.

కలవాణీ! నా మనంబంతయుఁ గలఁత చెందినది; నన్నిఁక మాటలాడింపకు.

కలవాణి:--సీమంతినీ! ఆ సమయంబు గావచ్చె. ఇఁక నిట నిట్లు లుంట మేలుగాదు. వీడునకు వెడలుము; ఆ పురుషుం డెవఁడో నేఁ దెలిసికొని వచ్చెద. (అని వెడలును)

సీమంతి:—(కలవాణిపలుకులు వినక) హా! హా! మనసిజా! నామనంబునఁ బుట్టి నన్నిటు కలంచుట ధర్మమా? నిజము. నిజము. శ్రీధవుఁడవు నీకు సౌమ్యత వచ్చు టెటులు? నిన్నేవ రెంత హింసించినను నీబలం బడఁగదు కదా.

చ. అబలలు కేశపాశముల నంటఁగఁ గట్టిరి నీదు బాణముల్
ప్రబలిన నీ శరాసనము బాలురు పిప్పిగఁ జేసిరయ్య, నీ
శిబికయొ జీర్ణ మయ్యె ఫణి జిహ్వల పాలయి, రౌద్రవహ్నిచే
గబళితమయ్యె దేహ, మెట్లు గల్గెనొ నీ కతిశక్తి మన్మథా.

హా! మారుని దూఱిన నేమి ఎవరిని దూఱిన నేమి; నా విచారంబు దూరంబుగా దయ్యె.

విమల:— అమ్మా! సీమంతినీ, ఏమి యీ వికారంబులు వదలుము. ఈసరోవర సరోజినినిఁ గనుము.

గీ. తన్ను విషజాత యని నాథుఁ డెన్ని సంజ
కలికిం జిక్క చనుచు నా కస్మికముగ
గరము సోఁకింప నళిని సుఖమ్ముఁ దెల్పు
నలమొగుడు కన్నులను.

సుశీల. దెల్పి తెలివడున్నె.

విమల:— సీమంతినీ! సర్వభూతోపకారియగు కర్మసాక్షిని శత్రువర్గమైన తిమిరౌఘంబు వెన్నంటి బాధించెడుఁ గంటివే.

మ. తమ మెల్ల న్వదిలించి ప్రాణితతిని ద్రాముద్రనుం దెంచియు
త్తములన్ స్నానజపాది నిత్యవిధులన్ దైవారఁ బ్రేరించి చ
క్రము రక్షించిన కర్మసాక్షి యకటా కాలంబు రాఁబోవుడున్
దిమిరం బాఘను వెంట నంటుచును బాధింపన్ మొదల్పెట్టెడున్.

సఖియా! చీఁకటి వడుచు మనము వెడలుదము, రమ్ము.

సీమంతి:— ఏదీ మనకలవాణి.

విమల:— ఏమి చిత్రమో యిది, ఆపురుషుం డెవఁ డయ్యెనది కని వచ్చెద మీరు వెడలుఁడని తెలిపి పోలేదా?

సీమంతి:— విమలా! ఆ కలవాణి కీ యధికప్రసంగము లేలని? అటు పోయి పల్కరించుట చులకనగాదా; అతఁడే మెచ్చునో? ఈకలవాణి యచట నెంతటి యనుచితవాదంబులు జరుపునో? ఏమి గ్రహచారం బిది.

విమల:— సఖియా! వెఱవకు. మన కలవాణి మంచి వెరపరి. నీకుఁ జాలకందన మెప్పుడయినను దే నోపునా? ఇప్పుడే వచ్చిమనలఁగలయును. మనము వెడలుదము. రమ్ము

(అనుచునిష్క్రమింతురు).

[చంద్రాంగద యుగంధరులు ప్రవేశించి]

యుగం:—చంద్రాంగదా! కంటివే, నిమం జూచి నంతటి నుండి యా కాంత పమకలంత, నీకునన్ని విష యంబులం దగిన కాంత యీప్రపంచంబునంగల బ్రహ్మసృష్టిలో నున్నదియా యని యెన్ను చుంటిని. ఇపుడుగదా నా మనంబున కించుక యూఱటఁగలిగె.

చంద్రాం:—మిత్రమా! ఆ సఖియ నన్ను వివాహంబగు నను టేమి? ప్రపంచంబున నెందఱు రాకొమా రులు లేరు?

యుగం:—చంద్రాంగదా! రాజీవమునకు నెంత యలవడని దయినను భృంగశాబక మమ్మోత్రకుం జనునా? ఏల యీ విచారము?

(కలవాణి ప్రవేశించును)

కలవాణి:—(యుగంధరునిం గని) అయ్యా! మీరే దేశపు వారలు? ఏమికార్యార్థముగ నీయుద్యాన వనంబుఁ జేరితిరి?

యుగం:—అమ్మా మాది నిషధపురి. ఇంద్రద్యుమ్నుని వరసుతుం డీ చంద్రాంగదుండు. అతని సఖుఁడ నేను. వేటకై యడవిం జేరి యొక కురంగము వెంబడించి యీ వనంబుఁ జేరితిమి. అమ్మా! నీ వెవరు? ఇంతదనుక మిముఁగూడి విహరించు చుండిన స్త్రీరత్నం బెవరు? తెలిపెదవా?

కలవాణి:—అయ్యా! ఆ కన్యారత్నం బీ పురి నేలు చిత్రవర్మని ముద్దుకూఁతురు. పేరు సీమంతిని. అయ్యా! సాయంకాలమైనది. మీ రీరాజకుమారునిం గూడి మాపురికివచ్చి మారాజాగారిని సందర్శించి సంతోషించెదరా? సత్సాంగత్యము చందనహిమాంబు సంయోగ సదృశముగదా!

యుగం:—(చంద్రాంగదునిఁజూచి) మిత్రమా! నీకదిసమ్మతమా? మన సైన్య మచట నినుఁగానక చీకా కుపడుచుండును.

చంద్రాం:—మిత్రమా! మహనీయుల దర్శనంబు సేయఁదగినదియే కాని యిది సమయంబుగాదు.

కలవాణి:—అయ్యా! అటులయిన నేఁ బోయివచ్చెద (అనుచు వెడలును)

యుగం:—చంద్రాంగదా! కంటివే, నీకెవరఘునది తెలియుటకు నిచ్చెలువ వచ్చినది. నీ యిష్టార్థంబు సిద్ధించిన దని యెంచెదము. మన మిచట నింక జాగుసేయరాదు. వెడలుదము రమ్ము.

(నిష్క్రమింతురు)

చతుర్థరంగము

రాజమందిరము.

చిత్రవర్మ - చిత్రరేఖ - కళావతి (దాసి)

చిత్రవర్మ:—దేవీ! మనగారాబుపట్టి యిపు డేరీతి నున్నది. ఇచటి కేల రాకయున్నది.

చిత్రరేఖ:—ఆర్యపుత్రా! అస్వస్థతయే కారణంబు. అది యెట్టివ్యామోహమోగాని పలికినం జంద్రాంగ దుని పలుకులే. మీ రిటు జాగుసేయుచుంట తగదు.

చిత్రవర్మ:—దేవీ! ఆ కన్యావివాహం బన్న నా కెన్నరాని దుఃఖంబు వచ్చుచున్నయది. సుతాజాత కంబు పరిక్షింప విప్రోత్తముల కేల యిచ్చితినో?

చ. ఉదరమున న్గరంబు నిడి యూఁపి కలంచిన రీతి నయ్యెడిన్
జెదరెడుగుండె యంగ మహ చిచ్చునఁ బడ్డటు త ప్తమయ్యె నా
కదరెడు దేహమెల్ల నిపు డక్కట నిక్కముగా భవిష్యదా
పదలు మనంబున న్దవిలెఁ బ్రాణసతీ గతి యెట్టులోగదే.

(అనుచుఁ దలపోయుచుండును)

చిత్రరేఖ:—ప్రాణేశా!

క. జాతకఫలమును నమ్ముచు
నాతతదుఃఖంబు దవుల నవునే మీరీ
రీతిని సగమగుట? యయో
ధాతలిపికివేఱుసలుపఁ దగునే? నాథా.

ప్రాణపతీ! దుఃఖం బాసన్నంబయిన తఱి దాని సరకుసేయమి పురుషకారంబుగా నుండ నది రాకమున్నే వచ్చునని సగమగుట యనర్థంబు, దైవమ్మును నమ్మి శుభం బొనగూర్చిన చోఁ బ్రాప్త్యనుసారం బగు.

చిత్రవర్మ:—దేవి! నీ యిష్టానుసారంబుగ గార్యం బొనర్చెద. ఇపుడే లగ్నపత్రికను వ్రాయించి నా మిత్రుఁడగు నింద్రద్యుమ్నుని సరసకు నంపి వారము దినములలో వివాహమహోత్సవంబుఁ జరిపెద. మిగత కార్యంబునకు దైవంబుపైభారముంచెద.

చిత్రరేఖ:—సంతసంబయ్యె. ఇపుడే నేఁబోయి సీమంతినికి నీ యుదంతంబు దెలిపి యూఱడించెద (పోయివచ్చెద)

చిత్రవర్మ:—ఈ రాత్రియే మంత్రిని రావించి నిషధకుం బంపి లగ్నపత్రిక మొదలగు వివాహోత్స వములు జరుప నాజ్ఞాపించెద.

(నిష్క్రమింతురు)

పంచమరంగము.

బ్రాహ్మణులు-సాంబశాస్త్రి-నారాయణావధానులు-సుబ్రహ్మణ్యసోమయాజులు-పడిగంభట్లు

సాంబ:— అవధానులు! ఎంతటిమహోత్సవమయ్యా, పెండ్లిమహోత్సవమిది.

అవధా:—శాస్త్రిలూ! ఉత్సవమేమయా, తిండి యెంత దండిగా జరిగినదయా?

జోస్యు:—ఏమయా! మీరు ఉత్సవము తిండి యనుచున్నారు. మనము మెచ్చదగినది దక్షిణ విషయమయా?

భట్లు:— ఆ విషయమునకు మనమూటలే సాక్ష్యములుగా నున్నవి. దుడ్డుపై కొండంత యాశయున్న యది గాని దానిభారము మోయుశక్తి లేదయా?

జోస్యు:—కాదు, అవధానులూ! మన మా తిండి తిని పొట్టబరువు చేసికొంటిమి. కావున దుడ్డింకం గొంచెము హెచ్చుగా మూట కట్టలేకపోతిమి.

అవధా:— అవునయా! అదినిజము. తిండి ముందుంచికొని యితరాలోచన లెవరు సేయుదురయ్యా?

శాస్త్రు:— అయ్యలారా! మనకు శక్తిచాలక యుంటకుం గతం బది కాదు. చిన్ననాటినుండి పేగులు తెగునటుల చదువుచున్న వారికి శక్తి వచ్చు టెటులయా?

భట్లు:— చదివినవారికి మీకుం బేగులు తెగినవి. ఆకారణంబున శక్తిచాలక యున్న యది. నిరక్షరకుక్షినగు నాకేల సామర్థ్యము లేదయా? ఎనిమిదిదినములు రేయుంబవలులు పిండివంటలు వండి తినంబెట్టియిప్పుడు దక్షిణమూటలు మోయుమన్న నెటు లగునయా? శక్తి లేకయుంటకు తిండియే కారణంబు.

శాస్త్రు:—అయ్యా! భట్లూ! నీబోటి నిరక్షరకుక్షులకు సైతము లక్షలకొలంది ధన మిచ్చిరిగదా! పరీక్ష సేయలేదా?

భట్లు:— చేసిరండీ, «స్వజాతి వైరిచత్వా» యనులాగున మనకులము వాడొకండు నేరి యందఱిని లోడిచి పేర్లుపెట్టుటకుం గంకణము గట్టికొని యుండెనే? అతండంత భట్లు నాకేమి రాదని తెలిసియున్నను నన్నవమానింపం దలంచి నీకేమి వచ్చునని రాజుసమ్ముఖమ్మున నన్నడిగెను. నాకేమి వచ్చునండీ, పదునాల్గవయేట పెండ్లాముతో సంసారము సేయంబూనిన నాకుం జమవెటు వచ్చునండీ.

శాస్త్రు:—నీ వేమి బదు లిడితివి మఱి?

భట్లు:— మాటలువచ్చును. తిండితినుటకువచ్చును. నిద్రవచ్చును. కోపమువచ్చునని వెంటనే చెప్పితినండీ; చిత్రవర్మమహాప్రభు వక్కన నవ్వి బాగుగాం బరీక్షయిచ్చితిరి. వలసినంత ధనముం గొనిపొండని ధనరాశిం జూపెనండీ మహాప్రభువతండు

శాస్త్రు:—బాగుగాం బరీక్ష యిచ్చితివయ్యా.

భట్లు:— అంతకాకయేమండీ! అందఱును జమవుకొన్నవారే ప్రపంచంబులో నుందురండీ. చదువుకొనివారు కూటికి, కాటికి బోటికి లేక కాటికిం బోవలెనేమండీ.

శాస్త్రులు:—ఏమి లేకున్నను మాటలు నేర్చితివి కావుననే మర్యాదగలిగినది.

భట్లు:— ఏదో యొకటి తిండికిమార్గము లేకున్న నెటులండీ?

శాస్త్రు:—మంచిపెండ్లయా యిది. పుష్కలధనము దొరకెను, మంచి ముత్తెరముల నానంతతికి జేష్టాదేవీభయంబు లేదు. చిత్రవర్మమహాప్రభువు శాశ్వతమైన పుణ్యమార్జించెను.

అవధా:—ఎంతటి చక్కని వరుండయా ఆ చంద్రాంగదుండు. ఆరాజకుమారునకుం దగినకన్యకదా

మన సీమంతిని. ఈమె జోడైన చెలిమిగదా నేత్రానందంబుగ నుండు రూప శీల గుణ ధన సమాన దాంపత్యంబు దైవసంకల్పంబు.

శాస్త్రు:—ఆ వధూవరులు చిరాయురుపేతులై సౌభాగ్యంబున మనియుందురని నా కోరిక.

భట్లు:— మీ కోరిక యెవరసుగుదు రండీ! ఆ సీమంతినీమాంగల్యస్థిరతనుగుఱించి యేమేమో గుసగుసలు జరుగుచుండెనండీ. వింటిని.

శాస్త్రు:—ఏమయా! యది. ఏమి పిడుగువంటి మాటలాడెదవు.

భట్లు:— కాదండీ! ఆ సీమంతినికి నింతలో వైధవ్యప్రాప్తి యని సిద్ధాంతి యొకండు నిర్ధారించెనట.

శాస్త్రులు:—అయ్యో! పాపము. బంగరువంటి పిల్ల. అయ్యో గ్రహచారమా.

భట్లు:— ఎవరికి గ్రహచారమండీ! ద్రవ్యము మనకోరిక. శుభమయిన నేమి? యశుభమైన నేమి? పైనపైన నిట్టివి తటస్థించినంగదా మనబ్రతుకు తెల్లవారునది. అటుగాకమనకు రాజ్యమా మాన్యమా. రాజ్యము పూజ్యము. మాన్యముశూన్యము. ఇట్టివి లేనియెడల బ్రతుక టెటులండీ!

శాస్త్రులు:—అయ్యా! భట్లు యింకను వెయ్యి శుభకర్మలు గానిమ్మా. అశుభ మొక్కటియునువలదు.

భట్లు:— అంతేయు మనము కోరినట్టే. చాలు. ఎండవేడిమి తగ్గినది. మూటలుమోసికొనుడి. పోయి పురింజేరుదము. (నిష్క్రమింతురు)

ఆఱవరంగము.

చంద్రాంగదుండు - యుగంధరుండు - వీరసేనుండు.

చంద్రాం:—యుగంధరా! నిన్నటిలో వివాహమహోత్సవసంభ్రమంబు సంపూర్తియయ్యె. నేం డిచట వృథాకాలక్షేపంబు సేయుచుండ నేల? ఎచ్చటికైనం బోయి హాయిగా విహరించి వత్తము.

యుగం:—మిత్రమా! మరల వేటకుం బోయి మఱియొక యుపవనంబుం జొఱ నెంచితివా

చంద్రా:—(నవ్వి) కాదుసఖా! వేట కాదు. ఉపవనంబుం బ్రవేశించుట కాదు.

మ. యమునాతోయమునం దుపాయమున నుద్యత్ప్రీతిం గ్రీడించి సా
యమునం జల్లంగ నిల్లుం జేర మనమం దాపేక్ష కల్గె న్సఖా

యుగం:— రమణీయంబగు మిత్రమా వనవిహారం బైన నుత్తుంగభం
గములన్ వాహిని యుక్కి నిక్కెడిం జన్నం గాది త్తఱి న్వేండెదన్.

చంద్రా:—యుగంధరా! వీక్షణీయవస్తువిశేషంబుల కాలవాలంబులు గదా వాహినీతీరంబులు. ప్రవాహరభసంబునకు మనము చిక్కక తీరము సరసనే పడవపై సంచరించి సూర్యుండస్తింగ్రుంకక మున్న గృహము సేరుదము.

వీరసేనుడు:—చంద్రాంగదా! ప్రవాహభయము మనకు వలదు.

ఆ. వె. భయము వలదు మనకుం బట్టుశక్తిమంతులు
నారకూట్లు యుండు రయ్యుయిచట
తెప్పపాటులోన నొప్పుగ నింతురు
తెప్పవదల రెంత ముప్పొదవిన.

చంద్రా:—మిత్రులారా! ఈప్రవాహమున విహరింప భయమేమి? రండి పోవుదము.

(అనుచు నిష్క్రమింతురు)

శ్రీ

సీమంతినీనాటకము.

తృతీయాంకము - ప్రథమరంగము.

చంద్రాంగదుఁడు - యుగంధరుఁడు - వీరసేనుఁడు.

యమునానది.

పడవవారు పాట హిందూస్థాని - ఏకతాళము.

మా సరివారిని గానము నడపర యింక నుడుపము
గడియకునామడపోదుము ఒడయని మెప్పునందుదము ॥
ఏరినయలలనెక్కుదము జారుచుదూరముపోవుదము
గాలికివానకువెఱవము ఏలినవానిమఱవము॥

యుగం:—చంద్రాంగదా ! నౌకావిహారంబునఁ గాలజ్ఞానంబు లేక దూరంబు వచ్చితిమి సాయాహ్న మాయెను. అదిగో పశ్చిమదిశాగతుఁడైన సూర్యునిఁ గనుము.

మ. చరమాబ్ధిన్ బడ బేక్షణాప్తి మిహిరా శ్వమ్ముల్ ద్వరన్వోవఁగా
ఖురసంఘట్టనజాతధాతుకణసం క్షోభన్ భ్రమన్జెంది భా
స్కరుఁ డద్రింబడె రక్తగాత్రుఁడయి తే జంబేదె వీక్షింపుమా
యరివర్గంబు తమస్సు చుట్టికొని హా హా యబ్ధిలో ముంచెడిన్.

చంద్రాం:—మిత్రమా ! నిజము. ఈనళినినిగను.

క. అపరాశా రక్తుండగు
తపనునిఁగని నళిని క్రోలెఁ దమమను విషమున్
వ్యపగతజీవన కాదయొ
విపరీతమె విషము నెందు విషజాతలకున్.

వీరసే:— చంద్రాంగదా ! నభంబు భంబులచే నిండుచున్నయది కంటివే.

చంద్రాం:—వీరసేనా ! అవి నక్షత్రములుగావు.

తే. చరమగిరి నాట్య మాడెడి సురతరుణుల
హారములు తెగి జలధిలో నంతరింప
రవిని రశ్మిని గట్టి త ద్రమణు లబ్ధి
ముంచి యెత్తిన యవియెపో ముత్తియములు.

పడవవా:- అయ్యలారా ! గాలి మెండయ్యె. కెలుసోలెడిని బదరము బదరము (అనుచుండఁ దెప్ప మునుఁగును)

ద్వితీయరంగము.

సీమంతిని - చిత్రరేఖ - చిత్రవర్మ.

సీమంతిని:— ఉ. హా జగదేకమోహన, శ్రీ తావన,పావన సాధుజీవనా
ఆజముఁ డాఁగి యాఁకటిని నాకట సీదగు పెంపు మ్రింగెనే
నీ జవసత్వసంపదలు నిన్నెడఁబాసెనె, నీవె నీఁగితే
రాజకులాభిరామ యెటు రాపడి పోయితో నేఁడు నీటిలోన్.

ప్రాణనాథా! పాపభూయిష్ఠంబైన భువినిఁ బుణ్యమూర్తులుండఁ దగ దని జీవన మిషంబున జీవంబు విడిచితివే.

క. అలనాఁ డా యుపవనమున
నలినీలాలకలఁ గూడి యాడెడి వేళన్
వలతేనిఁ బోలు నినుఁ గని
వలఁచి వరించినది యెల్ల వమ్మై పోయెన్.

అకటకటా! పెరుగుట విరుగుట కను నది నిజంబయ్యె. నిన్నకదా ముదబ్ధిని మునిఁగి మునిఁగి తేలి తేలి యోలలాడితి. నేఁడు గదా వైధ్యవదుఃఖం బను ముద్ర రాగ్నింబడి తపించునది. హా! దురదృష్టమా?

తే. ధాత హృదయంబు దలఁపఁగా దాఁతఁ జేసి
నట్టిదియొ గాక నే నట్టి యపకృతంబు
సేసితినొ మున్ను నాపైనఁ జెఱుపుఁదలఁచి
చెఱిచె నన్నిటు వెతకాదె జీవనమిఁక.

హా! శరీరము దుర్భరము, దుస్సహము. అవనిని మనంగలిగిన మనికి లేని యునికి యొక యునికియా?

చిత్రవర్మ:—తల్లీ! సీమంతినీ! దుఃఖింపకు, ఊఱడిల్లుము.

సీ. వగవకు నందనా వచ్చు శుభాశుభ
ములనెవ్వరికి నైనఁ దెలియ వశమె
కాలానుగుణముగఁ గలిగెడు నెవ్వగ
మాన్పఁగ వచ్చునే మనుజతతికి
మహిని మర్త్యులు సేయు మహిత యత్నంబులు
దైవానుకూలతఁ దగఫలించుఁ
గలుగుఁబురాకృత కర్మానుసారంబు
మనుజులకునుమతి వినవెతలి

తే. గీ. శైశవంబున నీ దగు జాతకంబు
గనిన విప్రుఁడు నీ కిట్టి వనట కలుగు
ననుచుఁ బలికిన పలుకులు వినక యిటులఁ
గూర్చితిని నీకు దుఃఖంబు గూర్మితనయ.

చిత్రరేఖ:—సీమంతినీ! దుఃఖించినం బ్రయోజనం బేమి, వలదు వలదు.

సీమంతిని:—తల్లీ! ఏమి యున్నదని యూఱడిల్లుదు నే?

చ. మనినిఁ గుదిర్చ యింగలపు మంటలబాధ సహింపవచ్చుఁ బో
పదునగు సూదిపోటులకుఁ బ్రాణము గట్టిగ నిల్పవచ్చు, నె
య్యమ్మదిగను గాలకూటమును మక్కువఁ గ్రోలఁగవచ్చుఁ దల్లిరో
పదలక ప్రాణముల్ నిలుప వచ్చునెయీవిధవాత్వ మొందియున్.

అసహ్యమసహ్యము, ప్రాణత్యాగమే శ్రేయము.

సీ. కనిగ్రుడ్డి విని చెపు డనురీతి నటియింప
ననుభవ మయ్యె నా కవిధి యిటుల
చికమక లేక యా సిద్ధాంతి యాడిన
వనటవార్తలు విని వగలఁ బూని
ఆ మహామహుఁ గోరి యాఱడి పాలైతి
దైవికం బిది తప్పఁ దరమె నాకు
యొందిలిమై యిట్టి యొచ్చెపుబ్రతుకు నా
కొడఁబడు నెటులయో యొడలు విడుతు

చిత్రరేఖ:-తే. వలదు నాదన నీ విట్టి వంతఁగుందఁ
బూర్వకృతకర్మ కనుగుణ మిర్వ్రిఫలము
లగుఁ గదమ్మ పునీతవు దగునె నీకుఁ
బాపకర్మంబుఁ దలపోయ బాల యిటుల.

తల్లీ! సీమంతినీ! వయసునఁ జిన్నదాన వైనను బుద్ధినిగొప్పదానవని పేరొందిన నీ విటు బలాత్కార ప్రాణత్యాగంబునకు సమకట్టుట దగునా? వల దీసాహసము. దుఃఖింపకు. సర్వమును నా యుమామహేశ్వరుల యధీనంబని నమ్మి యూఱడిలుము.

సీమంతిని:—[తలవంచికొని యించుక యోజించి] తల్లీ! "అనాథో దైవరక్షక" యను రీతి నా గౌరీ కుల శంకరాశా తారాధీన నగుట తప్ప నితరశరణంబు లేదుగదా. అటులనే కానిమ్ము. (తండ్రివంకఁగని) తండ్రీ! నా కీగృహంబు వలదు. యమునా తీరస్థ పార్వతీపరమేశ్వరాలయంబునం దహోరాత్రంబుగ నివసించెద. అనుజ్ఞ యిండు.

చిత్రవర్మ:—తల్లీ! నీయుద్యమం బభినందనీయంబు. అవశ్యాచరణీయంబు. అయినను ముంగిలి యొఱుంగని ముద్దరాలవు నీ విట్టు లుత్కృష్టవ్రతంబుల కోర్తువో యని చింతించెద. నీ దుఃఖోపశమనంబున

కిదియే సదుపాయంబని సమ్మతించెద మంచిది.

సీమంతి:—జననీజనకులారా! నేనిపుడే యాపురాణ దంపతుల యాలయముఁ జేరంబోయెద.

[నిష్క్రమింతురు.]

తృతీయ రంగము.

రసాతలము. తక్షకుని సభామందిరము.

తక్షకుఁడు - నాగకన్యకలు - చంద్రాంగదుఁడు - దూత - మఱికొందఱు.

దూత:— తక్షక నాగేంద్రా! కొందఱు నాగకన్యకలు వచ్చి తమదర్శనార్థము వేచియున్నారు.

తక్ష:— రానిమ్ము.

[దూత నిష్క్రమించును - నాగకన్యకలు ప్రవేశింతురు]

నాగకన్య:—నాగేంద్రా! అభివందనంబు లాచరింతుము.

తక్ష:— మీకు శుభమగుఁ గాత. రమణీమణులారా! మీ వచ్చుటకుఁ గారణం బేమి?

నాగకన్య:—తక్షకస్వామీ! తమ కొక పురుషరత్నమును గానుకియ్య వచ్చితిమి

తక్ష:— ఏ పురుషరత్నమును.

[నాగకన్యకలు చంద్రాంగదునిఁ దక్షకుని సముఖమున నిలుపుదురు. చంద్రాంగదుఁడు నతు లొనరించును]

తక్ష:— జవ్వనులారా! ఈ యౌవ్వనపురుషుని మీ రెటు దెచ్చితిరి?

నాగ:-ఉ. పన్నగచంద్రమా యమునఁ బాటలగంధులఁ గూడి క్రీడలన్
జెన్నలరారుచుండ నొక చిత్రపు శబ్దము వీనులం బడెన్
గ్రన్ననఁ బోయి యాదిశను గంటిమి యీయసమాన తేజునిన్
గ్రొన్నన వింటివాని నగు రూపరి భూపతిపుత్రుఁ బౌత్రునిన్.

అహికులేంద్రా! అటు లీపురుషునిం గని తెచ్చి మా గృహమునందుఁ బెంచితిమి. ఈ పురుషుని సుగుణసంపత్తికి మెచ్చి తమ సమ్ముఖమ్మున నిట్టి పురుషరత్నం బుంట మేలని యిటు తెచ్చితిమి.

తక్ష:— [చంద్రాంగదునిఁ జూచి] పురుషవరా! నీ వెవ్వాఁడవు?

చంద్రాం:-ఉ. ఏ జనపాలుఁ డా భువిని నేలిన కాలము నందు దిక్కరుల్
రాజిలి దారపుత్రసుఖ రాజినిఁ గాంచి పరుండె హాయిగా
భూజను తేమహీవరునిఁ బూజ్యునిఁగా మదినెంతు రట్టి వి
భ్రాజిత పుణ్యుఁడౌ నలుని పౌత్రుఁడ నాగవరేణ్య వింటివే.

కుండలీంద్రా! నిషధరాజ్యంబు నేలుచు మానప్రాణాంతకమైన బాధలచేఁ జిక్కినను సత్యసంధుఁడని నిత్యకీర్తిఁ గనిన నలచక్రవర్తి కిమనుమఁడను. భోగజిత సురేంద్రుండయినను జితేంద్రియుండని ఖ్యాతిఁ గనిన యింద్రసేనుని పుత్రుఁడను చంద్రాంగదుఁడనినను నందురు.

తక్షకు:—[సంతసంబునఁ దలయూఁచి] రాజకుమారా! నీ వీ నాగకన్యకల కెటు చిక్కితివి.

చంద్రాం:-చ. అహివర చిత్రపర్ణునకు నల్లుఁడనై యమునాహ్రదంబునన్
రహిని విహారముల్ సలుప రక్కొను వేడుక సార్థకంబుగా
విహితులఁ గూడి నావపయి వింతగ నాడుచు నుండ నంతలో
నహితసమీరముల్ విసరె నక్కటపోతము గ్రుంకె నీటిలోన్.

నాగకులవరేణ్యా! అట్టి తఱి రావజనే మునుంగుచుండ నా పాలి దైవతంబులరీతి నీయుపతులు ననుం బట్టి ప్రాణంబు నిల్పి తెచ్చిరి. తమబోటి మహానుభావుల సందర్శనంబున కిది కారణంబయ్యె. "కీడుంగని మేలుగను" అను ప్రవాదంబు సార్థకంబయ్యె. ధన్యుండనైతి.

తక్షకు.—రాకుమారా! ముప్పదిమూఁడు కోట్ల దేవాళిలో నీవు మానసిక, వాచిక, కాయకశుద్ధిఁగలిగి యే దేవునిం బూజింతువు వీకే దేవుండు రక్షకుఁడై యుండు.

చంద్రా:—(చంపకమాలిక.)

శతధృతిచక్రపాణులును శక్రముఖామరయక్షరాక్షసుల్
వ్రతనిరతుల్ యతుల్ తపసవర్యులు మాన్యులు దీనమానవుల్
సతమని యే మహామహుని శాంతియు దాంతియుఁ గల్గి భక్తిచే
స్తుతి యొనరింతు రెల్లపుడు స్తుత్యుఁడెతండు జగంబు లెల్ల ర
క్షితముగఁ గుక్షి నుంచుకొని శ్రేయము లిచ్చును సృష్టినాశన
స్థితిగతు లేమహాపురుషు చేతను లోనగు నే మహాత్ముఁ డా
తతభవదుఃఖహంర్త సత తమ్మును నెవ్వఁడు లోకభర్త సం
చితకలుషౌఘనాశకుఁ డచింత్యుఁ డెవండు కృశానుచంద్రమా
రుతరవు లాదిగాఁ గలుగు రూపము లెన్మిదిఁ గూడి యొక్కడై
సతతము సర్వలోకములఁ జల్లఁగఁ జూచు నెవ్వఁడా నిశా
పతిరవిహేతులన్ నయన భావులఁ జేసె నెవండు మృత్యుదే
వతకును మృత్యువై వెలసి భక్తులఁ బ్రోచు నెవండు రక్తిమై
హితులను దక్షకాదుల నహీంద్రుల సొమ్ములఁగాక నెమ్మెయిన్
జతనముగన్ ధరించి విలసద్రుచిరాజితుఁ డయ్యె నెవ్వఁడా
సతిపతి శర్వుఁ డీశ్వరుఁడు శంకరుఁ డవ్యయుఁ డప్రమేయుఁడా
రతిపతివైరి పూజ్యుఁ డయి రక్షకుఁడై ననుఁ గాచు నిత్యమున్.

తక్ష:— (తక్షకుఁడుఁ జేరిచంద్రాంగదునిఁ గౌఁగిలించికొని) రాజకుమారా! అస్మత్కుల దేవతాస్తుతి యింతయొప్పునే యని విస్మయమానచేతస్కుఁడనైతి. నీ కథయదానంబిచ్చితి. సకలసామ్రాజ్యంబు లనుభవించుచు నాయువు నుండుము. నీకెకొంతయుఁగలుగదు.

చంద్రా:— తక్షకనాగేంద్రా! నీ మన్నన యింత యొప్పునే, నీసత్కృతివచనంబులు నాకమితానందంబుం గలిగించె. అయిన శోకవిన్నుహం బొనర్చెద. నా మనం బనూన వ్యసనాయత్తమై యున్నయది.

ఉ. అక్కడఁ దల్లిదండ్రు లకటా మదిఁ గుందుచు నెంత స్రుక్కిరో
యిక్కడ నత్తమామలు సుహృద్వరులున్ మది నెంత ప్రాక్కిరో
నిక్కపు మోహము న్గలుగు నీరజలోచన నాదు దార తాఁ
జిక్కెనొ మిక్కుటంపు వెతఁ జిచ్చునఁ జొచ్చెనొ తోఁపదేమియున్.

(అనుచుఁ జింతించు చుండును.)

తక్ష:— చంద్రాంగదా! సకారణంబైన నీ దుఃఖోదంతంబు నా కతిచింతాకరంబుగా నున్నయది. నీ విందుంట ధర్మంబుగాదు, శీఘ్రంబుగఁ బురిఁ జేరుము. ఇదిగో యీ యతి వినాశకరమ్ముగు శతారమ్ము గొమ్ము. ఈ యమూల్యాభరణమ్ములచే నలంకృతుఁడవు గమ్ము. నా సుతుఁడు సత్యవంతుఁడు నినుం బురిఁజేర్చి మరలివచ్చును.

చంద్రా:—కుండలీంద్రా! మహాత్ములు నిర్వ్యాజబంధులనునదినీచే నేఁడు సార్థకతఁ జెందె. నీ సత్కారంబు సదా సంస్మరించెద. సెలవిచ్చినఁ బోయి వచ్చెద.

తక్ష:— రాజకుమారా! నీకుఁ గుశలమగుఁగాత, నీవు ప్రయాణసిద్ధుఁడ వగు నంతలో సత్యవంతుఁడు నినుఁ జేరును. మంచిది పోయిరమ్ము. నాగకన్యకలారా! మీరు శ్రేయస్కరంబైన పని రొనర్చితిరి. మీకు శుభమగుఁ గాత, పోయిరండు.

(నిష్క్రమింతురు.)

చతుర్థరంగము.

ఉమామహేశ్వరుల దేవాలయము.

సీమంతిని, యోగిని, చంద్రాంగదుఁడు, సత్యవంతుఁడు.

సీమంతిని పాట.

హిందూస్థానీగీతము - ముఖారిరాగము - ఆదితాళము.

ఏలవేనన్ను నీశా నీవేలవేనన్ను నీశా నీనన్నేలవేనన్ను నీశానీ॥ వల్లవి ॥

1. ఈయవే-శివనా-నాయకునీవే నీవే-లేవే-రావే
ఈయవేనా-నాయకుతోన న్నింపుగఁగూర్పవే శర్వాణీ॥ ఏలవే ॥
2. మనుపను-వెనుపను-జెఱుపను-నీవే మాతవే-మహనీయవే
జననియు జనకుండవు నీవే యని సమ్మతినమ్మితినే భవానీ॥ ఏలవే ॥
3. పతినింబాసి-బ్రతుకఁగలేనే పార్వతీ-పరమేశ్వరీ
అతనిది గతియే-యగుతన్నాగతి యానతియావే-రుద్రాణీ॥ ఏలవే ॥

4. శంకరార్థాంగి-సౌఖ్యమునిడవే బొంకమే-నినుఁగొల్వమే
శంకరి-కింకరి-సీమంతినినన్ జల్పవె సార్థకఁగాఁ-గల్యాణీ॥ ఏలవే ॥

(ధ్యానించుచుండును)

యోగిని:—సీమంతినీ; నీవీ రీతి నస్థిగతప్రాణవై భూరితర పరివేదనాగ్నిఁ గ్రాగుచుంట సరి కాదు. గ్రహచారము సర్వజనసామాన్యము. కృతపడిన కార్యంబునకుం గుతిలపడు టేల? "చక్రవత్ పరివర్తంతే దుఃఖానిచ సుఖానిచ" యను నది వినవే? నీ పురాకృత పాపఫల మీరీతిఁ బరిణమించినది చింతింపకు.

సీమంతిని:—యోగినీ; నీవచనమ్ము లతిహితమ్ములు. పురాకృతాఘశాంతికినై కదా యీ సర్వమంగళాన్విత సదాశివుని నే సదా భజించుచుండెద.

చం. స్థిర మగు భక్తియుక్తిని స తీయుతు నీశ్వరుఁ జంద్రశేఖరున్
హరుని నితాంతపాపపరి హారుని దీనభయాపహారునిన్
బురహరునిన్ సురాసురసు పూజితదివ్యశరీరునిన్ గురున్
బురుషవరు న్భజించెదను బూర్వభవార్జితపాపశాంతికై.

యోగిని:—సీమంతినీ! అట్టులయిన నాహారాదులు వర్జించు టేల? ప్రాణంబుపై నింతటి తిరస్కృతి యేల?
సీమం:— యోగినీ!

చం. దయ దయివార నాదయితు దారినిఁ గానఁగ నబ్జధారినిన్
భయపరిహారునిన్ భువన భర్తను గంటకవర్గహర్తనున్
బ్రియహితకర్తనీశ్వరునిఁ బ్రీతుగఁ జేయగఁ మ్రొక్కి వేఁడుదున్
నియతిని నిండుడెందమున నిల్పుదు సల్పుదుఁ బూజ లెప్పుడున్.

చం. మహీధర రాజు కూఁతురయి మానక చేసి తపంబు పెంపుగన్
మహిమ దలిర్ప మారజయ మాన్యుఁ బురారినిఁ గాలకాలునిన్
విహితముగాఁగఁ బెండ్లియయి పెన్మిటి కర్ధశరీరమయ్యె నే
మహిత తదీశ్వరిన్ భువన మాతను గొల్తు నభీష్టసిద్ధికిన్.

యోగినీ, ఈ పురాణదంపతులు ప్రాకృతకర్మచ్ఛేదనకారులు. కావున నాపాపంబు హరించి నా ప్రాణనాథు దారిం జూపి నను రక్షింతురని యెదనమ్మి వారి సన్నిధినిఁ బ్రాణంబుఁ ద్యజింప నుద్యమించితిని. (అనుచు నుమామహేశ్వరుల దిక్కుఁజూచి)

ఉ. భావమునం దనారతము భర్తయె భాగ్యముగాను నమ్మి నే
నేవిధి యీవిధిన్ బ్రతుక నెంతును జాలును చాలు భారమీ
జీవము నుంప నోప నెటు సేయుదునో గిరిజామనోహరా
కావ వశకమేని ననుఁ గాంతుని చెంతకుఁ బంపవే వెసన్.

సీ. కన్నులవిలుకాని చెన్నెదఁ జిసిన
కనుపాటు కడిమెటు చనెనో శూలి
కాలునికంఠంబుఁ గత్తరించిన నీదు
కరవాల మేమయ్యె గరళకంఠ
కనలుచు జగమెల్లఁ గడికొను గరళంబు
గాచికంఠంబున దాఁచి తేల
ప్రళయకాలప్రకోపంబుఁ జూపు మటన్న
లేని యోపికయైనఁ బూనెదేమి.

తే. గీ. పుడమి పావిచిరాయువ న్నుడినిసార్థ
కతను బొందింప నన్నిటు కనికరించు
టేల జీవంబు వలదు ప్రాణేశు కడకుఁ
బంపి వేగ ముదబ్ధిని ముంపు దేవ.

(అనుచు నిమీలితనేత్రయై ధ్యానించుచుండును)

(చంద్రాంగదుఁడు సత్యవంతుఁడును బ్రవేశింతురు)

చంద్రా:—మిత్రమా! చూచితివే! ఈ గిరీశాలయ గర్భమండపంబున నొక తరుణీమణి పార్వతీశ్వరారాధనాధీనచిత్తయై యాహారాదులు వర్జించి శరీరముఁ గృశింపఁజేసియు సురూపంబున న్గాపనఁబెట్టిన మానిక మట్టు లొప్పుచున్నయది. వింటివే; తన పలికులకిఁ దన్నుఁ జేర్పు మని దీనాలాపంబుల వేఁడినది. ఈ చెలువరయొవతెగా నుండును (అనుచుఁ బక్కఁగాంచి జూచి) మిత్రమా. ఈ హేమగాత్రి నాకు దృష్టపూర్వగా నున్నయది, ఈ చంద్రవదన ముఖంబు వీక్షించిన తటినుండి నా మనంబున నవాచికములగు తలంపు లెన్నియో తోఁచుచున్నయవి.

సీ. ఇందుకలాలిక సుందరతరఫాల
తల మేల యిటు గత తిలకమయ్యెఁ
జూపుల సిరులీను సుదతిదృక్తతి యేల
యంజనత్యక్తత నమరియుండు
హాటకనిభగాత్రి వీటీకథావర్జి
తాధరమై యున్న దకట యేమొ
కలకంఠకంఠి తాఁ గంఠసూత్రవిహీన
యగుటకుఁ గతమేమొ యరయ వలదె

గీ. అంగరాగాదు లెవియు నీ భామ గనక
స్నానజపముల నవియుచు శంభుపూజ
సలుపుచుండెడి నెలోకో సతినిఁ జూడ
దృష్టపూర్వగ నున్నది తెలియఁగ దేమొ.

మిత్రమా! కత మేమియో గాని నా మనంబు కలఁచిన రీతి జీకాకయినది.

సత్యవం:—ఆ కులాంగనాకారవికారతకు నీ మనోవ్యాకులతకు సంబంధమేమి?

చంద్రాం:—అది నాకును దెలియకున్నయది.

సత్యవం:—అదిగో గర్భమండపమునుండి యా సఖి సఖికాఁబోలు వచ్చుచున్నయది. విచారింపుము.

(యోగిని ముఖమండపమునకు వచ్చును.)

చంద్రాం:—అంబా నీవెవరు?

యోగిని:—ఈ దేవాలయమున నుండు భక్తురాలను యోగినిని.

చంద్రాం:—అంబా! గర్భమండపంబున జిత్రాసనాసీనయై శాంకరీశాంకరుల కైంకర్యమెడలని భక్తిని నిర్వహించు భక్తురాలెవరు?

యోగిని:—అయ్యా! ఆ గరిత చరిత నుడువ వెతగా నున్నయది.

సీ. చిత్రవర్మని పుత్రి చెలువ సీమంతిని
యను పేర బరఁగెడు ననఘచరిత
చంద్రాంగదుని దార సతి సుగుణోదార
దయితుఁడు యమునలో దైవగతిని
జెందిన దినమాది శివపూజ సలుపుచు
భోగభాగ్యత నిట్లు భువిని బ్రతుక
వేసరి గారీశు వేఁడు రేయుంబగల్
పంచత్వమును నయో పడుచు ప్రాయ

గీ. మునను నీరీతి దుఃఖంబు మూడి జీవ
మవగణన సేయుచుండును నహర్నహంబు
సకలసామ్రాజ్యముండియు సతికి వ్యర్థ
మయ్యె భర్తృవిహీనత యక్కట కట.

(చంద్రాంగదుఁడు నిట్టూర్పులుఁ గన్నీరు విడుచును)

అయ్యా! ఈ యింతి యుదంతంబు విన్న శాకల్లరు గార్వకపోరు. హా. అనుగుణఖనిచంద్రాంగదుఁడు దైవగతిఁ బొందుట గదా యిందతికిన్ని విధములయిన యిక్కట్టులు మూడెను. కటకటా, ఆ చంద్రాంగదుని తలిదండ్రులు చెఱఁజిక్కి హా పుత్రా యని వాపోవుచు నెట్టి దుర్గతిఁ గుడిచిరో, అరులకుఁగరుణ పుట్టునా?

చంద్రా:—(నిట్టూర్పువిడిచి) అంబా, వారేల చెఱఁ జిక్కిరి.

యోగిని:—

ఉ. శత్రువియోగర్త వనరు పుణ్యుని మాన్యుని నింద్రసేనునిన్
శత్రువులట్టె చుట్టికొని పాపసవృత్తినిఁ గారఁ జేర్చుచున్

గృత్రిమవృత్తి సాతని సతీమణిసిన్ జెఱఁ బెట్టిరయ్యో; హా!
పుత్ర! యటంచు నేమయిరో పొక్కుచు వృద్ధులు దుఃఖమక్కటా.

చంద్రా:—(హా యని కన్నీరు నించి, ధైర్య మవలంబించి) అంబా, దుఃఖింపు విన జాల.

యోగిని:—అయ్యా! నీవెవరు,

చంద్రా:—(ఇందుక యోచించి) అంబా, ఇందఱనీరీతి విపదబ్ధిలో ముంచిన పాపాత్ముని ప్రాణపదంబే నేను, యోగినీ, ఆ సతీమణితో నొక మాట వచింపఁ దలంచితి. అనుకూలావసరంబెద్ది.

యోగిని:—అయ్యా! అర్చనావిధి పూర్ణంబయినది ఇప్పుడే వచ్చును.

(సీమంతిని ప్రవేశించుచున్నది.)

చంద్రా:—సతీమణీ! నీ యుదంతం బీ యింతిచే వింటిని. నీ కిఁక నెంతలికిం గారణంబు లేదు. నీ పురుషుం డాపురాణపురుషుల కరుణాతిరేకమ్మున సురక్షితముగ వసుధం జేరి మని యున్నవాఁడు. ఇప్పుడే నిషధం జేరి జననీజనకులఁ గారాగృహ విముక్తులం జేయ యత్నించుచున్నవాఁడు.

సీమంతిని:—(దీర్ఘాలోచన సేయుచు నిలుచును.)

చంద్రా:—సతీమణీ! ఆలోచన వలను. నీ ప్రాణపతికిఁ బ్రాణపదం బేను, వేఱుగాదు.

మ. సతి నీ నాథుఁడు తక్షకాహిపు కృపన్ సాక్షాత్కరించె న్భువిన్
వితతా దీనుడి నమ్ముమా యతఁడు నా విశ్వాసపాత్రుం డభి
న్నత మే మన్నిట నెల్ల కాలములలో నన్గూడి వర్తింతు మీ
వెత లూన న్గతమేమి యింక నిను రావించు న్భరి న్జేరఁగన్.

సతీమణీ! ఇది నీ పతియాజ్ఞప్తిగా నే నుడివితి. ఇఁక నిట నిలిచి మాటలాడ సమయంబు గాదు.

(అనుచుఁ జంద్రాంగదుఁడు సత్యవంతుఁడు నిష్క్రమింతురు.)

సీమం:—యోగినీ! అకారణకారుణ్యం బెదఁ బూని నన్నూఱడించి పోయిన యా మహానుభావుం డెవఁడయినది తెలియకున్నది. అది విమర్శింప నవకాశం బియ్యఁడయ్యె. అతని ముఖభావంబు వీక్షించిన తఱి నుండి నా ప్రాణనాథునిఁ గన్నులారఁ గనినట్లున్నది. సల్లాపమైన నొకభంగి నుండెను. ఎవఁడుండును?

క. మానస మొకతీరై యను
మానము బలమయ్యె నన్ను మానువి యోగా
నూనతర తీవ్రవేదన
యానెను హృదయంబు మరల నధికతమముగన్.

యోగినీ! యోజించి నట్లెల్ల ననుమానంబే బలంబగుచున్నయది.

జలమున మున్గి పోవుతఱి శాంకరి నన్గృపఁ బ్రోవ నాథునిన్
వలకువఁ జేరి తీరమున వైచెనొ కాక జలాధిదేవతల్

వెలువడఁ జేసిరో కోడయ వెల్లిగొనక ముఖశోభ మెల్ల నా
వలపుల తేనెమాడ్కి నెలువంబున నొప్పె నిదేమి చిత్రమో.

యోగినీ! పతివ్రతామణియైన యామైత్రేయి యమోఘంబైన వచనఫలమ్ము ప్రాప్తించి యుండునా. హా! హా! హతభాగ్యకు నాకేల యట్టి పుణ్యంబు ఘటిల్లు.

యోగిని:— సీమంతినీ! భవితవ్యము శుభమనియే నా మనఃప్రవృత్తి తెలుపుచున్నయది. చింతింపకు.

సీమంతిని:— నను రక్షించునది గౌరీశుల భారము. ప్రొద్దాయెను. ద్విజదంపతులు గాచియుందురు. పోదము.

(అనుచు నిష్క్రమింతురు.)

పంచమరంగము.

చిత్రవర్మ - ఈశ్వరభట్టు - నారాయణభట్టు - మహాదేవశాస్త్రులు - మంత్రి.

చిత్రవర్మ:— మంత్రీ! నేఁడు సీమంతినీ కృత బ్రాహ్మణారాధనకుఁ దగిన సమగ్రసాహిత్యము సిద్ధపఱిచితివా?

మంత్రి:— రాజేంద్రా! సమక్షమున నేనుండి సిద్ధపఱిచితిని.

చిత్రవర్మ:— మంత్రీ! వ్యసనాబ్ధిం గ్రాఁగి కంఠగతప్రాణయై లేవలేక యమునిడుఁ బాలకయొక్క సీమంతిని యిప్పుడు పది దినములుగా నించుక యూఁత కలిగి యున్నయది, కంటివే.

మంత్రి:— రాజచంద్రమా! ఒక మహాత్ముండు సాక్షాత్కరించి "తక్షకుని కృపచేఁ జంద్రాంగదుండు భువిని బ్రతికి యున్నవాఁడు. అచిరకాలంబుననే పతి వియోగ దుఃఖంబు తత్ప్రాప్తిచే మానునని" పలికెనఁట. ఈవృత్తాంతం బందుండు యోగినిచే వింటిని.

చిత్రవర్మ:— (సంతోషమున) అహా, అంతటి భాగ్యమా?

నారా:— అటులయిన నా జ్యోతిషగ్రంథంబు లన్నియుఁ బరశురామప్రీతిగాఁ గావా?

ఈశ్వర:— అటుల కాదేని జగదంబను గుఱించిన నాదు తపంబు బూడిదెలోని హోమంబుగాదే?

నారా:— నీ తపంబు నిపుణులో వేల్చిన హోమంబు కనుటకుఁ బ్రకృత స్థితియే ప్రమాణమై యున్న యది. ముంజేతి కంకణంబున కద్దంబేల, ఓరీ నిరక్షరకుక్షీ, ఇల్లలికిన మాత్రన పండువగునా, తపం బొనర్చిన మాత్రన తపస్సిద్ధి కలుగునా? గౌరీవేషంబున వచ్చిన సురవారవధూటిచే వంచితుఁడవై గర్వించి, ప్రల్లదములు ప్రేలకు. నినుఁబోలు మూర్ఖుఁడు "రామాయస్వస్తి రావణాయస్వస్తి" యని యనుచు దొంగను దేల్గుట్టినట్టు దాఁచికొని యుండిన మానము గాని సభలో నోరెత్తిన గుట్టు బయల్పడి మర్యాదకుఁ గొఱంత వచ్చు. "పండితామూర్ఖజీవనః" యనులాగు మా బోటి వారి పాండిత్యము హెచ్చు. మానము గదా యజ్ఞులకాభరణము.

ఈశ్వర:— మూర్ఖా! నీ ధూర్తవచనమ్ములచే నా మనంబు నొప్పించితివి. మూర్ఖస్యనాస్త్యౌషధమ్మను నుడి సార్థకపఱిచితివి. "కాంస్యకుళీలాగతిః" అనునుడి దైవవశమ్మున వమ్మగుటంజేసి సిద్ధించె.

(భటుఁడు ప్రవేశించి.)

భటు:— చిత్రవర్మమహాప్రభూ! నిషధపురినుండి మహాదేవశాస్త్రులు వచ్చి ద్వారంబున వేచియున్నారు.

చిత్ర:— వేచియుండ నేల. యథావిధిగా స్వాతంత్ర్యముగలదే?

(భటుఁడు నిష్క్రమించును.)

(మహాదేవశాస్త్రులు ప్రవేశింతురు.)

చిత్ర:— (శాస్త్రులను గని లేచి) బ్రాహ్మణోత్తమా! నమస్కారంబు లొనరించెద (అనుచు నతులిడి.) అలసితిరి. ఆసనం బలంకరింపుఁడు.

మహా:— దీర్ఘాయురస్తు; రాజ్యాభివృద్ధిరస్తు; రాజన్యరేణ్యా! అగ్రజన్ములకు నలసట యనఁగా నేమి, నీ పురస్కృతికి నలసితి. ఇదిగో నీ వియ్యంకుఁడగు మా రాజు పంపిన శుభలేఖ.

(చిత్రవర్మ లేచి జాబు నందికొని)

మంత్రీ! ఈ శుభలేఖఁ జదివెదవా?

మంత్రి:— దేవరయాజ్ఞ (జాబుఁ గైకొని విచ్చి)

సకలరాజన్యకులచంద్రమా! మిత్రోత్తమా!

నేఁ జిరకాలానపత్యతం జింతించి పశుపతిం గూర్చి తపం బొనరించి దశసహస్ర వత్సరంబు లాయువుగల పుత్రునిం గంటి ననునది లోక విదితంబు గదా! మిత్రులగు మీరా పుత్రునకుఁ దమ పుత్రికారత్నము నిచ్చి దయాతిరేకంబున నుద్వాహం బొనరించి కులపద్ధతి ననుసరించి జామాతను స్వల్పకాలము మీ వీట నుంచికొంటిరి. అక్కాలంబున విధి బలవంతమై యమునా ప్రవాహంబున జలవిహారము సలుప విపరీతబుద్ధి నాపుత్రునకుం గలిగి పూర్ణప్రవాహంబునఁ బొంగి పొరలెడు వాహినిపై వాహ్యాళి వెడలి దైవగతిం జెంది యుభయకులములను వ్యాకులాబ్ధిని ముంచె నను ఘోరోదంతంబునకు నస్థిగత ప్రాణులమైన మన ముభయులమే ప్రత్యక్ష సాక్ష్యులుగ నుండ నిద్రాహారంబులు ద్యజించి దుఃఖాగ్నిచేఁ గ్రాఁగుచు నహర్నిశముగ నుమామహేశ్వరారాధనాధీన యగు మీసుతయైన సీమంతినీ యుదంతం బింకఁ జెప్పనేల? మనమును, మన సకలబంధుమిత్రామాత్యసేవక జనులందఱు నీరీతి వ్యసనవారిధిలో మున్గి రాపడియుండ వైరివర్గంబు చెలరేఁగి నా పురి ముట్టడించి కళత్ర సహితముగా నను బట్టి బెట్టిదంపు టిక్కట్టులం బెట్టి చెఱంగట్టుడి గావించి రాజ్యం బపహరించి రనునది మీకును వేద్యంబై యుండుఁ గాఁబోలు. కారాగృహంబునం బడి కారియలం గుడుచుచు నహరహంబు హా పుత్రా యని తలంచుచు నశీకవరంబు లిచ్చెనని యళికాక్షుని నిందించుచు, విధినిఁ బొనాడుచు నిరంతర పుత్రశోకంబు సహింప నోపక, ప్రాణత్యాగంబు సేయ నుపాయంబు గనక బ్రతుక నొల్లక జీవచ్ఛవంబులై నిన్నటి దినంబు వఱకుఁ బడియుంటిమి. దైవమార్గంబు లతి విచిత్రంబు లను వాక్యంబునకు సరిగా నిన్నటి ప్రాతఃకాలంబున నాకస్మికముగ నా కనుపండువు నాపుత్రుండు నారామోల సాక్షాత్కరించి మము బంధ విముక్తులం జేసి నన్ను సింహాసనాసీనుం గావించి కృతకృత్యుండయ్యె. ఈ విధం బెటులయ్యె నని చంద్రాంగదుని విచారింప యమునాహ్రదంబున మునుఁగుచుండుతఱి నిరువు రహికన్యకలు దనుం బట్టి తమ గృహంబునం బెట్టికొని యుండి కొన్ని వత్సరంబులపై దమ రేలి

కయగు తత్పునకుం గాయకగా నర్పించిన నమ్మహాత్మునందు తన గుణసంపత్తికి మెచ్చి సకల భూషాలంకృతిచే సత్కరించి దివ్యతర కరవాలంబిచ్చి తనకొమారునితోడుగా భూలోకము నకు నంప నచ్చటం జేరి యమునాతీరంబున గౌరీశాగ్రామంబున గృశించు కృశోదరిం గని యా పతి సఖచే సకలంబు విని జననీజనకుల బంధనవిమోక్షంబు పుత్రునకుఁ బ్రథమధర్మం బని యెంచి యా సతీమణినిఁ గొన్ని సాంత్వనవచనంబుల నూఱడించి యీ పురి సరసం జేరి పతునిచేఁ దనరాక యీ మండలికిం దెలియంబంప బాస నిర్విణ్ణులై సేయునది లేక నలు దిక్కులం బరాపంచలై పఱచిరని, నా సుతుఁడు విని నన్నీరీతి హర్షాంబుధిఁ దేల్చి తమ సన్నిధికి నేఁడు రానుండ నిచ్చటి విధివిధానప్రవీణులు గొందఱు సకలధర్మశాస్త్రంబులు శోధించి పతినష్టవ్యాజంబున విధవాత్వం బనుభవించిన సతికిఁ, బతిపునరాగమంబునఁ బున రుద్వాహం బర్హంబని వచించిరి. అట్టి శుభకార్యం బీతూరి యీ పురి యందు జరుగవలె నని పట్టణవాస్తవ్యుల సంపూర్ణాభిప్రాయంబు గావున మిత్రులగు మీరు పుత్రమిత్రకళత్రా మాత్యపురస్సరంబుగ సీమంతినీ పుత్రికాసమేతులై యీసు॥ పంచమి నాటి కిచటికిం వేం చేసి శుభకార్యంబు నెఱపి వృద్ధుఁడగు మీమిత్రుని సంతోషవార్ధిం దేల్తురని వినయవిశిష్టతం బ్రార్థించు.

విధేయమిత్రుఁడు

ఇం ద్ర సే నుఁ డు.

చిత్ర:— [సంతోషాశ్రువులు గార్చుచు, మంత్రీ కంటివే] దైవసంకల్పంబు ఈశ్వరభట్టుదిక్కుఁజూచి వందనంబొనర్చి] ద్విజకులవరేణ్యా! నీవు నాపాలిటి కులదైవంబవు గాని వేఱుగాదు.

ఉ. ధారుణి దేవతోత్తముని దారుణవాక్కుల స్రుక్కుచున్ వనిన్
జేరి సుఖంబుల న్మదినిఁ జేర్పక యీశ్వరిఁ బార్వతీసతిన్
గూరిచి ఘోరపుం దపము గోరిక చేకుఱఁ జేసి సత్యవా
గ్ధోరణి నన్నుఁ బ్రోచితివి స్తుత్యుఁడ వీవయి తిందు నందునన్

భూసురోత్తమా! నీఋణంబుఁ దీర్ప నలవిగాదు. పునః ప్రణామంబు లాచరించెద. ఈ రాజ్య సామ్రాజ్యము నీయది.

ఈశ్వర:— రాజచంద్రమా! ఈ యుపకృతికి మూలకారణం బీ భూసురోత్తముఁడు [అని నారాయణ భట్టుదిక్కుఁ జూపుచు.) ఆ మహాత్ముని వాక్పరుషత కదా భవిష్యదాపదఁ దెలిపి యింతటి సాహసంబునకు మార్గదర్శియయ్యె. ఇక్కతంబున నిమ్మహనీయుండు పూజనీయుఁడు.

నారా:— మిత్రమా! (అనుచునీశ్వరభట్టునుగౌఁగిలించి) నీ దైవోపాసనాసామర్థ్యంబు నే నెఱుఁగక నీ వచనంబు లనృతంబులని చిదుగుల వృద్ధిఁ బొందు శిఖిచెల్వున మండిపడి విద్యాగర్వంబుచే నిను హీనునిం బలె మాటలాడితి. ఉత్తముల మహిమయింతటిదని తెలియనైతి. నీ క్షమకుం బాత్రుఁడ, వందనంబు లొనర్చెద.

ఈశ్వ:— వలదు, వలదు. మనము మిత్రులము (అనుచునివారించును.)

చిత్రవ:— (మంత్రివంకఁ జూచి) మంత్రీ- ఇది సంతోష సమయంబు, నా సుతకు సీమంతినికి నీ శుభో దంతంబు దెలిపి పిలిచికొని రమ్ము. రేపు మనమందఱము నిషధకుం బోవలయును. అలసతకు సమయంబుకాదు వెడలుదము.

(నిష్క్రమింతురు.)

శ్రీ

సీమంతినీనాటకము.

పంచమాంకము - ప్రథమరంగము.

నిషధపురి - వివాహమండపము.

చిత్రవర్మ-ఇంద్రసేనుఁడు-చంద్రాంగదుఁడు-యుగంధరుఁడు-ద్విజులు-సీమంతిని-చిత్రరేఖ-ముత్తైదువలు.

(సీమంతినీ చంద్రాంగదులు గూర్చునియుందుగ.)

పురోహి:-- రామచంద్రావధానులవారు! ఆలస్యం బేల? ఫలమంత్రాక్షతు లీ నెఱసిన పెద్దలకిండు.

రామచం:- కానిండు (అనుచు మంత్రాక్షతు లిచ్చును.)

నారా—: చ. దశరథు నింటఁ బుట్టి జడ దారికి శిష్యుఁడునై నిశాటులన్
విశన మొనర్చిజన్నమును బెంచి యహల్యనుగాచి యీశువిల్
భృశగతిఁ ద్రుంచి జానకినిఁ బెండిలి యైన రఘూద్వహుం డిడున్
గుశలము నీ వధూవరులకున్ నిరతంబు నవారితంబుగన్.

మాధవభట్లు:—

ఉ. జంపగు చూపులన్ సిరులఁ జల్లి సుకంబులుఁ జూఱఁ జేయుచున్
సొంపలరారి క్రాలు సిరి చుట్టలుగుం గల జోదు ఔమ్మనన్
దుంపెస లాడుచున్ స్బుడమి తుందుడుకుల్ దెగటార్చి పెంపులన్
నింపుచు సంతసంబు సిరి నెయ్యమునం గలిగించుఁ గావుతన్.

కేశవాచార్యులు:—

ఉ. వెంపరలాడి ముజ్జగము పెంపు వెలార్చెడి సోకుమూకలన్
జంపఁ గలాని పట్టి నిడు జన్నపు వేఁటరి యంచు వేలుపుల్
గుంపులు సేరి వేఁడ మదిఁ గూరిమిఁ గట్టులపట్టిఁ గూడుచున్
సొంపెసలారు దేవ రిడు సోజనముల్ సిరులు న్థిరంబుగన్.

గోవిందజోస్యులు:—

శా. ఇంద్రాగ్న్యంతకకర్బురాట్పతిసమీ రేశానమిత్రేశులున్
జంద్రాదిత్యకుజుల్ బుధుండును సురాచార్యోశనుల్ మందుఁడున్
సాంద్రోద్దీపులు కణ్వకశ్యపులు వి శ్వామిత్రవాసిష్ఠు లా
చంద్రార్కంబుగ నీ వధూవరుల ని స్తంద్రంబుగాఁ బ్రోవుతన్.

మధుసూదనయజ్వ:—

ఉ. ప్రేముడి పుత్రపౌత్రసము పేతులఁ జేయుచుఁ బెక్కు కాలముల్
సేమ మొసంగి ప్రోతురు వసిష్ఠు కుటుంబిని కుంభసంభవుర్
భామిని సత్యవంతు లలనామణి యింద్రుని రాణి ధాతరా
మామణి యాసుదర్శనుని మానిని యీ సుకుమార కాయులక్.

పురోహితుఁడు (రామచంద్రావధానులంగని) రామచంద్రావధానులు, ఇఁక ముత్తైదువలవని కానిండు. హారతిరెత్తవలయును మనయింటిదానిని రమ్మనుఁడు.

రామ:— మన యింటి దనఁగా నెవరండీ ? నా భార్యయా!

పురో:— ఏమయా ! అటు మాటలాడెదవు ? నా భార్యనయా పిలువు మనినది.

రామ:— ఓ అటులనా ? పిలిచెదను. వేఱొక తరుణి వలదా ? ఆరతి పళ్లె మొక రెటుపట్టుదురు ?

పురో:— (ఆడంగుల శాస్త్రము పాడుశాస్త్రమని పలవరించుచు) అవునయా ! ఆగమవిధి తప్పినను తప్ప వచ్చును. ఆడంగుల విధి తప్పిన దోషము.

రామ:— అటులయిన నాయింటి యామెను బిలుతునా ?

పురో:— నాయింటి దానినే పిలువు మని నేఁబలికినది.

రామ:— అయ్యో పాపమా ! నా భార్యను బిలుతునా యని యడిగితి నండీ.

పురో:— ఓహో అటులనా నిజము నిజము. ఇంచుక సరసకు రమ్మా.

(రామచంద్రావధానులు సమీపించును)

(చూడుము పళ్లెములోఁ బడిన దానిలో మా దానికి మూఁడు భాగములు నీ భార్యకు నొక భాగము.)

రామ:— కారణమేమండీ ! మా యింటిది పాటలు పాడును సలక్షణముగా నున్నది.

పురో:— (తనలో) ఈ భ్రష్టు కెన్ని తూరులు సెప్పినను బాటలు నేర్చి కొనడు. రావ మెటు లుండిన నేమి ? (ప్రకాశముగా) రామచంద్రావధానులు ! అటులయిన మా దానికి రెండు భాగములు. నీ భార్య కొక భాగము.

రామ:— స్వామీ ! నిజము పలికెదను. పౌరోహిత్య సామ్యములో మన మేరీతి భాగించికొన్నను సరి గాని యాఁడువారి కట్టడములోఁ దబ్బిబ్బయ్యెనేని రారాని చిక్కులు వచ్చును. ఇది వఱకే నా కనుభవమైనది. పడక యెటులయిన నుండనీ కడుపు చూడ వలదా ? నేనే చేయి కాల్చుకో వలసి వచ్చును.

పురో:— అటు లయిన నీ భార్య యంత గయ్యాళియా?

రామ:— పీటి ముత్తైదువల కంటె నుత్తమురాలు. నీ భార్యకన్న నూఱంతలు మేలు.

పురో:— ఏమయా ! ఆ మాటాడెదవు? నా యిల్లాలిని జూచినఁ బెంటెలువలు తల వంచికొనియెదరే.

రామ:— ఏంమును కలహకంఠి యనియా? "స్పష్టమగ్రేభవిష్యతి" కానిండు. మన కేల యాడంగుల కలఁతలు. పంపులు వారే నిర్ధారించి కొనియెదరు.

పురో:— అటు లయిన వారినిఁ బిలువుము. ప్రొద్దైనది.

రామ:— మంచిదయ్యా పిలిచెదను. పురోహిత శేషమ్మగారూ! రండి.

శేషమ్మ:—ఏమయ్యా! నన్నేల పిలిచెదవు? ఊరక యుండలేవా?

రామ:— మీ యజమానుల వారు పిలిచెదరమ్మా.

శేషమ్మ:—నే రాను. నాకు నేయజమానులు లేరు.

రామ:— (పురోహితునింగని) ఏమండీ ! చూచితిరా! మీ వారు రా ననియెదరు. మఱియేరినయినను బిలుతునా?

పురో:— నిలువ వయ్యా! ఏల త్వరపడియెదవు (అనుచు లేచి) ఏమే జాగ్రత్తగా రా, హారతి యెత్తవలెను.

శేషమ్మ:—ఏమి చేటటు పిలిచెదరు. నేను రాను. అచటికి వచ్చినచోఁ బాటలు పాడమని నాగోడు పోసికొనియెదరు.

రామ:— (తనలో) ఇది యెంతటి గయ్యాళిరా, రాజు లుండుసభ యనికూడఁ జూడదు.

పురో:— లేదే! నీవేమి యుంఁ బాట పాడ నక్కఱ లేదు. మఱి యేరయినఁ బాడుదురు.

శేషమ్మ:—అటయిన వచ్చెద.

పురో:— మా దానికి సిగ్గు బలము. మంచిది నీ భార్యను బిలువుము.

రామ:— ఏమే! వధూవరులకు హారతి యెత్తవలెను. త్వరలోరా?

పార్వ:— రా రా యనుట కేమి. పాటలకు నేను, పణమునకు నామె, మంత్రమునకు మల్లుభట్టు తిండికి యల్లుభట్టు.

రామ:— (పురోహితునిం గని) చూచితిరండీ! పణమునకు వచ్చిన పోట్లాట. (భార్యవంకఁ దిరిగి) అది కాదు, లా, పణము నీవే పంచి యిత్తువు.

పార్వ:— అటులయిన వచ్చెద. (అనుచువచ్చును.)

(పార్వతమ్మ, శేషమ్మ, హారతిపళ్లెముపట్టికొని)

పార్వ:— శేషమ్మగారూ! పాడెదరా?

శేషమ్మ:-- అవునే మీటారీ! నీ వించుక పాటలమారిగా నుంటఁజేసి సభలో నెంత మిడిసిపడియెదవు. పదుగురిలోఁ బాత్ర లాడుచు నను వెక్కిరించెదవు.

పార్వ:— ఏమమ్మా! మర్యాదకుఁ బాట పాడుమని యడిగిన నెన్ని మాట లాడెదవు? వచ్చిన కట్టనము గట్టి కొనుటకు నీవు పాటలకు నేనా? పల్లవి నైత మనవే? నాగ్రహచారము, నీతోఁ బళ్లెము పట్టి నపు డెల్లఁ బల్లవి లేని పాటలే పాడవలసి వచ్చును.

శేషమ్మ:—మంచిదిలే! ధయ్యాని యాడకు. పళ్లెపుఁ దగ వివు దేల? ముందు తీర్చికొందము. ఇపు డెంత పాడి వేయుము.

పార్వ:— (వధూవరులకుఁ దాంబూలము లిచ్చి)

మంగళమహాశ్రీవృత్తము.

కంపనము లేని యనుకంప జనియింప మన కాపురముల న్గనుచు క్షోణిన్
సంపదల తంపరలు సంపతిలి యింపలరు సంబరమునన్ దనరి యీ మా
దంపతులు పెంపుఁగని తాలిమికిఁ దావులయి తౌల్య రహితంబుగ రహింపన్
గుంపులుగ భామినులు గూడుకొని శ్రీహరిని గోరుదు మనారతము భక్తిన్.

[పళ్లెము మూఁడు మార్లు ద్రిప్పుదురు. దంపతులు రత్నములు పళ్లెమున వేయఁగనే పార్వతమ్మ పళ్లెము తీసుకొని వెళ్లును]

పురో:— (శేషమ్మనుం గని) ఏమే! అటు జబ్బుగాఁ బోయెదవు? ఆయన పళ్లెము తీసికొని పోయెను. నీవును ద్వరగాఁ బోయి పంచికొమ్ము.

శేషమ్మ:— జబ్బుగా నడవక పక్షి వలె నెగురుదునా? అక్కలయినం గట్టు. దానికేమి వయసుమండి పడి పోవుచున్నది. (అనుచు నిష్క్రమించును)

పురో:— ఇంద్రసేనమహాప్రభూ! ఇఁక దక్షిణకు మొదలిడిన బాగుగా నుండును. దంపతులను దేవతా గృహంబునకుం బిలిచికొని పోదము.

ఇంద్ర:— భూసురోత్తములారా! అటు చేయుఁడి. దక్షిణకు నిపుడే మొదలిడ వెడలెదను. (అందఱును లేచి దంపతులను బిలిచికొని మంగళనాదములతో నిష్క్రమింతురు)

ద్వితీయరంగము.

కుండిననగరు.

రాజు చంద్రహాసుడు - మంత్రి మతిగుప్తుడు - సామవంతుఁడు - సుమేధుఁడు.

చంద్ర:— వింటివే మతిగుప్తా! నిషధ నేలుచు నిత్య కీర్తిఁ గనిన యింద్రసేనుండు తనసూనునకుఁ బట్టంబుఁ గట్టి తపంబు సేయ నరణ్యంబుఁ జేరెనఁట. పుణ్యంబనిన నా మహానుభావుని సొమ్ము. "సుపుత్రః కులదీపకః" అనునది యీ చంద్రాంగదుని గూడ సార్థకతఁ జెందెనయా.

మతి:— మహాప్రభూ! ఆ చంద్రాంగదుని ప్రతాపంబున కంటె నాతని సహధర్మిణి సీమంతినియొక్క సోమవారవ్రత మహిమ వారి రాజ్యంబునకు వన్నెఁ దెచ్చినది.

చంద్రా:— అవునయా! ఆ మహిమ వారి రాజ్యమునకేమి. సర్వ రాజ్యములకు ననవచ్చును కావుననే సకల మహీజనులు మహితముగా నెన్నుచున్నారు. ఆ సతికి నాస్తి యను వచనంబు రాదఁట.

(భటుఁడు బ్రవేశించి.)

భట:— మహాప్రభూ! అగ్రహారంబు నుండి ద్విజకుమారు లిరువురు దర్శనార్థంబు వేంచేసి ద్వారంబున గాచి యున్నారు.

చంద్ర:— రానిమ్ము; (భటుఁడు నిష్క్రమించును) (మంత్రి దిక్కుఁ జూచి) మతిగుప్తా! నే నొక

వినోదంబు నతిపెదను. ఆ బ్రాహ్మణ బాలకులు రానిమ్ము, నీ వించుక మౌనమ్ము ధరించి యుండుము.

(ద్విజకుమారులు ప్రవేశించుచున్నారు.)

(సామవంతుఁడు ఫలమంత్రాక్షతలు సేత నుంచుకొని రాజుం గని)

ఉ. స్వస్తి సమస్త వైరిజన సాధన యోగ్య కృపాణ పాణికిన్
స్వస్తి సమస్త దేవగణ సాధన యోగ్య సుకర్మ శాలికిన్
స్వస్తి సమస్త భూమిజన సాధన యోగ్య మృదూరు వక్త్రికిన్
స్వస్తి విదర్భ మండల నృపాల శిఖామణికిన్ ధ్రువంబుగన్.

(అనుచు ఫలమంత్రాక్షతులిచ్చును రాజందికొనును.)

సుమే. చ. జయమగుఁ గాత శ్రీశకృప సంపద లెప్డును గల్గుఁ గాత భూ
రియశము నాయురున్నతుల వృద్ధి యెసంగెడుఁ గాత సేవకుల్
నయ వినయ ప్రచారులయి నచ్చిక నుందురు గాత ధారుణిన్
నియతినిఁ బ్రోచు నట్టి మతి నీ కిడుఁ గాత మహేశుఁ డెత్తరిన్.

(అనుచు ఫలమంత్రాక్షతు లియ్యఁగా రాజందికొని.)

చంద్ర:— ద్విజకుమారులారా! అర్చిష్మంతుని వలె వెలయు మీ ముఖ వర్చస్సు మీ పాండిత్యమును వెల్లడింపఁ జేయు చున్నయది. మీ రేయే విద్యలు నేర్చితిరి. ఏకార్యం బాశించి నను జేరితిరి.

సామ:— మహాప్రభూ.

శా. సాంతంబయ్యెను వేదశాస్త్రములు వేదాంగంబులున్ వైద్యరా
ద్ధాంతంబు ల్గణితంబు లాది గలగ్రంథంబు ల్సమస్తంబులున్
దాంతి న్సద్గురు సేవ నేర్చితిమి మేధావంతులై, యైన నా
యంతర్వాణుల దండ నండ గోను దీ నావేశ మీడాడెడిన్.

సుమే:— మహాప్రభూ! విద్యాభివృద్ధియెందున్నదియో యందు దారిద్ర్య దేవతా సాన్నిధ్యంబు సిద్ధంబై యుండు నను నది మా యందు సిద్ధించినది. ఏమి సేయుదుము, కాననే వటువులుగా నిలిచితిమి.

చంద్ర:— భూసురులారా! ధనాపేక్షులై వచ్చితిరి కాఁబోలు. ధర్మమే ప్రస్తుతము మీ యోగ్యతకుం దగిన బహూకృతి సేయ నేఁ జాల కున్నాఁడను. అయిన మిము వ్యర్థమనోరథులఁ జేయ నోవను. (అనుచు నించుక యోజన నభినయించి తలయూఁచి) వటూత్తములారా! మీ కోరుం ధనంబు ఫలించు మార్గం బొకటి తోఁచినది.

సామవం:— మహాప్రభూ! అదియెద్ది?

చంద్ర:— ద్విజోత్తములారా! నిషధేశుండగు చంద్రాంగదునిసతి సీమంతిని సోమవారవ్రతంబు సేయుచు

నాదినంబున ద్విజదంపతులను గౌరీశులుగా నారాధించి వారికి నత్యధిక దక్షిణ లొసంగుదును. మీలో నొకరు స్త్రీవేషమును ధరించి సతిపతుల భంగి నాసతిని జేరి మీ యిష్టార్థంబులు పడయుఁడి, కృతార్థతఁ గనుఁడి.

సుమే:— మహాప్రభూ ! ఇంతపాపమా ?

ఉ. నింద్యతమైన కొల్లబడమె నీచపు వంచనఁ జేసి, శప్తులై
కుందవమె, ఘోర యాతనల కు న్గురిగామె కృతాంత పత్తనం
బందు, సమస్తము న్దెలిసి యాడఁగ నీ కిటు లౌన? బ్రాహ్మణుం
డొందును సత్య శీలముల కేడుగడై కద యేపు మీఱెడిన్.

రాజవరేణ్యా! మముఁబోలు శుద్ధశ్రోత్రియుల కనాచరణీయంబు గదా యిట్టి కుటిల విచారంబు

చంద్ర. చ. ద్విజవరులార! మీరు బహు విద్యలు నేర్చితి రౌను గాని మీ
నిజమగు బుద్ధిజాడ్యమును నీఁగఁగఁ జాలరు; క్షోణియందు స
ర్వజనుల నాజ్ఞలో నిడి నృపాలకుఁడే ననుఁ గాదటంచు మీ
కుఁజను వె యాడ బుద్ధు లివి కూడవు చేయుఁడి నా నుడి న్వడిన్

భూసురోత్తములారా ! "నావిష్ణుః పృథివీపతిః" అనెడియార్యోక్తి మీ రెఱుంగనదియా ? నా యానతి మీఱందగునా ? మీఱినచో మీ కిహపర సుఖంబులు దూరంబులు గావా ? ఏల మీరీ దురితంబుల పాలయ్యెదరు.

(సామవంతుఁడును మేధుఁడు యోజించి.)

సామవం:- ప్రభూ ! భవద్వాక్యోల్లంఘన చేసి బ్రతుక నెటులగు? కార్యానుసారం బయ్యెడు.

చంద్ర:— ద్విజకుమారులారా ! ఇదికదా మీ వివేకతకు వన్నెఁ దెచ్చు మార్గంబు. ప్రచ్ఛన్న వేషం బభేద్యంబై యుండు నటుల వస్త్రాభరణాద్యలంకృతులఁ గైసేయ పరిచారకులకు నాజ్ఞ యిచ్చెద. ఆ సతీమణిని గికురించి యభీష్టావాప్తిఁ గనుఁడి. వెలువడుఁడు. క్షేమములోఁ బొందు లాభముతో రండు.

(నిష్క్రమింతురు.)

తృతీయ రంగము.

నిషధపురి.

సామవంతుఁడు - సుమేధుఁడు.

సామవం:- సఖా ! పురి ప్రవేశించితిమి. హా ! హా ! ఏమీ యీ వైభవంబు కంటివే.

రగడ.

సామ:—నీటుగ జిగిబిగి నెగడెడు కోటలు
సుమే:—కోటల నలుగడ గొఱలెడు పేటలు

సామ:—పేటల వాటిలఁ బెరిఁగిన బాటలు
సుమే:—బాటల నిరుగడఁ బసనగు తోఁటలు
సామ:—తోఁటలఁ దెరతెర తొరఁగెడి యూటలు
సుమే:—ఊటల తేటల నూఁగెడి తేఁటులు
సామ:—తేఁటుల కోటుల తేలిక పాటలు
సుమే:—పాటలు విను పసి బాలుర యాటలు
సామ:—ఆటలకును మది నలరెడి బోటులు
సుమే:—బోటుల తియ్యని పొలుపగు మాటలు
సామ:—మాటల మరులయి మను వాచాటులు
సుమే:—చాటులు బోయుపుఁ జని యెడి జోటులు
సామ:—జోటులఁ జొక్కెడి చొచ్చిన చోటులు
సుమే:—చోటులు వెదకుచు సొలసిన మేటులు
సామ:—మేటుల లోఁ గొను మెలఁతల జూటులు
సుమే:—జూటుల నెఱుఁగక చొక్కెడి పాటులు
సామ:—పాటులఁ బడి యెగఁ బాఱెడి దాఁటులు
సుమే:—దాఁటులు పలదనఁ దగు కను గీటులు
సామ:—గీటుల నెడదను గీఱిన తూఁటులు
సుమే:—తూఁటుల మాపను తొరపడు చేటులు
సామ:—చేటుల మాటలఁ జెలఁగెడి నీటులు
సుమే:—నీటుల విటులకు నిలిపిన పీఁటలు
సామ:—పీఁటల వారల ప్రియమగు మాటలు
సుమే:—మాటల చవులకు మహిఁ గన సాటులు
సామ:—సాటులు లేవని చాటెడి కూటులు
సుమే:—కూటులఁ గొలుచును గొలుచు కిరాటులు
సామ:—రాటుల రాపిడి రక్కను గాటులు
సుమే:—గాటుల నడఁప న గరు నీరాటలు

సామ:— సఖా ! ఈపురివైభవంబును గను సంభ్రమంబునఁ దఱి మఱచితిమి. ద్విజదంపతులు చాలుచాలుగాఁ బోవుచున్నారు కనుము.

సుమే:— నిజము సఖా ! (కాదు కాదు) సఖీ! మనమును వేగంబ పోవుదము.

సామవతి:- సుమేధా ! నా వేషంబున న్యూనత యేమయినఁ గలదా ? చక్కఁగాఁ జూడుము. ఇప్పుడే సవరించి కొనియెద.

సుమే:— (ఎగాదిగఁ జూచి) సఖీ! ఏ లోపంబును లేదు.

సీ. నీ గొప్ప కొప్పిం దరి నీలరాశి గమించు
నీ నొసల్ చంద్రకాంతిని హసించు
నీ బొమ ల్మరువిండ్ల నీటు గీటడగించు
నీ చూపు మరుతూపు నిగ్గుఁ జూపు
నీ నాస సంపెగ నిక్కు నుక్కడగించు
నీ చెక్కు టద్దము న్నైగడెముఁ గడు
నీ చెవుల్ శ్రీకార నిర్ణయం బొనరించు
నీ మోవి పల్లవ నిధిఁ దనర్చు

తే॥ గీ॥ నీ రదంబులు హీరంబు లై రహించు
నీ గళంబన శంఖంబ నాఁగఁ బరఁగు
నీ మొగంబు మహాపద్మ నిధిగ నెసఁగు
లోప మెద్దియు లేదు వి లోల నయన.

సఖీ ! యదార్థ స్త్రీల రూప యౌవన గర్వంబు సర్వంబు నిర్మూలనంబు సేయు నీ యంగ సౌష్టవ ప్రకృష్టత మించు చున్నయది. మంత్రిహతమ్మగు నను భయంబు లేదు. త్వరలో సీమంతినీ గృహంబు సేరుదము.

సామవతి:- అటు లయినఁ బోవుదము.

(నిష్క్రమింతురు.)

చతుర్థరంగము.

సీమంతినీగృహము.

సీమంతిని-కలవాణి-విప్రదంపతులు-సామవతి-సుమేధుఁడు.

సీమంతిని:- (విప్రదంపతులకు వందనం బొనరించి పూజించి) జననీ జనకులారా ! మీ యభీష్టం బెద్దియో యాన తిచ్చిన భర్తృరా లీశ్వరానుగ్రహంబున నెఱవేర్ప నోపును.

భర్త:— తే. గీ. దానములల నెల్ల నెన్నఁగఁ దగినదమ్మ
భూసురోత్తమునకు నిడు భూమి దాన
మతివ యటు గాన నెమ్మది నవని దాన
మిచ్చిననుఁ జాలు ద్విజులకు నేమి వలయు?

భార్య:— (భర్తనుం గని) ఓరీ నిర్భాగ్యుఁడా! కర్షకుఁ డయ్యెదవా? మన కేల భూమి? ఆహారమునకు మధుకరవృత్తి లేదా ? కామధేనువునుం జేకొనిమ్మన్న విధమ్మున దానచక్రవర్తినిం జేరి భూదానం బడిగెదవే ? నా శరీరం బంతయు వస్త్రాభరణాద్యలంకృతులం గైసేయుమని యడుగ వలదా? నాలుకపై శనైశ్చరగ్రహముండెఁ గాఁబోలు.

సీమంతిని:- తల్లీ ! భర్త నేల దూషించెదవు? నీ యభీష్టంబును నెఱవేర్చెద. (పరిచారకునిం బిలిచి) ఓరీ ! ఈ భూసురుండు గోరిన భూమియు నీ సతీమణి కోరినవస్త్రాభరణములిచ్చి వీరి మనోమోదంబు గల్పింపుము.

పరిచార:- ఆజ్ఞానుసారంబుఁ గావించెద. (అనుచు దంపతులను బిలిచికొనిపోవును.)

సీమంతిని:- (సామవతి సుమేధులవద్దకుంజని వారింగని స్వగతము) ఏమి యచ్చెరువిది! ఈ విప్రాంగన విధం బొకతీరుగ నున్నయది. కానిమ్ము. ఎటు లుండిన నేమి? ఈ దంపతుల నుమామహేశ్వరులుగా నే భజింతును. (సరసం జేరి సుమేధుంగని.)

ఆ. వె. నినుఁ బురాణపురుషుఁ డని మది నెంచుచు
వందనంబు లిడెద నందవయ్య
(అనుచు నతులిడి సామవతింగని)

సామ:— తల్లి నిన్ను సతిగఁ దలఁచుచు నిపుడు నే
నతు లొనర్తు నీకు నతులభక్తి.

[అనుచు నతులొనరించును.]

సుమే:— క. చిరకాల మైదువ గ మను
పరమపతివ్రత యటంచుఁ బ్రఖ్యాతవు గ
మ్మిరవారెడి యీవిగొనం
బరుదారఁగఁ గాంచి కీర్తి ననువుగఁ గనుమా.

సీమంతిని:- దంపతులారా ! మీ యభీష్టం బెద్ది ?

సుమే:— చ. చదివితి నెల్ల శాస్త్రములు చక్కఁగ నేర్చితి నెల్ల వేదముల్
కుదిరెను సర్వ సంపదలు కూటికి నింత కొఱంతకాని వే
ఱెదియును లోపము న్గలుగ దీశ్వరు సత్కృపచేత నిప్పుడా
కొదవయుఁ దీర్పఁగా ధనముఁ గోరితిఁ గోమలి యిచ్చి కావుమా.

సతీమణీ ! పేదతనము ముదిరినది మిగత సంపద లన్నియు నున్నయవి కావున ధనంబిచ్చినం జాలు. ఇదియే నా కోరిక.

సీమంతిని:- [సామవతిం గని] అంబా! నీ యభీష్టం బెద్ది ?

సామవతి:- సతీమణీ ! భర్త యభీష్టంబునకు వెలిగా భార్య కోరున దేమి యున్నది? భర్త కోరికయే నా కోరిక.

సీమంతిని:-(పరిచారకునింగని) ఓరీ! ఈ దంపతులను ధనాగారంబునకుం గొని పోయి పుష్కలధనం బిచ్చి పంపుము.

పరిచా:— ఆజ్ఞానుసారంబుగ వర్తిల్లెద (అనుచుఁ బిలిచికొని పోవును.)

సీమంతిని:-(కలవాణింగని) కలవాణీ! ఇతర దంపతు లేరు నిదివఱకు రారు గదా, త్వరలోఁ బిలిపింపుము గృహంబునఁ గాచి యుండెద.

(అనుచు నిష్క్రమింతురు.)

పంచమరంగము.

సామవతి-సుమేధుఁడు.

సామవతి:- ఏల పడగా నడచెదవు? అబలలు మందయానలు గదా ?

సుమే:— సఖా! బూటకము లిఁక నేల? కార్యంబు సిద్ధించెను. నీవలసి యుండినచో నీ రాత్రి నిచట నివసించి యలంతఁదీర్చికొని యుదయమున లేచి పురిఁ జేరుదము. సాయంసమయ మైనది. ఈ తటాకంబుఁ జేరి సంధ్యకృత్యంబులు దీర్చికొందము. నీ వేసం బిఁక వదలుము.

ఉ. ఇత్తఱి నత్తమిల్లెఁ గను మిద్దెస భానునిఁ జిత్త మందికన్
హత్తఁగ నీక యింక మన మంకిలి కగ్గముఁ గాక యుండఁగా
జిత్తముఁ దేర్చి యీ వనముఁ జేరుచు బూమియ నీఁగఁగా నగర్
బిత్తరి రూపుఁ దాల్చి యెటు వీటికిఁ బో నగు మాన హానిగన్.

సామవతి:- ప్రియుఁడా! చిత్రంబులు గదా నీ వచనంబులు. యదార్థాంగనకు వేషం బేమి? వేషధారిగ నే నగు పడియెదనా ?

సుమే:— సఖా! నినుఁ జూచినచో స్త్రీలు తలవంచికొని యెదరు. అందున సందియంబేమియు లేదు. నీ ముఖ విలాస మసదృశము గా నున్న యది.

మ. సకియా, నీ ముఖ చంద్రు దిగ్విజయముల్ సైరింపఁగా లేక కా
నక వెన్నంటుచు నీ శిరంబు పయి నుండ న్నిల్వెఁ గాలాహినిన్
సకలాశేశులఁ గెల్చు నీ దృగళి పుంజం బంచుఁ దా నెంచి చం
పకమ వ్వైరిని వద్దనుంచె నజుఁ డా ప్రాగల్భ్యముం గంటివే.

ఇట్టి నీ రూపంబున నే లోపంబును లేదు. అయిన నిటు లుంట సరికాదు. నీ నిజరూపంబు ధరింపుము.

సామవతి:- [సిగ్గుతో సరసం జేరి] నాయకా ! నా నిజరూపముతో నున్నదానను. నాపవేఱు రూప మెచ్చట వచ్చును. ధరించు టేమి?

సుమే:— సఖా ! చాలుఁ జాలు నీవేళాకోళములు. నీ పురుష రూపంబు గైకొనుము. మాయామానినీత్వము వదలుము.

సామవతి:- కాంతా! నీ విఁకను భ్రాంతి వదల వేల? నేను నిజమగు స్త్రీని. పురుషుఁడను గాను, నీవే నా పురుషుఁడవు. [అనుచుఁ గేల్వట్టును. సుమేధుఁ డించుక దూరంబున కేగును] నాథా! దూరం బేగద వేల? విరహోద్దీపకము లిచ్చట నిన్నిఁటితో కూడి యుండ నే నెటు సైఁతు? ప్రియతమా! ఈ తరువున నుండు శారికారికల తీరెంతముచ్చటగా నున్నది!

ఉ. సగ్గిసముగ్గిస ల్వాడుచు శారిక కోరిక లీరి కెత్తఁ దా
సిగ్గఱి భర్తనుం గలసి నే దల సగ్గుచు నిగ్గులాడుచున్

లగ్గలు గాంచు రీతిఁ గని లాలన సేయుమ నన్నుఁ బ్రోవుమా
యగ్గల మయ్యె నంగజుని యచ్చల మిత్తఱి సైఁప నేర్తునే!

[అనుచు మరల సమీపించును.]

సుమే:— సఖా! ఏమి యీ విపరీతచర్య? అనుమానాస్పదంబు.

సామవతి.— క. విపరీతము గాదో ప్రియ
యపవాదియుఁ గాదు నిక్క మగు కన్యను నన్
దపియింప నేల యిఁక నను
గృపఁ బ్రోవుమ యతను వదటు గినుమాడి వెసన్.

సుమేధా:--జాల మిఁక నిమిష మైనను దాళఁ జాల. నన్నేలుము.

[అనుచుఁ గేలు గట్టిగాఁ బట్టును]

సుమే:— సఖా! హాస్యంబునకుఁ బరిమితి లేదా? ఏమి యీ విదూషక విద్య! ఎపుడు నేర్చితివి? ఛీ ఛీ చాలుఁ జాలు వలదు వలదు.

సామవతి:- సుమేధా! నే నెంత తెలిపినను నామాట యందు నమ్మిక తోఁపదు గదా? ఏమిసేయుదు, నాథా విను మొక విశేషంబుఁ దెలిపెద.

సీ. అలనాఁడు మాయన మందిన తఱి నుండి
నిజ మగు నెలఁతనై నెగడు దాన
గుట్టుఁ దాఁపఁగఁ జూచి పట్టఁగ లేనైతి
నంగజు నలజడి యధిక మయ్యె
అఱిమఱి వల దిఁక నరయుమా నను నీవు
నఱిగొఱి యించుక యైన వలదు
కబరీ భరమ్మును గను విచ్చి కనుగొమ్మ
పుట్టినట్టిదొ గాక పెట్టినదియొ

తే. గీ. మొగము కనుఁగవ మెడ నడుములను గనుము
నమ్మ కున్నను నీ కెద్ది నమ్మిక యగు
నట్టి యనువుల నరయుచు దిట్ట వగుము
కాని విడనాడ నోపను గంతు దాడి.

[అనుచుఁ బైన వ్రాలును.]

సుమే:— [ఎగాదిగఁ జూచి విహ్వలుఁడై దూరంబున కేగి]

మ. అలవోక న్ననుఁ నాఁక పెట్టి యలమ న్యాయంబె! యీ రాకొని
కలవా టాయెనె యెంత వాకొనిననీ వాలింప వేమందు నీ

చ్చలు శాస్త్రాధ్యయనాది చింతనల శశ్వత్కీర్తియుం గన్నమా
కులమం దీ వ్యభిచార దోష మగునే కోల్పాటుఁ జింతింపవే.

ఛీ ఛీ నీ మార్గంబు సత్కులాచార విచారంబునకు దూరంబు. హా! హా! ఆపతివ్రతాశిరోమణీ సుచరిత్రంబు మను నింతటి దురిత ఫలం బిహంబున ననుభవింపం జేసెఁ గదా, కట కటా! రాజు మాట విని రట్టడి పాలైతిమి.

ఆ. వె. అవనిపాలు నాన నచ్చికంబును లేక
యాపటిముగ నిటుల నాచరించి
యఘ మనర్ఘ్య ముగను నార్జించితిమి కటా
తెలియ వలయు దీనిఁ దొలఁచు విధము.

హా, హా. ఏకదేశంబున మన మిటు లుంట దోషాస్పదంబు. ఈ రాత్రియే మెల్లన నడచి పురిఁ జేరుదము. నాహితంబు చెవి యొగ్గినుము. మన తలిదండ్రుల కీ యుదంతంబు నివేదించి వారి యానతి రీతి నాచరింతము.

సామవం:—(నిట్టూర్పు విడుచుచు) సుమేధా! నీవు నా భర్తవని త్రికరణ శుద్ధిగా నమ్మి నీ మాట జవదాఁటుట నా బోఁటి బోటికి హితము కాదు కావున నీ యాజ్ఞ శిరసావహించెద.

సుమే:— అటు లయిన నీరాత్రియే పురిఁ జేరుదము రమ్ము.

(నిష్క్రమింతురు.)

ఆ ఱ వ ర ం గ ము.

చంద్రహాసుఁడు - మతిగుప్తుఁడు - సారస్వతుఁడు - సామవతి. - భటులు.

చంద్ర:— (మతిగుప్తునిం జూచి) మతిగుప్తా! నాఁడా విప్రకుమారకులఁ గికురించి యందొకరికి స్త్రీవేషంబు వేయించి పంపియుంటిని గదా, వారా సీమంతినీసతిం జేరి యభీష్టంబు లొంది యుందురుగదా.

మతిగు:— ప్రభూ! ఆ సతీమహిమాతిరేకంబున నీ మంత్రంబు హతంబై యుండవచ్చునని నాకుఁ దోఁచెడు.

చంద్ర:— మతిగుప్తా! అటు లేనాఁటికినిఁ గాదు. స్త్రీ వేషంబయినను నిజముగ స్త్రీగ నగుపడు చుండెను.

(ద్వారంబునఁ గలకలము.)

భటుఁడు:—ఎవఁడయా నీవు? అటుల త్రోసికొని పోయెదవు? నిలు నిలు సమయంబు గాదిది.

సారస్వ:—ఓరీ భ్రష్టా! సమయమేమి అడ్డగించిన నిను సడ్డు సేయువారెవరు? (అనుచు సామవతిని నచటనే వదలి త్రోసికొని రాజసమ్ముఖమ్మున వచ్చి రూక్షేక్షణములతోఁ దలశాలువ క్రిందఁ బడవేయును.)

చంద్ర:— (తెల్లబి లేచి) ద్విజోత్తమా! నతులొనరించెద.

సారస్వ:— ఛీ, చండాలా! నీ వందనంబు లేల యందుదురు? నా కులము మాపెఁ గదా నీ యపచారంబు ఇపు డీయుపచారంబు లేల?

ఉ. ఎంతటి వాఁడ వీవు వసుధేశ్వర! యింతలు సేయ నోపితే!
వింతలె రాజసత్తముల విప్రులు వేఁడుట దీనవృత్తిమై?
చెంత ధనంబు లేని యెడఁ జింతయె పొమ్మన! నిట్టి దౌష్ట్యమీ
వింతగఁ జేయ ధైర్యమువహించితె! విప్రులు వంచనార్హులే?

ఛీ దురాత్మకా! నీ యట్టి నీచాధముని ముఖదర్శనంబు పాపమూలంబు.

చంద్ర:— విప్రోత్తమా! అకారణంబుగఁ గినియ నేల! నే నంతటి పాపకృత్యం బేమొనరించితిని?

సారస్వ:— క్షత్రియాధమా! కతం బెఱుంగని వానిం బలె నా మ్రోల నటించెదవా?

చ. ధరణివిభుల్ ద్విజన్ములను ధర్మపథంబున నిల్పి ప్రోతు రి
క్కరణిని నన్యవంచనకుఁ గట్టడి సేతురె? దిక్కు లేదయో
యరయఁగ నెందు! నింత యడియావడి రాజులు సేసి రేని నె
వ్వరి కిడనౌ మెఱుల్! వసుధఁ బాడిగనక్ బడి పూడిపోయెనే!

ఓరీ! క్షత్రియవంశనాశకా! నీ వంచనకు మేరయును లేదేరా? అకటకటా! తపఃఫలంబునఁ గనిన సుగుణాన్వితుని నా సుతుని సుతనుఁ జేసితివే? ననుం దుర్గతికిం ద్రోసితివే? ఇట్టి దౌష్ట్యమున ముదమందితివే? నిన్నేమనిన నాదుసంతాపంబు దీఱును?

(చంద్రహాసుఁడు తెల్లవడి నిలుచును.)

మతిగు:— భూసురవరా! సత్వగుణప్రధానులగు మిముఁ బోలు మహనీయు లాగ్రహాగ్రహపీడితులౌట యనుచితము. ఉపశమింపుఁడు. కినుకకుం గత మెఱింగింపుఁడు.

సారస్వ:— మతిగుప్తా! నే నేమని వాకొందు.

క. యాచకుఁడై నా సుతుఁడీ
నీచాధము వేఁడ, వీఁడు నిర్ఘృణుఁడై సం
కోచము లేకిటు సేసెను
బ్రోచితమే వలయుఁ బలుక వానియుఁ బాసెన్.

హా హా! మంత్రీ! పుత్రహీనతచే దుర్గతికిన్ గురియైతిని. అకటా.

క. గర్భమునఁ బుత్త్రుఁ డొకఁడా
విర్భూతుండయ్యె నాకు, వీతనయుండీ
నిర్భాగ్యుం డీతేఁడా
యర్భకునిన్ యువతిఁ జేసె నయ్యో మంత్రీ.

(అనుచు పడిగాఁ బోయి సామవతినిం దెచ్చి మ్రోల నిలిపి) కంటివే మతిగుప్తా ఈ దౌర్గత్యంబు నే నేమని వాకొందు.

చంద్ర:— (భయవిహ్వలతతో) (స్వగతము) ఎంతటి సంతాపంబు సంఘటించితిని? వృద్ధభూసురునకు నెంతటి దురితంబు లొనరించితి నా సీమంతినీ పతివ్రతాశిరోమణికి? హా హా.

క. ద్విజు లడుగ రాజు లిచ్చుట
నిజమగు ధర్మంబు దీని నీటఁ గలిపి నేఁ
గుజనుల పోకడఁ బోయితి
వృజనవ్రజ మేచి యశము పేటిం బుచ్చెన్.

(భూసురునిదెస్కఁగని) భూసురోత్తమా! నేనపరాధిని హంతవ్యుఁడను. శిక్ష్యుఁడను. దేవా! నీమాగ్రహంబున నను హతయ్యఁ జేసిన నాకదియు యనుగ్రహంబై యుండును. పంచ మహాపాతకంబులనుం బలె నీ యసురమోహంబునఁ బాపులశిత్తంబు వేఁగుచున్నది (అనుచుఁ బాదంబులపైఁ బ్రాలును)

సారస్వ:—(స్వగతము) హా. ఈ ధరావరుండు పశ్చాత్తాపతప్తుఁ డగుచున్నవాఁడు. నాగ్రహాచారమున కితఁ డేమి సేయును. ఊఱడించెద.

చ. నరవర లెమ్ము లెమ్ము వ్యసనమ్మున నేమి ప్రయోజనమ్ము? మీ
దరయక చేయు కర్మఫల మొఁగు నెయ్యాఁపిన వల్లటన్న? భూ
వరకృతపాతకమ్ములకు బ్రాహ్మణుఁడే గద యాలవాల మీ
దురితము నాది నిక్కమిది దుఃఖము నీ కదియేల వీడుమా.

ఆ సీమంతినీ సతి రౌద్రవ శర్వాణి యేయని యెఱుంగక యొనరించిన యపచారఫలంబిది.

క. ఏతన్మాత్రమె యా సతి
పాతివ్రత్య ప్రభావ ఫల మిది! దీనికా
మాతరమే వీఁడగ? నా
మాత జగన్మాత గౌరి సుమతి మఱచినన్.

చంద్ర:— ఈదురితమునకు విమోచనం బాపరమేశ్వరీ చరణారవిందార్చనదక్క వేఱొక్క తెఱంగు నుగాదు, కృశపడిన వనికిఁ గుతిలఁ బడ నేమి ప్రయోజనంబగు? నేనిపుడ తపోవనంబున కేగి హైమవతి నారాధింతును.

చంద్ర:— గురువర్యా! భవద్వచనంబులు, నాకును బరమహితోపదేశమ్ములుగా నున్నయవి. పూజనీయు లగు మిముఁ బోలు పురోహితులం బురస్కరించికొని యప్పరమేశ్వరి నారాధించి నా దురి తంబుఁ దొలఁచికొనియెద. ప్రస్తుతమిద్దియ కర్తవ్యంబు. పాపభరంబున మ్రగ్గుచుండు శరీరం బుచే రాజ్యభారంబు సైరింపనోప. ఇచట నుండ నోప. గురువర్యా! అనుగ్రహించి లెండు పోవుదము.

సారస్వ:—(ఆలోచన నభినయించి తలయూఁచి) చంద్రహాసా! నీయుద్యమంబు ప్రాజ్ఞజనైక సమ్మత మగా నున్నయది. మంచిది. ఇదియే శుభదినము. మనము వెళ్లుదము.

(నిష్క్రమింతురు.)

శ్రీ

సీమంతినీ నాటకము.

షష్ఠాంకము - ప్రథమరంగము.

వనము.

సారస్వతుఁడు - చంద్రహాసుఁడు - తపోవనంబుననుండు గౌరీమందిరంబునందుందురు.

సారస్వతుఁడు మౌనముద్రితపంబొనరించుచుండును.

చంద్రహాసుఁడు:—

సీ. సర్వసంక్షోభిణి సర్వవిద్రావిణి
సర్వస్వరూపిణి శర్వరాణి
సర్వవశంకరి సర్వప్రియంకరి
సర్వాంగసుందరి శంభునారి
సర్వసమ్మోహిని సర్వస్తంభిని
సర్వార్థదాయిని సర్వజనని
సర్వరహస్యార్థ సాధకయోగిని
సర్వమోదిని యఘశమని జనని

తే. గీ. త్రిపురమాలిని త్రిపురశ్రీ త్రిపురమాత
త్రిపురసుందరి నిన్ను నే దృఢము గాను
నమ్మి భజియింతు భక్తిని నతులొనర్తు
నభయ దానంబొసంగవే యంబ వేగ.

తల్లీ! నినుఁ దప్ప వేఱు దైవంబు నేఁగానను.

సీ. పాశాంకుశాభయ వరదశయా దయా
పాంగహర్షితవివి ధార్థినిచయ
వాణీరమాసేవ్య పార్శ్వద్వయా ప్రియా
శయపోషితాశేష జననికాయ
బ్రహ్మాది సకలామరస్తుత పదపద్మ
పద్మాసనాసీన భక్తసులభ
ప్రాలేయశైల సంభవ భవదేహార్థ
ధారిణి సౌభాగ్య దానవిరత.

తే. గీ. శిశుసుకేశావనాంచిత శివమహేశి
సర్వమంగళ శంకరి సంతరింపు
మమ్మ నీభక్తునిని నన్ను నతిశయకృప
నీకు నతులివె కావింతు లోకజనని.

(న తి వృ త్త ము.)

శ్రీవరవాగీశనుతే శ్రీశివసహితే శ్రితదే గుణకలితే
సేవక లోకావన సౌ శీల్యసువసతే స్థిరభక్తి సుమహితే
భావుకదే దేహి శుభం భావజ వినుతే భగవత్యయిలలితే
శ్రీవరదే దేవి మహా సేనజననితే శివదే నతిరయితే.

శా. అంబా! భూసురపుత్రు లర్భకులున న్నర్థార్థులై వేడఁ బా
పంబం చెన్నక నేను మోహనమతిన్ వంచించి దాంపత్య భా
వంబు న్వారికిఁ గల్గ నందొకరికిన్ వాల్గంటి వేసంబు ర
మ్యంబౌ నట్టులఁ బన్న నద్దియె నిజం బయ్యె న్భవచ్ఛక్తిచేన్.

అంబా! భక్తపరాధీనుశాలవను నీ విరుద త్వదీయ పాదాంబుజంబులే శరణంబనినమ్మిన సీమంతినీ సాధ్వీమణియందు సార్థకపతి విలివి. జననీ! ఆసతి సీమంతినీప్రభావంబు సైరింపక భూసురసుతులకిర్వురకుఁ గృత్రిమదాంపత్యంబుఁగల్పించి యాపతివ్రతామణిని వంచింపం దలంచితి. నీభక్తురాలియమోఘమహిమచేద్విజపుత్రుండు స్త్రీరత్నంబయ్యె. ఈవృద్ధబ్రాహ్మణునకేక పుత్రవిషయంబుగావున గతిగానక వ్యథఁజెందెడు. ఇంతటిదురితంబునకుంగార ణంబు నేన, జననీ! ఆస్త్రీని మరలఁబురుషునిగానొనర్చి యాపాతకంబునుండి నన్ను న్వెలువడఁ జేయుందువని నతులొనరించి వేఁడెదను. కరుణింపవేతల్లి, (నతులొనర్చును)

(గర్భగృహము నందుండి పార్వతి ప్రత్యక్షమై)

పార్వతి:—భక్తాగ్రేసరా! నీ భక్తికిమెచ్చితి. త్రికరణశుద్ధిగనత్తఱినేమఱక చిత్తమ్మున నన్నుభజించుచుండునాభక్తురాలు సీమంతిని నాకంటె నధికురాలు. ఆపతివ్రతా మణివచనంబమోఘమ్ము. దానిమార్ప నశక్యంబు. ఆసతీమణి తలంచినట్ల వారిరువురు జాయాపతులైయుందురుగాత. ఆసారస్వతునకు లోకఖ్యాతింగను సుతుఁడుద్భవిల్లు. అట్టిసుతునిచే సారస్వతుండుసద్గతినొందు. ఇద్దియనావరమ్ము, (అంతర్ధానముగును.)

సారస్వ:— (హర్షంబునలేచి] చంద్రహాసా! జగదంబ వాక్యంబమోఘంబు. దీనికంటె హెచ్చు మనము బడయంజాలము. పుత్రుండుగదా సద్గతికి మార్గము. అదిసిద్ధించెను. మనమిపుడు పురింజేరి వారిరువురకుఁ బరిణయమహోత్సవంబొనర్పఁ జనుదెమ్ము.

చంద్ర:—గురువరా! మీయానతిశిరసావహించెద. మీసుతునకు రాజ్యార్థంబిచ్చెద రండుపోదము.

[నిష్క్రమింతురు.]

ద్వి తీ య రం గ ము

వి వా హ మం డ ప ము

వధూవరులగు సుమేధుఁడు, సామవతి పెండ్లిపీటలపైఁ గూర్చుండియుందురు. భరద్వాజముని, వేదమిత్రుఁడు, సారస్వతుఁడు, విప్రులు, చంద్రహాసుఁడు, బ్రాహ్మణ సువాసినులు గూర్చుండి యుందురు

పురోహితుఁడు మంత్రాక్షతలపళ్లెరము తీసికొని యందఱకు మంత్రాక్షతలిచ్చును.

విప్రులాశీర్వదింప నారంభింతురు.

విప్రవరుఁడు:—

ఉ. శ్రీ విలసిల్లఁ బేరెదను జెల్వుగ నీలగవాక్షలక్షితం
బౌ వరహేమపుత్రికగ స్వాశ్రితు లెంచఁగ సత్కటాక్షవీ
క్షావిభవంబునం బరఁగి సర్వజగంబుల లీలనేలు న
ద్దేవుఁ డిడున్ జిరాయువును దృప్తిని శాశ్వత మంగళంబులన్.

మతియొక ద్విజుఁడు:—

ఉ. ఏవరుఁ డాధరాధరుని నొమ్మెలపట్టి తపంబు మెచ్చుచున్
భావజవైరియన్ బిరుదు బాసి యనారత మాసతీరతిన్
భావితుఁడై గృపామతిని భామ కొసంగెను దేహభాగ మ
ద్దేవుఁ డిడున్ జిరాయువును దృప్తిని శాశ్వత మంగళంబులన్.

వేఱొకబ్రాహ్మణుఁడు:—

ఉ. భావిత సర్వభాషలకుఁ బాలకురాలయి తత్స్వరూపయై
సేవకులౌ జనంబులను జెన్నుగఁబెంచెడి తల్లియై వహిన్
దేవమనుష్యతాపసత తిస్తుత యాసతి వాణిఁ బ్రోచు న
ద్దేవుఁ డిడున్ జిరాయువును దృప్తిని శాశ్వత మంగళంబులన్.

భూసురుఁడు:—

ఉ. ఏ వరదుం డినుండును స దీశుఁడు మంగళుఁడు న్బుధుండు గీ
ర్దేవుఁడు గావ్యవంద్యుఁడు సు ధీస్తుతసుస్థిరనామకుండు ఛా
యావినుతుం డుదారుఁడు స మంచిత భక్తశుభావహుండు న
ద్దేవుఁ డిడున్ జిరాయువును దృప్తిని శాశ్వత మంగళంబులన్.

దీక్షితుఁడు:—

ఉ. దేవవిభుప్రభుండు [illegible] దేవుఁడు ధర్మవిభుండు శర్వు రా
ఖ్యావిదితుండు జీవనుఁ డాశుగుఁ దర్థదుఁ డీశుఁ డేడు ది

ర్దైవత మంచు స్తుత్యుఁడు సదారుఁడు సత్పరివారుఁడౌనుద
ద్దేవుఁ డిడున్ జిరాయువును దృప్తిని శాశ్వత మంగళంబులన్

సోమయాజి:—

ఉ. ఏ వరవంద్యుఁ డీశ్వరస మీహితజన్ముఁడు దానవీరుఁడున్
శ్రీవరరూపుఁడై మునివ రిష్ఠుఁడు వానర రూపభీముఁడున్
సేవితరాముఁడున్ గృపుఁడు శ్రీకర శైవమహామహుండు న
ద్దేవుఁ డిడున్ జిరాయువును దృప్తిని శాశ్వత మంగళంబులన్.

పురోహితుఁడు:—

ఉ. దైవతకోటినిం గనిన తండ్రి త్రిమూర్తులఁ గన్నమేటి సీ
తావిభు విందుఁ జేసిన యుదారుఁడు శ్రీరఘురాము నాజ్ఞయున్
దేవపతిప్రశాసకుఁడు దీప్తచరిత్రుఁడ రుంధతీశుఁడ
ద్దేవుఁ డిడున్ జిరాయువును దృప్తిని శాశ్వత మంగళంబులన్.

ఉ. సేవక లోకపాలన వి శేషమతిన్ ఝష కూర్మ పోత్రి రూ
పావహుఁడై నృసింహుఁడుగనై వడుఁగయ్యుఁ ద్రిరామరూపుఁడై
పావనబుద్ధమూర్తిగను భాసిలి కల్కిగనై వెలుంగు న
ద్దేవుఁ డిడున్ జిరాయువును దృప్తిని శాశ్వతమంగళంబులన్.

[పురోహితుఁడు లేచి]

పురోహి:—ఏమండి సారస్వతులు! మగవారి పని ముగిసినది. శేషమంతయు నాడంగుల పనియ [అనుచు ముత్తైదువుల దిక్కుఁ జూచి] ఏమమ్మా శేషమ్మగారు! వచ్చి హారతి యెత్తుదురా!

శేషమ్మ:—మంచిదండి [అనుచు మఱియొక ముత్తైదువునుం జూచి] ఏమే నీవు పోయి హారతి యెత్తుము.

కొండమ్మ:—నేఁ బోవుటదేమి! నీవును నీబిడ్డ యున్నారు గదా, హారతి యెత్తుటకు మీరిరువురు చాలరా!

శేషమ్మ:—కోపమేల? నీవు చక్కఁగాఁ బాడుదువని చెప్పితిని. వలదన్న వదలుము. మేమే యెత్తెదము [బిడ్డనుం జూచి] ఏమే, నరసు! లెమ్మ, అందఱు తప్పించుకొనియెదరు మన కెటు తప్పును? ఆరతి పళ్లెరము సిద్ధము సేయుము.

నరసమ్మ:— సిద్ధముగ నున్నయది లెమ్మ.

[హారతి పళ్లెమెత్తికొని వధూవరుల యెదుట నిలుతురు]

శేషమ్మ:—నరసు! పాట పాడుము.

నరసమ్మ:—పోవే! నాకు సిగ్గుగా నున్నది. నీవే పాడుము.

శేషమ్మ:—సిగ్గేమిసిగ్గే! క్రొత్తవారెవరున్నారు? అందఱు మనవారే కదా?

నరసు:— ఏపాటఁ బాడుదునే?

శేషమ్మ:—మంగళావహమయిన పద్యములు చెప్పుము.

నరసు:— మంగళారతిఁ బద్యములఁ జెప్పుదురేమి?

శేషమ్మ.—ఇప్పుడదియ యాచారము. మంత్రములు వదలి మగవారు పద్యములు చెప్పియాశీర్వదింపలేదా?

నరసమ్మ:—నిజము, అటులయినఁ బాడెద.

పాలాశదళ వృత్తము.

సరసరసభరితముగ సరసిజముఖుల్ మే
లరయుచును గరివరదు నధికముగఁ బాడన్
దురితహరుఁ డమరవర దుఁడు మనము మెచ్చన్
పరమశుభ మిరువురకుఁ బదిలముగ నిచ్చున్.

మంగళమహాశ్రీ వృత్తము.

శ్రీవిభవయుక్తుఁడయి చిత్తభవర క్తుఁడయి సిద్ధజనముక్తకనిజాద్రై
దేవగణసక్తుఁడయి దీనగుణరిక్తుఁడయి తేజరిలుమాధవుఁడుమీకున్
బావనపుజీవనము పాయనియశోధనము ప్రాభవమునిచ్చెదునటంచున్
భావమునఁగోరుచును భామినులుభక్తి మెయిఁ బాడెదముమంగళమహాశ్రీ.

[పళ్లెరమునందు వధూవరులు వరహాలు వేయఁగా ముత్తైదువులు నిష్క్రమింతురు.]

భరద్వాజుఁడు:—[లేచి] సుమేధా! ఈసభ్యాళి యాశీర్వాదఫలంబు మీకపరిమితశ్రేయః ప్రదంబు. ఇంతకంటెనధికంబు నీవుగోరునదియేమున్నది? ముదంబున మనుము.

సుమేధుఁడు:—గురువర్యా! గురుతరాఘంబు మానసభూమి నూసరంబుఁ జేయ సంతోషబీజం బందు నాటుటెటులు?

నిదానవృత్తము:—నివేదింతుఁదాపసవర నిక్కముక్కటా
యవాప్తాఘరోగభరితుఁ డైతి దానినిన్
నివారించునౌషధమును నేనుగాన నా
భవానీశపాదకమల భక్తిఁదప్పగన్.

తపోధనా! ఆపతివ్రతాశిరోమణికి నీమంతివీసతికి నేనొర్చిన యపచారం బవాచ్యంబు.

కం. ఈజనపాలుని పాపం
బాజగదంబార్చనమున నపహృతమయ్యెన్
నేఁజేసినపాతక మే
యేజన్మమునందు నన్ను నేఁచునొ తిరమై?

ఋషిశ్రేష్ఠా! మత్కృతాఘవిమోచనం బా యపర్ణామృత్యుంజయుల పదకమల సేవనంబున నం దక్క వేఱొక్కటిం గానను. వారినిదర్శించు మార్గంబెద్ది?

భరద్వాజుఁడు:—సుమేధా! నీవిటు చింతింపవలదు. నీపాపంబుఁ బాపు నుపాయంబొక్కటి యున్నది. అదిసులభసాధ్యంబు.

మ. సతిసీమంతిని శాంకరీసతికినిన్ సామ్యంబగున్ గాన దు
ష్కృతముల్వాయును నిత్యమాసతిని భక్తిన్ మానసంబందుసు
స్థితఁగాఁజేసి భజింపుమా తలఁపుమా శ్రేయంబగున్ నీకు సం
తతసౌభాగ్యములబ్బు నీవయితకున్ సాంద్రంబుగా నీభువిన్.

సుమేధా! ఆ సతీస్మరణయే నీదురితమునకు నివారణంబగు. మఱేదియున్నవలదు.

సుమేధుఁడు:—మునికులోత్తమా! తమ హితబోధనమ్ము నామదికి సదాసమ్మతమ్ము. సాక్షాదపర్ణావతారంబున ధారుణినున్న సీమంతినీసతీశిరోమణిని దర్శింపకున్న నాజన్మసార్థకమగుటెటుల?

* నూతనవృత్తము. చతుర్దశచ్ఛందంబగు శక్వరియందు 5610-వ వృత్తము. గణములు య. జ. స. ర. వగణములు. 10-వ యక్షరముయతి. దీనినిఁ బాటగా హిందూస్థానీరాగము రూపకతాళములోఁ బాడనగును.

ఉ. ఆ నిషధేశుదార జగ దంబను భక్తినిఁ బూజసల్పి తా
మానవదుర్లభంబయిన మాన్యతఁగాంచె సువాసినీత్వమున్
న్యూనతలేకయందె యశ మ్ముర్విని నిల్పెను శాశ్వతంబుగాఁ
గాన వసుంధరాంబికగఁ గ్రాలెడు సాధ్వినిఁ గాంచివచ్చెదన్.

వేదమిత్రుఁడు:—పుత్రా! నీయుద్యమంబు స్తుతిపాత్రంబు. అవశ్యాచరణీయంబు. వధూవరులిరువురుం జని యాసాధ్వీలలామనుం గాంచి మాయపరాధంబు సైఁపుమని వేఁడికొనిరండు. మీదుష్కృతమునకిదియె నిష్కృతి.

చంద్రహాసుఁడు:—(లేచి) సభ్యులారా మత్కృతాఘశాంతికై యా త్రిలోకమాతను గుఱించి తపంబొనర్ప శాంకరి ప్రసన్నురాలై తనభక్తురాలు సీమంతిని తనకంటెనత్యధికురాలని యానతిచ్చెను. నిజంబిద్దియేయని నామనోనిశ్చయము. కావున మనరాష్ట్రమునందలి సకలకులకులాంగనలెల్లరు సోమవారవ్రతంబాచరించి సీమంతినీసతియుంబలె సమస్తసౌభాగ్యంబు. అందవలయును. మఱియును మనదేశమునందుం దునశేషజనులును మఱిముఖ్యంబుగంబరిణయానంతరంబున వధూవరులునుసీమంతినీ సందర్శనంబుఁ జేయవలయును. ఇదియే శాస్త్రవిధిగానెంచి యాచరింపవలయును. (మంత్రిదిక్కుం జూచి) మతిగుప్తా! సీమంతినీప్రభావంబు మన రాష్ట్రమునందెల్లెడఁ బ్రకటింపంజేసి నాయాజ్ఞ నెఱవేర్పుము. (సామవతీసుమేధులంజూచి) జననీజనకులారా! మీకోరికఁ దీర్ప మీసేవకుఁడుగా [illegible] యాసాధ్వీమణిని సందర్శించి వచ్చెదను. రండి పోదము. (మంత్రిదిక్కుంజూచి) మతిగుప్తా! నేనిషధనుండి మరలివచ్చునంతవఱకు రాజ్యంబునామాఱుగా నీవ పరిపాలించుచుండుము.

మతిగుప్తు:—చిత్తము. తమయాజ్ఞ నిప్పుడే దేశమంతట వెల్లడింపంజేసెద.

[అనుచు నిష్క్రమింతురు.]

తృతీయరంగము.

మతిగుప్తుఁడు - రాజపురోహితులగు వ్యాసశాస్త్రి - సభ్యులు.

మతిగుప్తుఁడు:- శాస్త్రులవారూ! సీమంతినీప్రభావంబుఁ బ్రకటించుటకై యొక చిన్నద్విపద వ్రాయుఁడని వేఁడికొనియుంటినే. వ్రాసి తెచ్చితిరా?

శాస్త్రి:—తెచ్చితిని. సిద్ధముగానున్నయది చూడుఁడీ! (అనుచునొక కాగితమిచ్చును).

మతిగుప్తు:-(ద్విపదను జదివికొని) శాస్త్రులవారూ! ఇంతయ చాలును. జనులెల్లరకుం దెలియులాగున నున్నయది. దీనినిం బ్రకటింప నితరులకిచ్చుట నాకు నిష్టంబుగాదు. దయచేసి యీపతివ్రతాశిరోమణీచరితముఁ దమచే బ్రకటన సేయవలయునని నాకోరిక. క్షమింపవేఁడెద.

శాస్త్రి:—మతిగుప్తా! ఇంతకంటెను హెచ్చగు పుణ్యాకార్యంబేమియున్నది? నేనే యీ పని నెఱవేర్చెద. ఇప్పుడే యీ సభ్యాళియెదుటఁ బ్రకటనపత్రికఁ జదివెదను. ఆపత్రికనిటు తెమ్ము. (అనుచుఁ బత్రికనందికొని)

ద్విపద.

వసుధేశుఁడగు చిత్ర వర్మనిపుత్రి
కుసుమకోమలగాత్రి కౌమారొప్పచుండ
అధికవిద్యావంతుఁ డగుద్విజుఁడొకఁడు
విధవాత్వసంప్రాప్తి వెలఁడికటంచుఁ
బలికినపలుకులు బాల పాటించి
అలుఁగులపడిప్రాక్కృ తాఘంబు నెన్ని
శివశివా సేవన శీలంబుఁ బూని
అవగీర్ణమతివారి నర్చించుచుండె
అటుగొన్నిదినములు నరిగినపిదపఁ
గుటిలాలకవరించెఁ గువలయమిత్రు
నింద్రసేనునిపుత్రు నీద్యచరిత్రు
చంద్రాంగదుండను చక్కనివరుని
పరమోత్సవంబునఁ బరిణయంబయ్యె
తరుణి సుఖమ్ములు దైవారఁగనిమె.

ఇటుమూఁడుదినములు నేగినపిదప
కుటిలదుష్టగ్రహ కూటఫలంబు
పరిణమించెనో నాఁగఁ బతినీటమునిఁగె
పరిమితిమీఱంగఁ బడఁతిదుఃఖించి
భోగంబులన్నియుఁ బోకార్చిస్రుక్కి
యోగినియుంబోలె యువతి కాంతార
భాగంబునందుండు పార్వతీశ్వరుల
నాగమోక్తవిధాన మగుభక్తియుక్తి
నారాధనాధీన యయిమించిసోమ
వారవ్రతంబెడఁ బాయకభక్తి
నాచరించుచునుండె ననవరతంబు
ఈచానచరితకు నీశానిమెచ్చి
పతిజీవమునుగాంచి పడఁతికినిచ్చె
సతిమహిమనుఁజూచి సైఁపకచంద్ర
హాసుఁడామెనుబరి హాసంబుసేయ
నీసడమునునించు కేనినెన్నకయె
పనిపూనిమాయచే బ్రాహ్మణసుతుల
ఘనులనర్థులమహా గౌరవయుతుల
దంపతులుగఁజేసి తగవతివారి
నంపఁగా వారుజా యాపతులటుల
పోయి యర్థమువేఁడఁ బుణ్యచరిత్ర
యీయుక్కిదంబున నెఱిఁగియు వారి
నాయుమామృడులుగా నాత్మలోఁదలఁచి
వాయినమందించి వందనంబిడిన
యంతనెనిజమగు నతివయైసోమ
వంతుఁడుమాతోఁద ద్వనితాప్రభావ
మేమనికొనియాడ నేరికిఁదరము
హైమవతీసతి యాభక్తురాలు
తనకన్నహెచ్చని తప్పకపలికె

నని మనరాజిపు డనియెనుగాన
మానినులారసీ మంతినీమహిమ
వీనులచవిదీఱ వినుఁడియెల్లపుడు
సోమవారవ్రత సుస్థిరఫలము
నీమానినీమణి యిమ్మగానొంది
వాసిగానఖిలను వాసిసీత్వంబు
భాసిల్లఁగాంచెను బార్వతీమహిమ
కావున, మీరును గల్యాణులార
యేవేళనెవటగి రీశులఁదలఁచి
సోమవారంబను శుభదినమందు
ఆమోదముగనుగా త్యాయినీవ్రతము
నేమముదప్పక నిశ్చలభక్తి
నోముచుఁగనుఁడిమ నోరథంబెల్ల
దైవారఁబతిభక్తి దైవభక్తియును
నేవేళనేమఱ కెందునుగలిగి
మనుఁడినూనితముగ మానినులార
గనుఁడెల్లసుఖములు గల్యాణులార
ధరవధూవరులరుం ధతిఁజూచురీతి
పరిణయమైనట్టి ప్రజలెల్లరిఁకను
గనుఁడిసీమంతినీ ఘననాటకమును
వినుఁడియాసాధ్విను విశ్రుతచరిత
ఇహపరసుఖములు నిచ్చునునిజము
గ్రహదుష్ఫలంబులు గల్లలైపోవు
పురజనులార, యో పుణ్యాత్ములార
ధరణీశునానతిఁ దగఁజేయుఁడీరు.

(నిష్క్రమింతురు)

తె॥ సం 212

Saraswathi Niketanam. Acc. No. Vetapalem.

ప్రకటన.

బళ్లారిలో వకీలుగానుండి కీ. శే. కోలాచలం శ్రీనివాసరావుగారిచే రచియింపబడిన యీక్రింద వివరించిన వుపన్యాసములన్నియును విక్రయమునకు సిద్ధముగనున్నయవి.

1.	ఆర్యుల నాగరికతవారి ప్రపంచవ్యాపకత.	0 - 8 - 0
2.	ఆర్యుల చరిత్ర, ఋగ్వేదభాష మొదలగునవి.	0 - 8 - 0
3.	ఋగ్వేద విభజన వేదకాల విభజన మొదలగునవి.	0 - 8 - 0
4.	ఆర్యులుపంచాబు చేరిన విధమువారిశాసనము.	0 - 8 - 0
5.	మద్యపానము జూదము స్త్రీలగుణములు మొదలగునవి.	0 - 8 - 0
6.	వివాహకట్టడములు ...	0 - 8 - 0
7.	జాతిచట్టములు ...	0 - 8 - 0
8.	సృష్టిని గుఱించిన తాత్పర్యము.	0 - 8 - 0
9.	వేదమతము నాస్తికమతము ఆర్యులదైవములు.	0 - 8 - 0
10.	నరమేధ అశ్వమేధాది యజ్ఞములు.	0 - 8 - 0
11	అదితి ద్వాదశాదిత్యులు మొదలగునవి.	0 - 8 - 0
12.	యమ యమి మృత్యువు పితృదేవతలుకర్మ మొదలగునవి	0 - 8 - 0
13	సోమపానము అశ్వినులు రుద్రుడు పర్జన్యుడు.	0 - 8 - 0
14.	ఋషులు, సప్తర్షులు, దధీచి, చ్యవనుడు మొదలగునవి.	0 - 8 - 0
15.	ఋగ్వేదములోని ముఖ్యప్రార్థనలు	0 - 8 - 0
16.	మతవిధులేరీతిగ ప్రబలినది ...	0 - 8 - 0

వలయువారు ఈక్రింది చిరునామాకు వ్రాయవలయు.

కె. శతృఘ్నరావు,
సివిల్ లైన్సు, బళ్లారి.

ప్రకటన.

బళ్లారిలో వకీలుగానుండిన కే. కోలాచలం శ్రీనివాసరావుగారిచే రచియింపబడి యీక్రింద వివరించిన నాటకములన్నియును విక్రయమునకు సిద్ధముగనున్నయవి.

నాటకముల వివరము.

1. రామరాజు చరిత్రము
2. సుల్తానాచాందుబీ
3. శిలాదిత్య
4. ప్రతాపాగ్నరీయము
5. మైసూరురాజ్యము
6. చంద్రగిర్యభ్యుదయము
7. సంఘకుంజరీపరిణయము
8. సుసంవనీపరిణయము
9. యువతీవివాహము
10. [illegible]తిసీ పరిణయము
11. మదాలసానాటకము
12. రుక్మాంగదనాటకము
13. సత్యహరిశ్చంద్రీయము
14. గిరిజాకల్యాణము
15. కాళిదాసనాటకము
16. మానవపిశాచనాటకము
17. మానాపమానము
18. చంద్రహాసనాటకము
19. ప్రహ్లాదచరిత్రము
20. ద్రౌపదీమానసంరక్షణము
21. కీచకవధ
22. శిరోమణినాటకము
23. బభ్రువాహననాటకము
24. శ్రీరామజననము
25. సీతాకల్యాణము
26. పాదుకాపట్టాభిషేకము
27. లంకాదహనము
28. కుశలవనాటకము

ప్రహసనములు.

1. ఆచారమ్మకథ (కన్నడభాషలో) 2. అన్యాయధర్మపురిమహిమ 3. నాచిపాస్తి

ఆంధ్రీకృతాగస్త్య భారతము (పద్యకావ్యము) సభాపర్వముపఱకు

Dramatic History of the world (in English)

వలయువారు ఈక్రింది చిరునామాకు వ్రాయవలయును.

కె. శత్రుఘ్నరావు,

సివిల్ లైన్సు, బళ్లారి.

END OF
TITLE